ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-9-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 236, పేజీలు : 10+4 వెల : 6.50



బ్రాహ్మణితో హైదరాబాద్ ఐటి ఉద్యోగుల భేటీ 3లో

కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి: జంగా గౌతమ్ 6లో


## మరో 11 రోజులు

# చంద్రబాబు రిమాండ్

### అక్టోబర్ 5 దాకా జైలులోనే మాజీ సిఎం

బాబు అభిప్రాయాలు వర్చువల్‌గా విన్న జడ్జి

బెయిలు పిటిషన్‌పై నేడు విచారణ

ఇన్నర్ రింగ్‌రోడ్, ఫైబర్‌నెట్ స్కాంల సిఐడి పిటిషన్లపై కూడా నేడు విచారణ

తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించలేదని జడ్జి ప్రశ్నకు జవాబుగా చెప్పిన బాబు



**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడి జ్యూడిషియల్ రిమాండ్‌ను అక్టోబర్ 5వ తేది వరకు విజయవాడ ఎసిబి కోర్టు పొడిగించింది. చంద్రబాబు నాయుడు స్కిల్ స్కామ్ కేసులో నిందితునిగా రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్‌లో ఈ నెల 10వ తేది నుంచి ఉంటున్నారు. ఎసిబి కోర్టు స్కిల్ స్కామ్‌లో వచ్చిన అభియోగాల దృష్ట్యా ఆయనకు 14 రోజులు రిమాండ్‌ను విదించింది. ఈ క్రమంలో ఆయనను అయిదు రోజుల కస్టడీకి సిఐడి కోరింది. ఈ పిటిషన్ విచారించడానికి ముందు చంద్రబాబుకు ఈ నెల 22న ఎసిబి కోర్టు ఈ రోజు వరకు రిమాండ్ విధించింది. ఆ సమయంలో నెల 23,24తేదిలో సిఐడి కస్టడీకి ఎసిబి కోర్టు న్యాయమూర్తి అనుమతినిచ్చారు. నిబంధనలకు లోబడి ఆయనను ఈ నెల 23,24కస్టడీకి తీసుకుని విచారించాలని ఎసిబి కోర్టు స్పష్టం చేసింది. చంద్రబాబు న్యాయవాది, సిఐడి న్యాయవాది విచారణలో ఉండాలని ఎసిబి న్యాయమూర్తి వెల్లడించారు. కేవలం రెండు రోజులపాటు చంద్రబాబు కోర్టు ఆదేశాలకు అనుగుణంగా విచారించాలని ఆదేశించింది. న్యాయమూర్తి ఆదేశాలకు అనుగుణంగా రాజమండ్రి సెంట్రల్ జైలులోనే సిఐడి అధికారులు విచారణ చేపట్టారు. శనివారం, ఆదివారం సీఐడీ చంద్రబాబు దాదాపు 30 గంటల పాటు ఆయన న్యాయవాది సమక్షంలోనే విచారణ నిర్వహిం చింది. సిఐడి అధికారుల చంద్రబాబును 130వరకు ప్రశ్నలు వేసినట్లు సమాచారం. చంద్రబాబు విచారణ సందర్భంలో సిఐడి అధికారులను తనపై ఆరోపణలకు ఆధారాలు ఏమిటని ఎదురు ప్రశ్నలు వేసారు. దాంతో సిఐడి అధికారులు కొన్ని ఆధారాలను ఆయన ముందుంచా రంటున్నారు.

విచారణ సందర్భంలో సిఐడి అధికారులు స్కిల్ స్కామ్‌లోని కుట్రకోణం. డొల్ల కంపెనీలు, ఇతర రాష్ట్రాల అధికారులను ఎందుకు ఈ వ్యవహారంలో కీలకంగా తీసుకుని వచ్చారు, ప్రైవేటు వ్యక్తులకు ఎందుకు కార్యనిర్వాహక బాధ్యతలు అప్పగించారంటూ చంద్రబాబును అడిగారంటున్నారు. కీలకంగా అచ్చెన్నాయుడి పాత్రను ప్రశ్నించి నట్లు తెలిపారు. ఈక్రమంలో న్యాయమూర్తి ఆదేశించి నట్లుగానే విచారణ సందర్భంలో ఫోటోలు ≫2



చెన్నై-విజయవాడ వందేభారత్ రైలు ప్రారంభం సందర్భంగా విజయవాడ రైల్వేస్టేషన్‌లో జ్యోతి ప్రజ్వలనచేస్తున్న కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవార్

## చెన్నై-విజయవాడ 'వందేభారత్' ప్రారంభం

### వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

### విజయవాడ స్టేషన్‌లో జెండా ఊపిన కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవార్

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్త ప్రతినిధి:** చెన్నై-విజయవాడ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ సర్వీస్ ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా 9వందేభారత్ రైళ్లను భారత ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. వీటిలో చెన్నై-విజయవాడ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఉంది. ఈ సందర్భంగా విజయవాడ రైల్వే డివిజన్ అధ్వ ≫2





## ఇక టిడిపి రాజకీయ కార్యాచరణ కమిటీ

### 14 మంది సీనియర్లతో ఏర్పాటు

సభ్యులలో బాలకృష్ణ, లోకేష్, అచ్చెన్నాయుడు, యనమల ప్రభృతులు

జనసేనతో సమన్వయంతో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తాజా పరిణామాలకు అనుగుణంగా రాజకీయ కార్యక్రమాల పర్యవేక్షణకు టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ ఏర్పాటైంది. 14 మందితో ఈ కమిటీని పార్టీ ఎపి విభాగం అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు ఏర్పాటు చేసారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వివిధ నేరారోపణలతో సిఐడి కేసు నమోదు చేసిన నేపథ్యంలో రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై జనసేన పార్టీని సమన్వయం చేసుకుంటూ ఆందోళన చేయాలని, సిఎం జగన్‌కు వ్యతిరేకంగా ప్రజల్లోకి వెళ్లాలని టిడిపి నిర్ణయం తీసుకున్నాయి.

ఈ క్రమంలో ఇందుకు సంబంధించి నాదెండ్ల మనోహర్ సమన్వకర్తగా జనసేన పార్టీ సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో నారా లోకేష్, బీద రవిచంద్ర యాదవ్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, కాలువ శ్రీనివాస్, నక్కా ఆనంద్ బాబు, నిమ్మల రామా ≫2

# గ్రామీణ యువతకు 'ఉన్నతి'

● 100 రోజుల పాటు వివిధ ఉపాధి కల్పన కోర్సుల్లో శిక్షణ ● శిక్షణ కాలంలో రోజుకు రూ. 272 స్టయిపెండ్ చెల్లింపు ● ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో గరిష్టంగా 18-45 యేళ్ల మధ్య, ఇతర సామాజిక వర్గాల్లో 18-35 యేళ్ల మధ్య వయసు వారికి శిక్షణ ● మొదటి దశలో 25 వేల మందికి శిక్షణ : సిఎం జగన్



**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలకు అనుగుణంగా గ్రామీణ యువత ఉపాధి కోసం "ఉన్నతి" కార్యక్రమాన్ని ప్రభుత్వం పకడ్బంది అమలు చేసే దిశలో చర్యలు తీసుకుంటుంది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీపథకంపై ఆధారపడ్డ కుటంబాలకు చెందిన యువతకు 'ఉన్నతి' ద్వారా స్వయం ఉపాధి, వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణను అందించాలని సంకల్పం ప్రభుత్వానిది. ఈ కార్యక్రమానికి విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు, అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి జగన్ సంబంధిత అధికార యంత్రానికి మార్గదర్శకాలు జారీ చేసారు.

సిఎంవో కార్యాలయ, సమాచార, పౌరసంబంధాల శాఖ వర్గాల నుంచి లభించిన వివరాలను అనుసరించి గ్రామాల్లో లక్ష్యాలకు మించిన పనిదినాలతో ఉపాధి కూలీలకు అవకాశాలు కల్పించాలి. వారికి నిర్దేశిత దినాలకు అనుగుణంగా ప్రతినిత్యం పనులు అందుబాటులో ఉంచాలి. తద్వారా సంక్షేమ కార్యక్రమాలు పూర్తి చేయాలి. ఇదే సందర్భంలో ఉపాధి కూలీల కుటుంబాలకు చెందిన యువతకు ఆయా వృత్తులో నిపుణ్యతను పెంచాలి. సాధ్యమైనంత వరకు పేద కుటంబాలనుంచి విద్యారంగం వైపు అత్యధికులను ఆకర్షించాలి. వృత్తి పనుల పట్ల, స్వయం ఉపాధి రంగాల్లో ఆసక్తిని చూపించే యువతకు శాశ్వత జీవనోపాధి కల్పించాలని సిఎం జగన్ ఆదేశించారు. ఇందుకు ఉన్నతి కార్యక్రమం ద్వారా చర్యలు తీసుకోవాలి. కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు, టూవీలర్స్, ఏసీ మెషిన్లు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ రిపర్, సర్వీసింగ్, ఇంటర్నెటట్ సేవలకు సంబంధించిన సాంకేతిక సేవల తదితర 192 రకాల ఉపాధి, వృత్తి విద్యాకోర్సులో 25వేల మంది యువతీ, యువకులకు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా శిక్షణను ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకోవాలని సిఎం జగన్ ఆదేశించారు.

శిక్షణ కాలాన్ని 100రోజులుగా నిర్దేశించుకోవాలి. ఈ పరిమిత కాలంలో రోజుకు రూ. 272 చొప్పున శిక్షణ పొందే యువతకు స్టైఫండ్ చెల్లిస్తారు. ఇదొక నిరంతర ప్రక్రియగా సాగుతుంది. ఈ శిక్షణ కోసం ఇప్పటి వరకు రాష్ట్రంలో 4.75 లక్షల మంది పేద కుటుం బాలకు చెందిన యువతను ప్రాథమికంగా గుర్తించారు. మొదటి దశలో 25వేల మందికి శిక్షణ ఇచ్చేందుకు కార్యచరణను చేపట్టారు.

ఉన్నతి కార్యక్రమంలో ఆయా ఉపాధి అవకాశాలను కల్పించే కోర్సుల్లో శిక్షణ పూర్తిగా ఉచితంగా అందజేస్తారు. అంతే కాకుండా వారికి రోజుకు ఉపకార వేతనాన్ని ప్రభుత్వం అందజేస్తోంది. గరిష్టంగా 100 రోజుల పాటు ఉపకారవేతనం అందజేస్తారు. అయితే ఈ ఉపకారవేతనం అందాలంటే సంబంధిత శిక్షణపొందే యువత శిక్షణాకాలంలో కనీసం 75శాతంహాజరు ఉండాలనే నిబం ≫2



## మళ్లీ 'యువగళం' పాదయాత్రకు సిద్ధం

### రాష్ట్రంలో అరాచక పరిస్థితి: లోకేష్

**విజయవాడ, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉత్తర కోరియా తరహా అరాచక పరిస్థితులు నెలకొన్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. జగన్ ఎన్ని అక్రమాలకు పాల్పడినా చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా తలెత్తున్న ప్రజాందోళనలను అణచి వేయలేదన్నారు. వచ్చేవారం యువగళం పాదయాత్రను తిరిగి ప్రారంభిస్తానని తెలిపారు. ఆదివారం ఎక్స్ సామాజిక మాధ్యమం వేదికగాను, పత్రికా ప్రకటనలోను, పార్టీ ముఖ్యనేతలతో జరిపిన వీడియో కాన్ఫరెన్స్‌లోను ఆయన రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ ఐటీ ఉద్యోగులు ర్యాలీ చేపట్టాలని ముందుగానే నిర్ణయించుకున్నారన్నారు. ఈ ర్యాలీ హైదారాబాద్‌నుంచి రాజమండ్రి వరకు ఉద్దేశించ బడిందన్నారు. తెలంగాణా ≫2



## దేశీయ ఉత్పత్తులనే కొనండి

### 'మన్‌కి బాత్'లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** పండుగ సీజన్‌లో ప్రతి ఒక్కరు దేశంలో తయారైన ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని 'మన్ కీ బాత్'లో సూచించిన ప్రధాని మోడీ, ప్రపంచ వాణిజ్యానికి ఇండియా-మిడిల్‌ఈస్ట్-యూరప్ కారిడార్ దశాబ్దాల పాటు ఆధారంగా నిలుస్తుం దని అన్నారు. చంద్రయాన్-3 విజయం, జి-20 సదస్సు నిర్వహణ దేశంలో ప్రతి పౌరుని ఆనందాన్ని రెట్టింపు చేశాయని ప్రధాని అభిప్రాయపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతి నెల 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా కీలకమై అంశాలపై ప్రసంగిస్తుంటారు. దీనిలోభాగంగా ఆయన హైద ≫2

## నాలుగు రాష్ట్రాల్లో గెలుపు కాంగ్రెస్‌దే

### వచ్చే ఎన్నికలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ధీమా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** ఈ యేడాది ఆఖరున జరుగనున్న నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికప్పుడు చెప్పాల్సి వస్తే, తెలంగాణలో గెలిచే అవకాశం ఉందని అన్నారు. అలాగే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో తప్పనిసరిగా గెలుస్తామని, ఇకపోతే రాజస్థాన్‌లో విజయానికి చాలా చేరువలో ఉన్నామని ఆదివారం ఇక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన అన్నారు. ప్రజాసమస్యలను పక్కదారి పట్టించడం, కాంగ్రెస్ పార్టీ తమ వాదనను చెప్పుకునే అవకాశం ఇవ్వకపోవడం ద్వారా బిజెపి గెలుస్తూ వచ్చిందని రాహుల్‌గాంధీ అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని గ్రహించిందని అన్నారు. ప్రజలతో నేరుగా మమేకం కావడానికే తాము భారత్ జోడో యాత్ర చేపట్టాల్సి వచ్చిందన్నారు. అయితే తమ యాత్రను తప్పుదారి పట్టించాలని జాతీయ మీడియా, బిజెపి ప్రయత్నం ఎంత ప్రయత్నం చేసినా జనాన్ని నేరుగా కలవడంతో వారి యత్నాలు ఫలించలేదని రాహుల్ గాంధీ అన్నారు. కులగణన యోచన నుంచి నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకు



బిజెపి ఎంపి రమేశ్ బిధూడీ లోక్‌సభలో బిఎస్‌పి ఎంపి డానిష్ అలీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, ఇది బిజెపి పక్కా వ్యూహంలో భాగమేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. కేవలం కులగణన ఆలోచన నుంచి దారి మళ్లించేందుకు బిధూడి, నిశికాంత్ దూబే చేసిన ప్రయత్నాలను సభలో అంతా గమనించారని చెప్పారు.

**'ఒక దేశం - ఒకే ఎన్నిక' ఎత్తుగడ కూడా ఇదే..**

దేశంలో ప్రధానమైన అంశాలు ఎన్నో ఉన్నాయని, ఆరోగ్యం, సంపద మధ్య అసమతౌల్యం, తీవ్రమైన నిరుద్యోగం, దిగువ తరగతి కులాలు, ఒబిసిలు, గిరిజన తెగలనుపట్టించుకోకపోవడం అనే పలు అంశాలు ఉన్నాయని ఆయన ≫2

# ప్రమాదంలో రాష్ట్ర భవిష్యత్

### చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేయించి జగన్ పైశాచిక ఆనందం

### 'స్కిల్' కేసులో ఆరోపణలపై 'యనమల' సుదీర్ఘ వివరణ



**అమరావతి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సమస్యలతో హాహాకారాలు చేస్తుంటే, ఆధారాలు లేని స్కామ్‌ల పేరుతోచంద్రబాబును అరెస్టు చేయించి జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని, అన్నిరంగాలు నేలమట్టం అయ్యాయని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. వ్యవసాయం సంక్షోభంలోపడిపోయిందని, రైతు ఆత్మహత్యలు పెరిగాయన్నారు.. రైతాంగం కష్టాలు అధికమయ్యాయని తెలిపారు.. ఆకాశాన్నంటిన నిత్యా వసరాలధరలు, పన్నుల భారం, యువతను చుట్టుముట్టిన నిరుద్యోగం, ఎయిడెడ్ విద్యాసంస్థల మూసివేత, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, బిసి, ఎస్సీ, ఎస్టీ ముస్లీం మైనారిటీ సబ్ కాంపొనెంట్ నిధుల మళ్లింపు, విద్యుత్ చార్జీల పెంపు, తీవ్ర ఆర్థిక సంక్షోభవం వంటి అంశాలన్నింటిపై సమగ్ర చర్చ జరగాలినస ఉందన్నారు. కానీ ప్రభుత్వం ఈ సమస్యలన్నింటినీ వదిలేసి చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి అసెంబ్లీలో సంబరాలు చేసుకుంటోందన్నారు.

ఏనాడూ అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చ జరిగిన దాఖలాలు లేవన్నారు.. సభలోసమస్యలు వదిలేసి స్తోత్కర్మకాలు విన్పిస్తున్నారన్నారు. అన్నీ వ్యవస్థలను తమ గుప్పెట్లో పెట్టుకున్నట్టే అసెంబ్లీలో కూడ తమ పరిపాలనను, తప్పులను ఎవరూ ప్రశ్నించరాదనే ఉద్దేశ్యంతో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఆధారాలు లేని స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో తన వాదన చెప్పుకునే అవకాశం కూడ ఇవ్వకుండా అర్ధాంతరంగా అరెస్టు చేసి కోర్టుల ముందు అబద్ధాలుపెట్టి నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ పోకడ ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాష్ట్ర భవిష్యత్‌కు ప్రమాదంగా మారుతుందన్నారు.. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌ను చంద్రబాబు కేబినేట్‌కు తెలియకుండా నెలకొల్పారనే ఆరోపణనుద్దేశించి యనమల స్పందిస్తూ అధికారులు ఫైలు పెట్టేముందు జీవో ఇచ్చి తర్వాత కేబినేట్‌లో రాటిఫికేషన్ చేద్దామని రాస్తే సంతకంపెట్టారన్నారు. అదే ఫైలులో విద్యాశాఖ కార్యదర్శి నీలం సహాని, ఆర్థికశాఖ కార్యదర్శి అజయ్ కల్లాం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు కూడ సంతకాలు పెట్టారన్నారు.. ఆ తర్వాత దఫాలుగా డబ్బులు అడిగేటపుడు విద్యాశాఖ, ఆర్థిక శాఖలో క్రిందిస్థాయి అధికారులు కేబినేట్ రాటిఫికేషన్ చేయలేదని ఎత్తిచూపారని, అయినా పై ముగ్గురు అధికారులు పట్టించుకోలేదని, దీనికి వారిని విచారించరు, వారిని శిక్షించరు.. అప్పటి సిఎంను మాత్రం రహస్యంగా కార్పొరేషన్ పెట్టి ఏదేదో చేసేశారని జైలులో పెడతారని అన్నారు. విశేషమేమిటంటే ఈ ఫైలు కాగితాలు ఎసిబి కోర్టులోసిఐడి దాఖలు చేసిన పత్రాల్లోనే ఉన్నాయని, ఎక్కడా వెతకనక్కర్లేదని కానీ ఎవరూ పట్టించుకోరనిఅన్నారు. అడ్వాన్స్‌గా రూ. 370 కోట్లు ≫2


సప్తగిరుల్లో నేడు కన్నులపండువగా శ్రీవారి రథోత్సవం 2లో



విజయవాడలో ప్రారంభమైన రైలు రెస్టారెంట్

# 'వందేభారత్' ప్రారంభం

≫ ర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసారు. రైలు ప్రారంభ సూచకంగా ప్రధాని నరేంద్రమోడీని వర్చువల్‌గా అనుసరిస్తూ వచ్చిజెండా ఊపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీ రైల్వే రవాణా వ్యవస్థలో సంచలనాత్మక మార్పులకు ప్రధాని నరేంద్రమోడీ శ్రీకారం చుట్టారన్నారు. దేశంలో ఒకేసారి ఈ రోజు తొమ్మిది ట్రైన్స్ ప్రారంభించి, ఆయన చరిత్రను లిఖించారన్నారు. భారతీయ రైల్వేలకు గర్వకారణమైన ఈ రైలు రెండు దక్షిణాది రాజధానులైన విజయవాడ- చెన్నైలను కలుపుతుందన్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మధ్య మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును తాను ప్రారంభించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.

స్వదేశీ సెమీ హైస్పీడ్‌తో ఈ రైలు ఉంటుందన్నారు. విజయవాడ- చెన్నైల నడుమ 6.40గంటల వ్యవధిలో ఇది ప్రయాణిస్తుందన్నారు. మార్గ మధ్యంలో ఈ రైలు తెనాలి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషనుల్లో ఆగుతుందన్నారు. సరికొత్త అత్యాధునిక సాంకేతిక లక్షణాలతో నిండిన ఈ రైలు రెండు దక్షిణాది రాష్ట్రాలను కలుపుతున్న ప్రయాణీకులకు అత్యంత అనుకూలమైనదన్నారు. దేశంలో రైల్వే రంగంలో వస్తున్న సంస్కరణలు, దేశీయ పరిజ్ఞానంతో వస్తున్న సర్వీసులు ప్రధాని మోడీ కృషి ఫలితంగానే చోటు చేసుకున్నాయన్నారు. రైళ్లలో ట్రావెలింగ్ అంటే గతంలో ప్రయాణీకులు ఇబ్బందిగా భావించే వారన్నారు. ఇప్పుడు ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందని భావన ప్రయాణీకుల్లో పెరిగిందన్నారు. విజయవాడ లోక్ సభ నియోజకవర్గ సభ్యుడు కేశినేని శ్రీనివాస్, విజయవాడ డివిజన్ రైల్వే మేనేజర్ ఇతర రైల్వే ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఆకట్టుకుంటున్న రైలు రెస్టారెంట్**

విజయవాడ రైల్వేస్టేషన్‌కు మరొక ఆకర్షణీయం అంశంగా రైలు రెస్టారెంట్ మారింది. రైలును స్టేషన్ ప్రాంగణంలో నమూనా తరహా స్థిరంగా ఉంచి ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేసారు. పూర్తిగా రైలుగా తరహాలో బోగీలు, బోగీలన్ను ఈ రెస్టారెంట్‌లో అత్యాధునిక సదుపాయాలున్నాయి. ఆధునిక విధానంలో ఓ ఫిటింగ్, ఓ స్టార్ హోటల్‌లోని రెస్టారెంట్‌లో ఉండే విధంగా సదుపాయాలు ఏర్పాటు చేసారు. రాష్ట్రీయ వంటకాలతో పాటు వివిధ రాష్ట్రాల, అంతర్జాతీయ రెసిపీలు ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసారు. కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవార్ ఈ రెస్టారెంట్‌ను సందర్శించి అబ్బురపడ్డారు. రెస్టారెంట్ పర్యాటకులను ఆకర్షించే దిశలో ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. ఇటీవలే ఈ రెస్టారెంట్‌ను ప్రయాణీకులతో పాటు, ఇతరులకు అందుబాటులోకి తీసుకుని వచ్చారు.

# చంద్రబాబు రిమాండ్

≫ గాని, వీడియోలుగాని బయటకు రాకూడదని హెచ్చరికను న్యాయవాదులుగాని, అధికారులుగాని పాటించాలి. అవసరం సమయంలో కస్టడీ ముగిసిన తరువాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరు పరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ రోజు సిఐడి చంద్రబాబు విచారణ ముగిసిన వెంటనే చంద్రబాబును సిఐడి అధికారులు ఎసిబి కోర్టు న్యాయమూర్తి హిమబిందువు ముందు వర్చువల్‌గా హాజరు పరిచారు. ఆ వెంటనే ఎసిబి న్యాయమూర్తి హిమబిందు కస్టడీ ముగిసినందున సిఐడి అధికారులు అక్కడ నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. వారు వెళ్లిపోయిన తరువాత న్యాయమూర్తి హిమబిందు చంద్రబాబును ఉద్దేశించి "విచారణ సందర్భంగా సిఐడి అధికారులు ఏమైనా ఇబ్బంది పెట్టారా?, థర్డ్ డిగ్రీ ప్రయోగించారా?, ఏమైనా అసౌకర్యం కలిగిందా? వైద్య పరీక్షలు చేయించారా?, న్యాయవాదితో మీకు మాట్లాడే అవకాశం కల్పించారా. అని ప్రశ్నించారు. విచారణలో తనకు అధికారులు ఎటువంటి ఇబ్బంది పెట్టలేదని చంద్రబాబు జడ్జికి చెప్పారు. తాను ఈ కేసులో నిర్దోషినని చంద్రబాబు న్యాయమూర్తికి తెలిపారు. అక్రమ కేసులో జైలులో ఉంచి మానసిక క్షోభకు గురిచేస్తున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేసారు. అధికారులకు తాను విచారణలో సహకరించానన్నారు. ఈ కేసులో మోపిన ఆరోపణలు ప్రాథమికమని, దీనిపై జ్యుడీషియల్ విచారణ జరుగుతుందని, ఈ విషయంలో ఆయన ఆందోళన చెందాల్సిన అవసరంలేదని న్యాయమూర్తి చంద్రబాబుతో వ్యాఖ్యానించారు. సిఐడి అధికారులు 600అంశాల వివిధ ఆరోపణాంశాలపై 2000పేజీల నోట్‌ఫుట్ ఉందని, దీనిపై విచారణ జరగాల్సి వుందని న్యాయమూర్తి చంద్రబాబుకు స్పష్టం చేసారు. అందుకోసమే చంద్రబాబు రిమాండ్ విధిస్తున్నామని స్పష్టం చేసారు. ఆయనకు రిమాండ్‌లో ఇబ్బందులు వచ్చిన ఎసిబి కోర్టు తెలియజేయాలని న్యాయమూర్తి తెలిపారు. చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై రేపు విచారిస్తామని న్యాయమూర్తి తెలిపారు. ఆ తరువాత ఆయనకు మరో 11 రోజులు అంటే అక్టోబరు 5వరకు రిమాండ్‌ను విధిస్తూ ఆదేశాలు జారీ చేసారు. ఈ క్రమంలో సిఐడి చంద్రబాబు మరి కొన్ని రోజులు కోరుతూ ఎసిబి కోర్టులో పిటిషన్ వేయాలని తన న్యాయమూర్తులతో సమాలోచన చేస్తుంది. చంద్రబాబుపై సిఐడి ఎసిబి కోర్టులో ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫైబర్‌నెట్ స్కామ్‌లకు సంబంధించిన పీటీ వారెంట్‌లపై ఎసిబి కోర్టు విచారించనున్నది. చంద్రబాబు క్వాష్ పిటిషన్ సుప్రీం కోర్టులో సోమవారమే విచారణకు వస్తుంది. ఇక సిఐడి చంద్రబాబు రిమాండ్ పిటిషన్‌పై దాఖలు చేసిన కౌంటర్‌లో అనేక న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. న్యాయమూర్తి ఈ రోజు వివిధాంశాలకు సంబంధించి చంద్రబాబు న్యాయవాదులు వరుస పిటిషన్లు దాఖలు చేస్తుండటం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# గ్రామీణ యువతకు 'ఉన్నతి'

≫ ధన కల్పితంగా పాటించాల్సి ఉంది. ఏడాదిలో 100 రోజుల పనులు పూర్తి చేసుకున్న కుటుంబాలను గుర్తించి ఆయా కుటుంబాల్లో యువతకు శిక్షణ కార్యక్రమాలు అందజేయాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో గరిష్టంగా 18-45 ఏళ్ల మధ్య, ఇతర సామాజిక వర్గాల్లో 18-35 ఏళ్ల మధ్య వయస్సు గలవారు, ఈ శిక్షణ కార్యక్రమాలకు అర్హులుగా నిర్ణారించారు, గరిష్టంగా 100 రోజుల పాటు ఉపాధిపనులకు వెళ్లేకుటుంబాల్లో 4,75,327మంది యువతీ, యువకులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారికి ఎస్ఐఆర్‌డి (సీడాప్), ఆర్‌ఎస్‌ఈటిఐ, కేవీకే సంస్థల ద్వారా ప్రభుత్వ శిక్షణ ఇప్పించేందుకు నిర్ణయం చారు. ఆయా సంస్థలు క్షేత్రస్థాయిలో పనిచేసే ఉపాధి హామీ పథకం సిబ్బంది సాయంతో సంబంధిత కుటుంబాలకు ప్రత్యక్షంగా సందర్శించి శిక్షణ పొందేందుకు ఆసక్తిగల యువత పేర్లును నమోదు చేసుకుంటారు. ఆ తరువాత అర్హులైన వారికి శిక్షణను అందిస్తారు. ఇదే సందర్భంలో గ్రామీణ యువతకు కనీసంగా 10వ తరగతి విద్యార్హత ఉండేలా చర్యలు తీసుకోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. వివిధ కారణాలతో పాఠశాల విద్యలోను ద్రాపవుట్లు గాఉన్న యువతను గుర్తించి వారిని చదువుపరంగా మోటివేట్ చేయాల్సి వుంటుంది. వారిని సార్వత్రిక పాఠశాల ద్వారా ఓపెన్ టెన్త్ కు ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన రీతిలో వారికి అవగాహనకల్పించాలి. కీలకంగా ప్రభుత్వం కల్యాణమస్తు, షాదీతోఫాకు 10వ తరగతిని కనీస అర్హతగా చేసింది. ఈ విషయాన్ని వివరించి, ప్రతి యువకుడు 10వ తరగతిచదివేవిధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. వివిధ నైపుణ్యాభివృద్ధి శిక్షణల్లోను కచ్చితంగా 10వ తరగతి, ఇంటర్ కనీస అర్హతగా ఉన్న క్రమంలో వారిని సార్వత్రికవిద్యావిధానం దిశలోనే వాటిని పూర్తి చేయించాల్సి వుంది. ప్రభుత్వం పాఠశాల విద్యావిధానం తీసుకుని వచ్చిన విద్యావిధానంలో సంస్కరణలను గ్రామాల్లో వివరించి, పేద కుటుంబాల పిల్లలు విధిగా బడులకు వెళ్ళే దిశలో ప్రోత్సహించాలి. ప్రభుత్వ నూతన విద్యా ముసాయిదాలో చదువు పూర్తయిన వెంటనే ఉపాధి, ఉద్యోగాలు రాష్ట్రీయం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అందువలన పేద కుటుంబాల విద్యార్థులు చదువు దిశలో ప్రోత్సహించాలని సిఎం జగన్ ఆదేశించారు.



ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీకి అస్సామీ 'సొరై'ని బహూకరిస్తున్న దృశ్యం

# కార్యాచరణ కమిటీ

≫ నాయుడు, నందమూరి బాలకృష్ణ, పయ్యావుల కేశవ్, ఎం.ఏ షరీఫ్, చింతకాయల అయ్యన్నపాత్రుడు, కింజరపు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడులు సభ్యులుగా టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ జనసేన పార్టీ సమన్వయ కమిటీతో కోఆర్డినేట్ అవుతుంది. ప్రభుత్వవిధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తుంది. చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా నిరసనలు, ఇతర కార్యక్రమాల విషయంలో టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ ఏర్పాటైంది క్రియాశీలకంగా వ్యవహరిస్తుంది. కీలకంగా పార్టీని విస్తృతంగా జనంలోకి తీసుకుని వెళ్తుంది. చంద్రబాబు అరెస్ట్ అక్రమని ప్రజలకు ఈ కమిటీ వివరిస్తోంది. ఈ క్రమంలో జనసేనతో కలిసి ఇక పై కార్యక్రమాలు చేస్తోంది. మరో వారంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర తిరిగి ఆరంభమవుతున్నందున ఈ కార్యక్రమానికి ఆటంకాలు రాకుండా కార్యాచరణ వేసుకున్నారు.

# పాదయాత్రకు సిద్ధం

≫ ప్రభుత్వం ర్యాలీకి అనుమతించినా, ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిబంధనల పేరిట అడ్డుకున్నారన్నారు. ఓ ఐటీ ఉద్యోగి కారులో వెళ్తుండగా ఆపిన పోలీసులు ఆతని వ్యాట్సాప్‌ను చెక్ చేస్తున్న వీడియోను లోకేష్ విడుదల చేసారు. ఐటీ ఉద్యోగుల కార్లు ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులను పెద్ద ఎత్తున మోహరించారని పేర్కొన్నారు. పౌరుల ఫోన్‌లలో వాట్సాప్ మెసేజ్ యాప్‌ను పోలీసులు తనిఖీ చేయడం దారుణమన్నారు. ఇవి ఆందోళనలను కలిగించే పరిస్థితులన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోను ఒక వ్యక్తి యొక్కగోప్యతను హరించ వద్దన్నారు. ఏపిలో ఆ విధంగా జరుగుతుందన్నారు. ఉత్తర కొరియాలో తరహాలో ఏపిలో ప్రజాస్వామ్య సూత్రాలను తుంగలో తొక్కుతున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారన్నారు. ఐటీ ఉద్యోగులు ర్యాలీని ఆపేందుకు పోలీసుల మోహరింపు సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు అరెస్ట్, ప్రభుత్వ విధానాలపై ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయాలన్నారు. తాను పాదయాత్రను తిరిగి ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేసారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:24/09/23

DAY - SINGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 961785
2nd Prize Rs.7000/- 96806
3rd Prize Rs.3500/-
01638 02924 27685 39156 61040
66358 71555 84373 86051 98275
4th Prize Rs.200/-
0290 1658 1678 2873 3668 4731 4852
4903 6422 6982
5th Prize Rs.100/-
2024 2572 4193 4271 4676 6618 8729
8802 9337 9769
6th Prize Rs.50/-
0126 1979 3354 4915 6549 7885 8955
0166 1991 3384 4974 6557 7930 9006
0750 2306 3425 5133 6573 7999 9069
0773 2381 3457 5274 6612 8216 9187
0850 2386 3750 5275 6951 8236 9313
0881 2472 4213 5464 7030 8245 9366
0900 2478 4324 5550 7335 8264 9416
1073 2585 4399 5715 7485 8373 9508
1108 2650 4435 5792 7496 8395 9587
1219 2737 4452 5797 7533 8422 9755
1313 2774 4575 5979 7639 8481
1437 2882 4734 6038 7650 8549
1448 2901 4799 6346 7733 8777
1539 3116 4812 6479 7738 8787
1953 3202 4843 6521 7811 8953

DAY - KUIL SERIES Dr No:205
1st Prize Rs.100000/- 423169
2nd Prize Rs.7000/- 05813
3rd Prize Rs.3500/-
06376 06652 26935 32778 63575
71442 73630 77154 85295 92100
4th Prize Rs.200/-
0230 2863 3482 3699 4027 4291 5535
7830 9376 9484
5th Prize Rs.100/-
0104 0985 1903 3965 4485 6013 7719
8466 8988 9994
6th Prize Rs.50/-
0194 1334 3272 4692 6113 7114 8456
0357 1384 3352 4732 6252 7146 8477
0399 1494 3478 4866 6256 7167 8664
0540 1562 3560 4940 6278 7171 8823
0551 1730 3618 5040 6386 7201 9015
0592 1731 3623 5131 6439 7318 9477
0775 1732 3632 5142 6485 7543 9538
1025 1893 3935 5334 6522 7736 9571
1043 2024 4089 5699 6585 7785 9572
1078 2072 4193 5747 6757 7814 9597
1160 2341 4225 5750 6947 7854
1219 2342 4245 5756 6963 8003
1281 2468 4446 5796 7002 8006
1317 2496 4468 5869 7003 8270
1333 2870 4593 5913 7083 8455

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:24/09/23

DAY - ROSA SERIES Dr No:205
1st Prize Rs.100000/- 132314
2nd Prize Rs.7000/- 10210
3rd Prize Rs.3500/-
02284 14445 21647 34097 35650
46755 64985 73884 76665 96306
4th Prize Rs.200/-
0247 0342 1554 4379 4589 5418 5838
6829 7339 9205
5th Prize Rs.100/-
0696 2446 2470 2592 2790 2896 7438
7926 8795 9970
6th Prize Rs.50/-
0006 1283 2880 3757 6173 7554 9152
0518 1296 2882 4073 6198 7575 9204
0540 1511 2928 4143 6363 7698 9230
0580 1552 2949 4321 6663 7748 9307
0594 1741 2952 4322 6721 7775 9324
0609 1750 2992 4780 6744 7986 9511
0866 1814 3002 4818 6824 7989 9898
1074 1823 3014 5333 6876 8168 9926
1143 2130 3070 5360 6936 8242 9977
1187 2375 3118 5381 7053 8478 9987
1218 2580 3281 5464 7162 8525
1232 2661 3310 5525 7178 8655
1257 2739 3401 5611 7346 8839
1269 2744 3668 5716 7378 8887
1281 2757 3702 6115 7463 8992

DAY - DEAR SERIES Dr No:205
1st Prize Rs.100000/- 689927
2nd Prize Rs.7000/- 72784
3rd Prize Rs.3500/-
05218 05827 22569 27474 37367
47053 54114 60813 73309 95883
4th Prize Rs.200/-
0640 4339 4624 5023 5429 5601 6363
6695 8046 8321
5th Prize Rs.100/-
1509 2500 3276 3283 4222 4237 4768
8400 9213 9313
6th Prize Rs.50/-
0035 1345 2918 4949 5994 7174 8780
0235 1459 2945 4986 6051 7288 8883
0277 1506 3005 5008 6092 7358 8931
0382 1573 3101 5074 6109 7433 9024
0413 1646 3321 5097 6424 7538 9084
0427 1909 3497 5172 6441 7762 9158
0498 1926 3596 5279 6565 7782 9247
0759 1983 3774 5350 6611 7971 9423
0812 2120 3839 5443 6643 7984 9565
0894 2208 3957 5467 6696 8120 9900
0944 2319 4083 5623 6896 8231
0951 2590 4270 5652 6963 8448
0970 2792 4285 5739 7028 8613
1076 2824 4513 5916 7117 8633
1112 2889 4618 5988 7151 8672

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:24/09/23

DAY - THANGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 365210
2nd Prize Rs.7000/- 79120
3rd Prize Rs.3500/-
04932 05189 06825 45421 58825
69117 69401 74645 92403 99180
4th Prize Rs.200/-
0022 1269 2176 3251 4605 6011 8191
8743 9167 9904
5th Prize Rs.100/-
0366 1683 2430 5209 5808 6325 6942
7560 8318 9361
6th Prize Rs.50/-
0014 1579 3157 4682 5841 7116 8755
0183 1920 3178 4788 5954 7318 8919
0293 2145 3280 4956 6068 7393 9015
0309 2148 3306 5012 6084 7437 9257
0326 2162 3359 5127 6341 7505 9318
0419 2244 3407 5265 6370 7601 9355
0508 2340 3451 5275 6372 7622 9364
0520 2391 3820 5281 6523 7699 9687
0888 2466 3882 5379 6548 7700 9735
0939 2616 4024 5386 6646 7709 9842
0961 2677 4172 5388 6759 8247
0985 2721 4291 5494 6810 8522
0995 3037 4408 5572 6987 8684
1407 3040 4542 5595 7072 8705
1571 3094 4610 5730 7098 8752

DAY - VAIRAM SERIES Dr No:64
1st Prize Rs.50000/- 479526
2nd Prize Rs.7000/- 76488
3rd Prize Rs.3500/-
26852 34931 38232 52580 67689
76054 86805 91344 92706 93854
4th Prize Rs.200/-
1690 2775 3408 3422 5053 6665 7438
7498 7670 7751
5th Prize Rs.100/-
0274 0415 0622 1755 2371 3371 3489
3720 6291 6574
6th Prize Rs.50/-
0161 1143 2801 4143 5672 7175 8952
0192 1406 2821 4167 5680 7284 9025
0209 1489 2865 4184 5720 7432 9127
0279 1711 2920 4205 5955 7458 9324
0316 1759 3055 4289 6014 7521 9521
0369 2142 3253 4294 6331 7567 9627
0426 2232 3439 4318 6498 7654 9738
0449 2278 3601 4541 6695 7721 9739
0471 2484 3633 4596 6723 7922 9744
0475 2485 3668 4637 6743 8072 9823
0799 2563 3915 5159 6798 8165
0825 2643 3997 5385 6884 8181
0857 2720 4000 5517 6976 8349
1008 2766 4007 5546 7019 8409
1092 2789 4090 5585 7107 8791

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:24/09/23

DAY - NALLANERAM SERIES Dr No:205
1st Prize Rs.50000/- 675833
2nd Prize Rs.7000/- 78094
3rd Prize Rs.3500/-
17593 25226 27132 35843 35971
54319 59359 75590 76883 82170
4th Prize Rs.200/-
0582 1512 2369 2571 3790 5918 7119
8067 9074 9886
5th Prize Rs.100/-
0242 0328 1091 1380 2572 5781 6571
6962 9198 9799
6th Prize Rs.50/-
0079 1561 2913 4980 6226 7916 9523
0265 1608 2947 4992 6244 8102 9528
0289 1626 3224 5086 6277 8248 9565
0589 1650 3329 5115 6301 8307 9589
0606 1651 3376 5141 6597 8383 9714
0663 1662 3411 5341 6605 8641 9773
0789 2070 3525 5411 6644 8653 9834
0857 2191 3612 5451 6733 8741 9883
0944 2295 4027 5500 6889 8932 9898
0993 2410 4117 5538 7348 9114 9996
1013 2503 4189 5618 7556 9131
1134 2558 4474 5622 7636 9205
1173 2703 4542 5692 7884 9234
1248 2899 4567 5774 7904 9254
1510 2904 4800 5812 7909 9311

DAY - MANI SERIES Dr No:64
1st Prize Rs.50000/- 719189
2nd Prize Rs.7000/- 16507
3rd Prize Rs.3500/-
05285 50116 53824 60913 67757
68992 85699 88940 91641 95887
4th Prize Rs.200/-
0296 1156 1425 1979 2737 5882 5900
6375 7490 9436
5th Prize Rs.100/-
0500 0732 1171 1340 2312 2938 3387
5057 7052 8897
6th Prize Rs.50/-
0142 1549 2753 4243 5652 6892 8568
0432 1657 2794 4269 5838 7007 8749
0519 1810 3104 4402 5854 7082 8769
0623 1827 3139 4424 5931 7109 8965
0656 1858 3223 4543 5941 7127 9089
0683 2098 3357 4613 6000 7132 9157
0769 2281 3428 4783 6070 7164 9371
0777 2378 3483 4885 6079 7269 9400
0838 2409 3540 4950 6251 7631 9493
0901 2438 3675 5080 6285 7844 9935
1003 2440 3712 5143 6611 8059
1038 2492 3730 5209 6613 8082
1357 2549 4083 5369 6718 8321
1361 2600 4098 5428 6827 8468
1379 2724 4193 5538 6830 8505

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:24/09/23

DAY - KUMARAN SERIES Dr No:205
1st Prize Rs.50000/- 853249
2nd Prize Rs.7000/- 39416
3rd Prize Rs.3500/-
06789 12222 15780 25239 38736
58283 60447 70969 71729 75006
4th Prize Rs.200/-
0105 1503 2062 3580 4086 4488 5016
7686 8006 9141
5th Prize Rs.100/-
0917 1750 4023 5621 5734 5753 6140
6571 7355 8860
6th Prize Rs.50/-
0342 1874 2598 3740 5407 6679 8760
0356 1894 2733 3909 5467 6729 8798
0487 1927 2756 3919 5555 7035 8946
0510 1928 2931 3929 5568 7047 9012
0921 1993 2944 4149 5735 7119 9310
0947 2006 3012 4248 5974 7228 9382
0968 2031 3055 4497 6002 7291 9409
1004 2053 3066 4502 6072 7404 9470
1058 2102 3092 4525 6150 7581 9601
1126 2131 3289 4701 6301 7649 9666
1256 2288 3313 4808 6351 7946
1273 2371 3368 4830 6439 8106
1434 2392 3486 4899 6538 8107
1781 2477 3658 4976 6551 8295
1856 2500 3669 5030 6585 8411

DAY - VISHNU SERIES Dr No:205
1st Prize Rs.50000/- 362700
2nd Prize Rs.7000/- 45348
3rd Prize Rs.3500/-
05574 10345 16386 21355 45244
46872 75695 81952 84621 85654
4th Prize Rs.200/-
1413 3027 4881 5189 7043 7386 8413
8446 8826 9319
5th Prize Rs.100/-
0136 1491 2817 3616 3997 5418 5811
7428 7835 9888
6th Prize Rs.50/-
0178 2376 3850 5098 6838 8013 9260
0285 2397 3887 5145 6889 8059 9282
0297 2472 4120 5217 6940 8519 9396
0729 2583 4201 5349 7005 8543 9521
1024 2653 4204 5583 7073 8660 9526
1088 2838 4257 6051 7133 8726 9544
1155 2860 4287 6076 7222 8748 9715
1246 2948 4292 6098 7413 8804 9794
1550 3063 4634 6130 7465 8842 9845
1811 3303 4659 6257 7545 8857 9933
1872 3319 4744 6309 7636 8883
1880 3332 4797 6452 7729 9022
2039 3421 4817 6538 7849 9045
2116 3511 4848 6583 7959 9155
2151 3615 5091 6657 7999 9199

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:24/09/23

SWARNALAXMI SERIES Dr No:205
1st Prize Rs.50000/- 514816
2nd Prize Rs.7000/- 93632
3rd Prize Rs.3500/-
14308 25517 36823 47114 58222
69245 71356 71921 82441 93220
4th Prize Rs.200/-
0252 1399 2309 4482 6469 7283 7511
8741 8852 9150
5th Prize Rs.100/-
0736 1748 2870 3547 4170 4510 4535
7697 8130 9174
6th Prize Rs.50/-
0080 1441 3113 5373 6446 8029 9499
0091 1565 3160 5395 6486 8212 9522
0151 1740 3255 5433 6555 8279 9554
0251 1874 3391 5446 6865 8615 9557
0355 1904 3569 5465 7017 8680 9602
0451 1913 3652 5557 7046 8831 9667
0504 1994 3712 5794 7059 8870 9680
0620 2082 4056 5804 7213 8918 9708
0830 2318 4083 5922 7533 9002 9799
0841 2428 4692 5960 7535 9305 9930
1156 2749 4773 6042 7537 9310
1241 2798 4847 6055 7546 9333
1264 2807 4986 6194 7628 9358
1300 2883 5054 6203 7892 9449
1416 2912 5333 6312 8015 9473

DAY - LION SERIES Dr No:64
1st Prize Rs.50000/- 135994
2nd Prize Rs.7000/- 79765
3rd Prize Rs.3500/-
13721 24309 35677 46479 57198
68260 68607 79212 81711 92237
4th Prize Rs.200/-
0714 0746 1837 2948 4152 4361 5163
5386 8170 8271
5th Prize Rs.100/-
1834 2159 3551 3898 6331 6488 7134
7691 8873 9875
6th Prize Rs.50/-
0011 0990 3208 4695 6533 7813 9236
0027 1093 3344 4809 6663 8042 9350
0168 1442 3470 4943 6680 8250 9415
0283 1669 3529 4988 6713 8264 9430
0382 1690 3540 5188 6803 8279 9578
0482 1720 3630 5215 6942 8303 9603
0493 1848 3727 5282 7016 8436 9624
0512 2248 4163 5308 7032 8576 9823
0562 2394 4298 5569 7281 8736 9885
0662 2614 4426 5751 7313 8827 9970
0747 2707 4457 5942 7391 8851
0753 2772 4495 6179 7502 8880
0839 2803 4559 6340 7549 9027
0920 2840 4580 6351 7567 9131
0921 3161 4647 6436 7701 9191

# ప్రమాదంలో రాష్ట్ర భవిష్యత్

≫ విడుదల చేసి కోట్ల కుంభకోణానికి చంద్రబాబు కుట్ర పన్నారనే ఆరోపణకు యనమల సమాధానంగా చెబుతూ, సిఐడి అన్ని కోర్టులను ఇదే వాదనతో నమ్మించాలని చూస్తోందని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తో విచారణలో మనీలాండరింగ్ చట్ట సెక్షన్ 50కింద సాక్ష్యం ఇస్తూ అప్పటి స్కిల్‌డెవలప్‌మెంట్ కార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్ అయిన ప్రేమ్ చంద్రారెడ్డికి రూ.370 కోట్లు తానే విడుదలచేశానని, ఆర్థిక శాఖకు చెప్పి కేంద్ర సంస్థతో మదింపు చేయించానని తర్వాత తన రిటైర్‌మెంట్ తర్వాత వచ్చిన అధికారులు పర్యవేక్షణకు బాధ్యులని చెప్పారన్నారు. ఈ నిధుల చెల్లింపునకు సంబంధించిన ఫైళ్లు కూడ ఎసిబి కోర్టు దాఖలు చేసిన పనరతాల్లోఉన్నాయన్నారు. ఎవరూ పట్టించుకోరని అన్నారు. ప్రేమ్‌చంద్రారెడ్డి పేరు ఎఫ్‌ఐఆర్‌లో లేనపుడు ఆ నిధులు విడుదల చేసిన ఐవైఆర్‌కృష్ణారావు, అజయ్ కల్లాం, పివి రమేష్, సునీత ఎవరూ బాధ్యులు కానపుడు అప్పటి సిఎం చంద్రబాబు మాత్రమే బాధ్యుడు అవుతారని అనటం దుర్మార్గపు వాదన కాదా? అని యనమల స్పందించారు. ఆదాయపు పన్నుకేసులో మనోజ్ అనే వ్యక్తి చంద్రబాబుకు డబ్బులు ఇచ్చానని చెప్పారు. అనే ఆరోపణపై యనమల మాట్లాడుతూ, ఆదాయపుపన్ను పై మీ సంజాయిషీ ఏమిటని రెండేళ్ల క్రితం నోటీసులు ఇచ్చారని, అదే మనోజ్ అనే వ్యక్తి తనను మానసిక ఒత్తిడికి గురిచేసి, భయపెట్టి ఆ స్టేట్‌మెంట్‌పై సంతకం పెట్టించారని కేంద్రప్రభుత్వానికి అపుడే తెలియజేశాడని అన్నారు. అలా వచ్చిన నోటీసులో రెండు సంవత్సరాల నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని, ఆదాయపు పన్ను శాఖ ఇంతవరకూ ఏ రకమైన చర్యలు తీసుకోలేదన్నారు.. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చందమామ కథలు అల్లుతూ సిఐడి చేత చిలకపలుకులు పలికిస్తోందన్నారు. చంద్రబాబుకు పిఎస్‌గా పనిచేసిన పెండ్యాల శ్రీనివాస్ ఆగస్టు నెలాఖరు వరకు సెక్రటేరియట్‌లో ప్లానింగ్ విభాగంలో ఉద్యోగ బాధనయతలు నిర్వర్తించారని, గత రెండేళ్లుగా సిఐడి ఏ రోజు ఆయన్ని పిలవలేదని, ఆయన ఆరోగ్యరీత్యా సెలవు దరఖాస్తు పెట్టి అమెరికాలోబంధువలు సహకారంతో వైద్యపరీక్షల కోసం వెళితే ఆయన విదేశాలకు పారిపోయాడని మీడియాలోనూ, కోర్టుల ముందు విపరీతమైన దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. స్కిల్ కార్పొరేషన్ మీద దర్యాప్తు చేస్తున్న సిఐడి సంస్థ లేదా విజిలెన్స్ లేదా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శ్రీనివాస్‌కు నోటీసులు ఇచ్చారని, ఆగస్టు 23న సెలవు దరఖాస్తు పెట్టి అమెరికా వెళ్తుతున్నానని తెలియజేశారని అన్నారు. తర్వాత సెలవుని నిర్ధారిస్తూ ఉత్తరాలు రాశాడంటూ, ఏదో ఆయన శాశ్వతంగా వెనుకకు రాడు అన్నట్టుగా ఆయన పేరును ఇష్టం వచ్చినట్టు వాడు తున్నారని, రెండేళ్లుగా సెక్రటేరియట్‌లో ఉద్యోగం నిర్వహిస్తున్నపుడు ఆయన్ని ఎందుకు విచారించలేదో, ఇపుడు ఆయనపై ఎందుకు దుష్ప్రచారం చేస్తున్నారో సిఐడి చెప్పాలన్నారు.

# దేశీయ ఉత్పత్తులనే కొనండి

≫ రాబాద్‌కు చెందిన ఆకర్షణ సతీశ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆకర్షణ సతీశ్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతోంది. పుస్తక పఠనం ఉన్న ఆసక్తితో ఇతరులను కూడా చదివించాలని ప్రయత్నిస్తోంది. తండ్రి డా. సతీశ్‌కుమార్ ప్రోత్సాహంతో పుస్తకాలను సేకరించడం అలవాటు చేసుకుంది. అంతేకాకుండా ఆస్పత్రి అధికారుల అనుమతితో ఎంఎన్‌జె కేన్సర్ ఆస్పత్రిలో, పలు ప్రాంతాలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది. చిన్న వయసులోనే సమాజానికి తన వంతు కృషి చేస్తున్నందుకు ఈ కార్యక్రమం ద్వారా ఆకర్షని ప్రధాని మోడీ అభినందించారు. 'ఆకర్షణ సతీశ్ చదవడం, కొత్త విషయాలను నేర్చుకోవడంతో ఉన్న ఆనందాన్ని హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు విస్తరిస్తోంది. ఈ బాలిక కృషికి నా అభినందనలు. ఆకర్షణను చూసి గర్విస్తున్నాను' అని అన్నారు. చిన్నారి ప్రయత్నానికి మెచ్చిన రాష్ట్రపతి ముర్ము నుంచి కూడా గతంలోనూ ఆ బాలికకు ప్రశంసలు లభించాయి.

# నాలుగు రాష్ట్రాల్లో గెలుపు కాంగ్రెస్‌దే

≫ అన్నారు. ఈ అంశాలపై బిజెపి ఎటువంటి పట్టింపు లేకుండా ఉన్నదని ఆయన తెగేసి చెప్పారు. ఇదిలా ఉండగా ఈ సమస్యలన్నీ పక్కనపెట్టి 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అనే అంశాన్ని లేవనెత్తడం వెనుక బిజెపి ఉద్దేశాలు తాము గ్రహించగలమని అన్నారు. వ్యాపారవేత్తల నుంచి ఎలాంటి మద్దతు లేకుండా తమపై (కాంగ్రెస్ పార్టీ) ఆర్థిక దాడులు జరిపించారని ఆరోపించారు. 'ఇవాళ దేశంలోని ఏ వ్యాపారవేత్తనైనా అడగండి.. ఒక విపక్ష పార్టీకి మద్దతు చేస్తే వారికి ఏం జరిగిందో తెలుసుకోండి. మాపై ఆర్థిక దాడులు జరిగాయి. మీడియా దాడులు జరిగాయి. మేము ఇప్పుడు ఒక రాజకీయ పార్టీగా పోరాటం చేయడం లేదు. దేశం కోసం, ఐడియా ఆఫ్ ఇండియా కోసం పోరాడుతున్నామన్నారు.

# సప్తగిరుల్లో నేడు కన్నులపండువగా శ్రీవారి రథోత్సవం

**తిరుమల, సెప్టెంబరు 24 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండల్లో జరుగుతున్న స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగింపుఘట్టానికి చేరుకున్నాయి. పవిత్రమైన తొమ్మిదిరోజుల ఉత్సవాలలో ఎనిమిదివరోజు నేడు ఉదయం రథోత్సవం జరుగుతుంది. ఉదయం బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రధానమైన మరోఘట్టం రథోత్సవం కావడంతో ఉభయదేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్టింపజేస్తారు. ఆలయమాడవీధులలో భక్తులే గుర్రాలుగా రథాన్ని లాగి భక్తిపారవశ్యులవుతారు. శ్రీవారికి ఆలయం వద్దనుంచి ఆలయ తిరుమాఢవీధుల్లో భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పిస్తారు. గోవిందనామ సంకీర్తనలు, పలు రకాల భజనల నినాదాలు తిరుమలగిరులను మిన్నుముట్టుతాయి. శ్రీవారు గరుడధ్వజుడై నాలుగు గుర్రాలు పూన్చిన రథంపై విహరిస్తాడు. రథోత్సవం సందర్భంగా టిటిడి అనేక జాగ్రత్తలు తీసుకుంది. రథానికి తాళ్లుకట్టి వీధులలో భక్తులు, టిటిడి అధికారులు అందరూ సేవకులుగా ముందుకులాగి గోవిందుని సేవలో తరిస్తారు.

## వారం - వర్జ్యం

**25-9-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
ఏకాదశి రా.2.51; ఉత్తరాషాఢ ఉ.11.54
వర్జ్యం: మ.3.32-4.59
దుర్ముహూర్తం: మ.12.23-1.11
మరల మ.2.47-3.36
శుభ సమయం: ఉ.6.00-6.40
రాహుకాలం: ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** కార్యాలయంలో అనుకూలం. స్వల్ప ధన లాభ సూచన. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**వృషభం:** నిదానమే ప్రధానమన్న విధంగా వ్యవహరిస్తారు. బ్యాంక్ లావాదేవీలు లాభిస్తాయి.

**మిథునం:** ఆర్థికంగా బాగుంటుంది. బ్యాంక్ లావాదేవీలు లాభిస్తాయి. విభేదాలు సద్దుమణుగుతాయి.

**కర్కాటకం:** లీజులు, కాంట్రాక్టులు లాభిస్తాయి. ఆధ్యాత్మిక చింతన కలిగి వుంటారు. ఖర్చులు అధికం.

**సింహం:** ఆరోగ్యం నలతగా ఉంటుంది. ప్రభుత్వ సంబంధమైన పనులు సానుకూల పడతాయి.

**కన్య:** కష్టించే తత్వం అలవరచుకుంటారు. ఇతరులకు మీ వంతు సహాయం అందిస్తారు.

**తుల:** వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. పనులు సానుకూల పడతాయి. స్వల్ప ధన లాభం.

**వృశ్చికం:** దీర్ఘాలోచనలు సాగిస్తారు. పరపతి కలిగిన వారితో పరిచయం. వాహనం కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** వృత్తి, ఉద్యోగాల్లో సానుకూలం. సందర్భోచితమైన ప్రసంగాలు చేస్తారు.

**మకరం:** సమస్యలు పరిష్కరించుకుంటారు. ఓర్పు, నేర్పులతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** కొత్తదనం కోరుకుంటారు. గోప్యంగా వ్యవహరిస్తారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు.

**మీనం:** కచ్చితమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఇతరులకు సంబంధించిన వస్తువులు, పత్రాలు దగ్గర వుంచుకోకండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రబాబుకు మీ మద్దతు చూసి గర్వపడుతున్నా


రాజమహేంద్రవరంలో నారా బ్రాహ్మణిని కలిసిన హైదరాబాద్ ఐటిఉద్యోగులు

## రాజమహేంద్రవరానికి తరలివచ్చిన హైదరాబాద్ ఐటి ఉద్యోగులతో నారా బ్రాహ్మణి

## పోలీసులు వాహనదారుల ఫోన్ చాటింగ్‌లు చెక్‌చేయటం షాక్‌కు గురిచేసింది

## ఎపిలో పోలీసులు ఆంక్షలు, బెదిరింపులతో ఇబ్బందులు పెట్టారు: హైదరాబాద్ ఐటి ఉద్యోగులు వెల్లడి

**అమరావతి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌లో వివిధ కంపెనీల్లోపనిచేస్తున్న ఐటి రంగ ఉద్యోగులు ఆదివారం రాజమండ్రికి వచ్చిన నారా బ్రాహ్మణిని కలిసి చంద్రబాబు అరెస్టు పూర్తిగా అక్రమమని, ఒక విజనరీ లీడర్‌ను జైలులో పెట్టటం చాలా బాధ కల్గిస్తోందని అన్నారు. హైదరాబాద్ ఐటి రంగ ఉన్నతికి ఎంతోకృషి చేసి లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిన చంద్రబాబు నాయుడు అరెస్టు కక్షపూరిత చర్యఅని ఐటి ఉద్యోగులు అన్నారు. చంద్రబాబు అరెస్టును ఏ ఒక్కరు కూడ జీర్ణించుకోలేకపోతున్నారని, తెలుగుజాతి కోసం, యువత కోసం నిత్యం శ్రమించిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు.. హైదరాబాద్‌లో పనిచేస్తున్న తాము రాజమహేంద్రవరం వస్తుంటే ఎపి పోలీసులు అనేక ఆంక్షలు పెట్టి ఇబ్బందులుపెట్టారని అన్నారు. సొంత రాష్ట్రానికి వస్తుంటే అడ్డంకులు, కేసులు పెడతాం అనే బెదిరింపులు ఏంటో అర్థం కావటం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు.. తమ ఫోన్లు కూడ పోలీసులు తీసుకున్నారని, వాట్సాప్ చాటింగ్ కూడ చెక్ చేశారని హైదరాబాద్ నుంచి వచ్చిన ఆ ఉద్యోగులు తెలిపారు.. ఇక్కడ హోటల్ రూంలోదిగితే పోలీసులు వచ్చి తమను రూంలోపెట్టి తాళాలు వేశారని, అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందోకూడా అర్థం కావటం లేదని అన్నారు. సైబరాబాద్ నిర్మాణంలోచంద్రబాబు చేసిన కృషిని ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు.. 25 ఏళ్ల క్రితం రాళ్లు, రప్పలతో ఉన్న ప్రాంతం నేడు ఈస్థాయిలో అభివృద్ధిచెంది లక్షల మందికి ఉపాధి నిచ్చే కేంద్రంగా మారటం వెనుక ఉన్న చంద్రబాబు కృషిని ఎవరూ చెరిపివేయలేరని ఉద్యోగులు నారా బ్రాహ్మణితో చెప్పారు.

ఈసందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ, తమకు మద్దతు తెలిపేందుకు హైదరాబాద్ నుంచి వస్తున్న ఐటి ఉద్యోగులపై ఆంక్షలు , బెదిరింపులు దారుణం అన్నారు..వారి చాట్‌లు పరిశీలించటం షాక్‌కు గురిచేసిందన్నారు. పోలీసుల చర్య వ్యక్తిగత గోపత్య హక్కును హరించటమే అన్నారు.. సామాన్య ప్రజల ఫోన్‌లు చెక్ చేసే హక్కు పోలీసులుకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.. అసలు ఏ కారణంతో, హక్కుతోఉద్యోగుల రాకపై ఆంక్షలు పెట్టారో చెప్పాలన్నారు. మీకు తెలిసి రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఎపుడైనా ఉందా? అని బ్రాహ్మణి అన్నారు. చంద్రబాబుకు సంఘీభావం తెలిపేందుకు అనేక వ్యయప్రయాసలు ఓర్చి , ప్రభుత్వ నిర్బంధాలను దాటుకుని వచ్చిన ఉద్యోగులను చూసి తాను గర్వపడుతున్నానని అన్నారు. వారికి ధన్యవాదాలు తెలిపారు.

చంద్రబాబునాయుడు ఈ కష్ట సమయాన్ని అధిగమిస్తారని, సంక్షోభాలను అవకాశంగా మార్చుకునే శక్తివంతమైన నాయకుడు ఆయన అని అన్నారు. యువత అంతా తమ ఓటు చెక్‌చేసుకోవాలని, రానున్న రోజుల్లో ఓటు హక్కుతో ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా ఓటు నమోదు చేసుకోవటంతోపాటు, అక్రమంగా ఎవరూ తమ ఓట్లు తొలగించకుండా ప్రజలను చైతన్యపరిచే బాధ్యత తీసుకోవాలని తనను కలిసిన ఉద్యోగులను బ్రాహ్మణి కోరారు.



## చంద్రబాబును అరెస్టు చేసి జగన్ భయపడటం సిగ్గుచేటు

### రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభంజనాన్ని అడ్డుకోవటం ఆయన తాత వల్ల కూడా కాదు: అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతనిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబును అరెస్టుచేసి జగన్‌రెడ్డి భయపడటం సిగ్గుచేటని, చంద్రబాబుకు దేశ వ్యాప్తంగా వస్తున్న మద్దతు చూసి జగన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలైందని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజల ఆదరణ భయంతోనే ఐటి ఉద్యోగుల కార్ల ర్యాలీని అడ్డుకున్నారని విమర్శించారు.. రాజకీయాల్లో జగన్‌లాంటి పిరికిపందను ఇంతవరకు చూడలేదని అన్నారు.

కార్ల ర్యాలీని అడ్డుకోవటానికి పోలీసులతో సామాన్య ప్రజల్ని ఇబ్బందులు పెడతారా? రాక్షసులకు రాక్షసత్వం నేర్పిందికూడా జగనే అన్నవిధంగా పాలన సాగిస్తు న్నారన్నారు.. అసూయతో రగలిపోయే వారు ఏమీ చేయలేరని, ఇపుడు అధికారబలంతో ర్యాలీని అడ్డుకో వచ్చునేమోకానీ, వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభంజనాన్ని అడ్డుకోవటం జగన్ తాతవల్లకూడా కాదన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జగన్ కుట్రలు పన్నుతున్నారు -పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబరు 24 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో సిఎం జగన్‌రెడ్డి కొత్త రాజ్యాంగం రాస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు రాయదుర్గంలో చేపట్టిన ఆమరణ దీక్షను పోలీసులు భగ్నం చేసిన సంఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. ఆదివారం మాజీ మంత్రి పరిటాల సునీత రాయదుర్గం వెళ్లి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులును పరామర్శించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కాలవ శ్రీనివాసులు ఆరోగ్యంగా వున్నారని చెప్పినప్పటికి బలవంతంగా ఆయన దీక్షను భగ్నం చేయడం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్‌పై రోడ్డెక్కితే పోలీసులు అరెస్టులు చేస్తారు..ఇప్పుడు శాంతియుతంగా ఆమరణ దీక్షలు చేస్తుంటే కూడా అడ్డుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జగన్ కుట్రలు పన్ని ఇలా అక్రమంగా అరెస్టులు చేయించారని ఆరోపించారు. దీనిపై కేవలం ఒక్క ఏపిలోనే కాకుండా ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడున్నా అక్కడంతా నిరసనలు తెలియచేస్తున్నారన్నారు.

# 'ఉండవల్లి' అవినీతిని బయటపెడతాం

## నీతిమంతుడని నిరూపించుకోగలరా?: బుద్ధా వెంకన్న



**అమరావతి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ అవినీతిని బయటపెడతానని, ఆయన నీతిమంతుడని నిరూపించుకోగలరా? అంటూ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న సవాల్ విసిరారు.. ఉండవల్లిని చూసిఊసరవెల్లికూడ సిగ్గుపడుతోందని ఆయన ఎద్దేవా చేశారు.. ఆదివారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతోమాట్లాడారు. తమ పార్టీ అధినేత చంద్రబాబుపై సిబీఐ విచారణ, చేయాలని వైకాపా నాయకులు పిల్ వేయటం కక్షసాధింపు చర్యల్లోభాగమే అని అన్నారు. చంద్రబాబుకు స్కిల్‌డెవలప్‌మెంట్ అవినీతిలో ఎటువంటి సంబంధం లేదన్నారు.. కంపెనీలతో ఎటువంటి డీల్ జరగలేదన్నారు. అలాంటపుడు పిల్ వేయటంలో అర్థం లేదన్నారు. లక్షలాది మందికి ఉపాధికల్పిస్తున్న చంద్రబాబుపై బ్లాక్ మెయిల్ రాజకీయాలు మొదలుపెట్టారన్నారు. రాజమండ్రి మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ ఆస్తులన్నీ హైదరబాద్‌లో ఉంటాయని, రాజమండ్రిలో ఏమీ ఉండవని అన్నారు., సామాన్యుడిలా నాటకాలు ఆడుతుంటారన్నారు. రామోజీరావును ఇబ్బంది పెట్టిన వ్యక్తుల్లో ఉండవల్లి ఒకరని అన్నారు. ఉండవల్లిని చూసి ఊసరవెల్లి కూడ సిగ్గుపడు తోందనిఅన్నారు. ఉండవల్లికి తాడేపల్లి ప్యాలెస్ నుంచి ముడుపులు ముట్టాయనేది అక్షరాల నిజం అని అన్నారు.. మచ్చలేని చంద్రబాబుపై రాజకీయ కక్ష ఎందుకో ఉండవల్లికి అని ప్రశ్నించారు. ఆయన ప్రచారం పిచ్చిఎక్కువ అని అన్నారు.. ఆయన అబద్ధాలను కట్టిపెట్టాలని అన్నారు. బాలకృష్ణ మీసం మీద చేయివేస్తే మీకొచ్చిన నష్టమేంటని ప్రశ్నించారు.. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తుండటంతో వైఎస్సార్సీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు.

రోజా , జోగిరమేష్, కాకాని గోవర్ధన్, గుడివాడ అమర్నాద్‌లకు వారిశాఖలపై ఏమాత్రం పరిజ్ఞానం లేదన్నారు. చంద్రబాబు కుటుంబం నిప్పులాంటిదని, నిప్పుకు ఏనాడూ తుప్పుపట్టదని అన్నారు. ఉండవల్లి జాతకం అంతా బయటపెడతామని, ..దోచుకోలేదని చర్చకు రాగలవా? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదని,టిడిపి అధికారంలోకి రాగానేఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే ఉండదనివెంకన్న పేర్కొన్నారు.

# శ్రీకాళహస్తిలో నెల తరువాత జనం తాకిడి


సన్నిధివీధిలో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనాలు

## రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు, ట్రాఫిక్ చిత్తడిలో సతమతం

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** 'నెల రోజులుగా జనం లేక వెల వెల బోయిన శివయ్య సన్నిధి రెండు రోజులుగా జనంతో కళ కళ లాడుతుంది. ఆదివారం రాహుకేతుదోష నివారణ పూజలు ఓ మోస్తరుగా జరిగాయి. సోమవారం నుంచి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఆడినెల సందర్భంగా తమిళనాడు వాసులు ఆలయానికి రాలేదు. దాంతో ఆలయం వెల వెల బోయింది. వారం రోజులుగా రాహుకేతుదోష నివారణ పూజలు 1500 దాట లేదు. ఆదివారం భక్తులు కదలి వచ్చారు. ముఖ్యంగా సన్నిధివీధిలోని నాల్గవ గేటు వద్ద పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఆదివారం 3806 పూజలు జరగటం గమనించదగ్గ విషయం.సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారు. రెండు రోజులుగా ఆలయం భక్తులతో కిట కిట లాడుతుంది.వచ్చిన భక్తుల దర్శనాలకు అవకాశం కల్పిస్తూ అడ్డదారి దర్శనాలతో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ వికె సాగర్‌బాబులు పర్యవేక్షించారు. దాంతో కొంత కట్టడి ఏర్పడింది.అధికారిక సమాచారం మేరకు ఆదివారం సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు రికార్డు.శివరాత్రిని మరపించాయి.ఏ గేటు నుంచి చూసినా భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనాలకు పూజలకు బారులు తీరారు.

**రికార్డు స్థాయిలో పూజలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది.ఈనేపథ్యంలో శనివారం ఆలయంలో రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారిసంఖ్య 2339 ఉంది, కాగా రూ.750ల టిక్కెట్లుకొనుగోలు చేసి పూజలుచేసుకున్న వారి సంఖ్య 1037 రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి సంఖ్య 219, రూ.2500 టిక్కెట్లతోపూజలు చేసుకున్నవార 712, రూ.5000ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు 39 మంది పూజలు చేయించుకున్నారు. కాగా అభిషేకాలు కూడా గణనీయంగా జరిగినట్లు అధికారులుప్రకటించారు. అభిషేకాలు 74 జరుగగా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 18 ఇక శనీశ్వరాభిషేకాలు 10 జరిగాయి.ప్రసాదాలు సుమారు 20వేలు అమ్మకాలు జరిగాయి.

**సన్నిధివీధిలో గందరగోళం:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల పరిస్థితి సన్నిధివీధిలో గందరగోళంగా మారుతుంది. వాస్తు రీత్యా ఈ ఆలయం అప్రదిక్షణ క్షేత్రం. కాబట్టి శాస్త్ర ప్రకారం బిక్షాల గాలిగోపురం నుంచి భక్తులు ప్రవేశించాలి. అయితే కొందరు అధికారుల తీరుతో దర్శనాలను నాల్గవగేటు నుంచి వస్తున్నారు. విఐపిలుకూడా ఇదే దారిలో వస్తున్నారు. దాంతో నాల్గవ గేటు వద్ద పరిస్తితి ఆగమ్యగోచరంగా మారుతుంది. ఇక్కడ ఓ వైపు బస్సులు, మరో వైపు విఐపిల వాహనాలతో కిట కిట లాడుతున్నాయి.

# గ్యారేజీలో టిటిడి విద్యుత్ ధర్మరథం బస్సు చోరీ

## ఆలస్యంగా గుర్తించి నాయుడుపేటలో పట్టుకున్న పోలీసులు



**తిరుమల,సెప్టెంబరు 24 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై అత్యంత భద్రత నడుమ జరుగుతున్న దేవుని బ్రహ్మోత్సవాల వేళ ఆదివారం తెల్లవారుజామున భక్తులను ఉచితంగా తరలించే విద్యుత్ ధర్మరథం (విద్యుత్ బస్సు)చోరీకి గురైంది. నిరంతరం టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, నిఘాలో ఉండే తిరుమలలోని టిటిడి రవాణావిభాగం గ్యారేజీ ప్రాంతం, జిఎన్‌సి టోల్‌గేట్ ప్రాంతంలో దొంగలు తెలివిగా చాకచక్యంగా ధర్మరథాన్ని తీసుకెళ్లారంటే కొండపై భద్రత వైఫల్యం ఏ పాటిదో మరోలా చెప్పవలసిన అవసరం లేదనేది భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. టోల్‌గేట్ సమీపంలోని టిటిడి గ్యారేజీ వద్ద అర్ధరాత్రి తరువాత విద్యుత్‌తో నడిచే ఉచిత బస్సులు (ధర్మరథాలు) ఉంచుతారు. ఇక్కడే వాటికి ఛార్జింగ్ పాయింట్లు ఉన్నాయి. 10బస్సులు కొండపై నడుస్తున్నాయి. వీటిలో ఒక బస్సును దొంగలు సులభంగా తీసుకెళ్లిపోవడం, టోల్‌గేట్‌లో సిబ్బంది నిద్రమత్తులో ఉండటం చేతివాటంగా మారింది. ఉదయం 6గంటల సమయంలో గ్యారేజీ సిబ్బంది గమనించి మరో ధర్మరథం బస్సు లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన తిరుమల పోలీసులు సమాచారాన్ని తిరుపతి, నెల్లూరు, చిత్తూరు,కడప జిల్లాల పోలీసులకు తెలియజేశారు. ఈ బస్సుకు జిపిఎస్ వ్యవస్థ ఉండటంతో దొంగలు బస్సును గూడూరువైపు తీసుకెళ్లినట్లు గుర్తించారు.వెంటనే గూడూరు,నాయుడుపేట పోలీసులను అప్రమత్తం చేయడంతో రోడ్డుపైకి పోలీసులు చేరేలోపు దొంగలు నాయుడుపేట సమీపంలో ధర్మరథాన్ని వదలిపరారయ్యారు. పోలీసులు బస్సును స్వాధీనం చేసుకున్నారు.కాగా ఈ బస్సుకు విద్యుత్‌ఛార్జింగ్ లేకపోవడంతో దొంగలు అక్కడే వదలిపెట్టి పరారయ్యారు.

కాగా నిత్యం భద్రత వలయంలో ఉండే తిరుమలలో ఏకంగా టిటిడి బస్సునే దొంగలు చోరీచేశారంటే ఇక భక్తులకు భద్రత ఎలాకల్పిస్తారనేది ఇప్పుడు అందరిలోనూ విస్మయం కలిగించేవిషయం. ఇప్పటికే తిరుమలలో భద్రతా వైఫల్యాలపై ఉన్నతాధికారులు కూడా చేతులు దులుపేసు కుంటున్నారు. అంతా సవ్యంగా జరిగితే మావైపు కఠోర శ్రమ,నిరంతరం పర్యవేక్షణ ఉందని, ఇలా ఏదో ఒకటి వైఫల్యాలు జరిగితే సర్దుబాటు ధోరణితో వెళ్లిపోతున్నారనే విమర్శలు, ఆరోపణలు మాత్రం ఖాతరుచేయడం లేదు. మొత్తంమీద బ్రహ్మోత్సవాల వేళ విద్యుత్ బస్సు చోరీ వెనుక రవాణా సిబ్బంది,ఔట్‌సోర్సింగ్ సిబ్బంది హస్తం ఉందా?అనే కోణంలోనూ విచారణ చేపట్టాల్సి ఉందని భక్తులు కోరుతున్నారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## 'రామకృష్ణ గోవిందుడు'గా సూర్యప్రభపై దర్శనం

**తిరుమల, సెప్టెంబరు 24 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు మలయప్ప స్వామి సూర్యమండల మధ్యస్తుడై హిరణ్మయస్వరూపుడిగా రామకృష్ణగోవింద అలంకారంలో భక్తులను కటాక్షించారు. శ్రీనివాసుడి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు ఆదివారంఉదయం సప్తగిరీశుడు సూర్యప్రభా మధ్యస్తుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. ఉదయం సప్తఅశ్వవాహనంతో రూపొందించిన సూర్యప్రభను వాహనంగా చేసుకుని శీమలయప్పస్వామి వాహన మండపం వద్ద నుండి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణ చేశారు.

స్వామివారి వాహనముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, బోర్డు సభ్యులు సీతారెడ్డి, అశ్వర్ధనాయక్,సుబ్బరాజు, శేషుబాబు, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు,సివిఎస్ఒ నరసింహకిశోర్ పాల్గొన్నారు.



## శోభాయమానంగా స్నపన తిరుమంజనం

**తిరుమల,సెప్టెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల దేవుడు ఉత్సవమూర్తులు రంగురంగుల గాజులు,అఫ్రికాట్ ఫలాలు, వట్టివేరు, కురువేరు, రోజామాలలతో శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్ప స్వామి స్నపనతిరుమంజనంలో శోభాయమానంగా మెరిశారు. సప్తగిరుల్లో వేడుకగా జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు ఆదివారం మధ్యాహ్నం 1గంట నుండి 3గంటలవరకు రంగనాయకుల మండపంలో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి విశేష స్నపనతిరుమంజన వేదపండితుల వేదమంత్రోచ్చరణలతో జరిపించారు. పాలు, పెరుగు, పవిత్రజలం, చందనం, కొబ్బరి జలం, తేనె,సుగంధద్రవ్యాలతో అభిషేకం చేశారు. ధూపదీపకర్పూర హారతులిచ్చారు. ఈ మండపాన్ని పలురకాల విదేశీ పండ్లు, సువాసనల పుష్పాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఉద్యానవనవిభాగం ఉపసంచాలకుడు శ్రీనివాసులు, దాతలు తమిళనాడులోని తిరుపూర్‌కు చెందిన రాజేందర్ ఈ మాలలను విరాళంగా ఇవ్వగా, హైదరాబాద్‌కు చెందిన శ్రీహరి, శ్రీధర్, శ్రీనివాస్ విరళాలతో రంగనాయకుల మండపాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.

## చంద్రప్రభపై శ్రీకృష్ణుడి అలంకారంలో మలయప్ప


**తిరుమల,సెప్టెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** తనను శరణుజొచ్చిన వారిని కటాక్షించి కోరిన కోర్కెలు తీర్చే చల్లనిదేవుడుగా...ఆపదమొక్కులవాడుగా కీర్తింపబడుతున్న తిరుమల శ్రీనివాసుడు సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి చంద్రప్రభవాహనంపై దర్శనమిచ్చాడు. శ్రీవారికి సూర్యచంద్రులు రెండునేత్రాలు. ఉదయం సూర్యప్రభలో ఊరేగిన శ్రీనివాసుడు రాత్రి నిశాకరుడైన చంద్రప్రభతోకూడిన వాహనంపై విహరించాడు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## రేపే శ్రీనివాసుడి 'చక్రస్నాన మహోత్సవం'



**తిరుమల, సెప్టెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామివారికి వేడుకగా జరుగుతున్న తొమ్మిదిరోజుల సాలకట్ల బ్రహ్మోత్సవాలు మంగళవారం(రేపు)ఉదయంతో ముగింపునకుచేరుకుంటున్నాయి. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా నేటి రాత్రి అశ్వవాహనంకాగా ,చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. రేపు ఉదయం 6-9గంటల మధ్య చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనే ఉన్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని ఉన్నటువంటిపుష్కరిణిలో జరుగుతుంది. యజ్ఞాంతంలో ఆచరింపబడే అపభృధస్నానమే చక్రస్నానమహోత్సవం. తొమ్మిదిరోజులు ఒక యజ్ఞంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం ముందు శ్రీమలయప్పస్వామివారికి ఉభయదేవేరులకు తిరుమంజనం నిర్వహిస్తారు. చక్రస్నానసమయంలో భక్తులు,అర్చకులు, అధికారులు అందరూ పుణ్యస్నానా లాచరిస్తారు. ఇందుకోసం ఇప్పటికే టిటిడి అధికారులు,పోలీసు యంత్రాంగం పుష్కరిణి వద్ద గట్టి ఏర్పాట్లుచేసింది.

## భక్తితో బంగారుగొడుగు ఊరేగింపు



**తిరుమల,సెప్టెంబరు 24 ప్రభాతవార్త పతినిధి:** ఏడుకొండలవాడికి జరుగుతున్న ఏడాది బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు (నేటి)ఉదయం జరిగే రథోత్సవానికి పైన బంగారుగొడుగు అలంకరించడం సాంప్రదాయం. ఈగొడుగును కల్యాణకట్ట మిరాశీదారులు అందజేస్తారు. ఆదివారం ఈ గొడుగు ఊరేగింపు కల్యాణకట్ట వద్ద నుండి సాంప్రదాయంగా చేపట్టారు. మిరాశీదారులు పంతులుగారి రామనాథమ్ ఆద్వర్యంలో శాస్త్రోక్తంగా ఊరేగింపునకు ముందు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యుడు యానాదయ్య, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, కల్యాణకట్ట డిప్యూటీ ఇఒ శెల్వం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బంగారుగొడుగును ఆలయంలోనికి చేర్చారు.గత 39సంవత్సరాలుగా రామనాథన్ కల్యాణకట్టనుండి బంగారుగొడుగు మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లడం పూర్వజన్మ సుకృతమని భావిస్తున్నారు.

ఒక శత్రువును గమనిస్తున్నట్లుగానే మిత్రుణ్ణి కూడా గమనిస్తుండాలి.

-లియోన్ ట్రాట్స్కీ

# సంస్కరణలపై టీచర్ల నిరసనగళం!


విద్యారంగంలో నేపాల్ ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలపై ఉపాధ్యాయులు కన్నెర్రచేసారు. నేపాల్లో ప్రస్తుత ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు సుతరాము ఉపాధ్యాయులకు నచ్చడంలేదు. పైగా ఇది తమ ఉద్యోగభద్రతకు ముప్పు తెచ్చేదిగా ఉందని, అలాగే స్థానిక ప్రభుత్వాలకుస్కూళ్లపై నియంత్రణ, పర్యవేక్షణ అప్పగిస్తే తమకు ఇక భద్రత కరవవుతుందని వారు నిరసన వ్యక్తంచేస్తున్నారు. నేపాల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ వారంలో ప్రారంభమైన ఈ సమ్మె నిరవధికంగానే కొనసాగించాలని నిర్ణయించారు. ఈ సమ్మెకారణంగా సుమారు 70 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతోంది. ప్రభుత్వం ఉపాధ్యాయులతో చర్చలు ప్రారంభించినా కొలిక్కిరాలేదు. అసంపూర్తిగానే చర్చలు ముగిసాయి. తాత్కాలికప్రధానమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వానికి సమాచారం లేకుండా వారి డిమాండ్లు పరిష్కరించాలంటూ సమ్మెకు దిగడం చట్టబద్ధం కాదని, మేధావులైన ఉపాధ్యాయులు పునరాలోచన చేసుకోవాలని విజ్ఞప్తిచేసినా ఉపాధ్యాయులు మాత్రం తమ నిరసనధోరణిలోనే వెళతున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 1.10 లక్షలమంది ఉపాధ్యాయులు సమ్మెకు దిగడంతో పాఠశాలలన్నీ మూతపడ్డాయి. నిరసనకారులు రాజధాని ఖాట్మండులోని పార్లమెంటు భవనంవైపు ర్యాలీ తీస్తుండటంతో సాయుధ పోసులు వారిపని వారుచేయడం ప్రారంభించారు. విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోందని తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం అన్వేషించి సమ్మెను విరమింపచేయాలని తల్లితండ్రులు కోరుతున్నారు. మా భవిష్యత్తుతో ఆటలాడుకోమని ఉపాధ్యాయులకు హక్కు ఎవరిచ్చారు? మా కుమార్తె చదువుకోసం ఈ సమ్మెకారణంగా రోజులకొద్దీ సెలవులుపెట్టి విద్యాంశాలను పర్యవేక్షించుకోవాల్సి వస్తోందని అటు తల్లితండ్రులు వాపోతున్నారు. ఉపాధ్యాయులు వారి హక్కులకోసం పోరాటం చేయడంలో తప్పులేదని, అయితే విద్యార్థుల భవిష్యత్తుకు నష్టంకలిగించే చర్యలకు దిగాలనే హక్కులు వారికెక్కడివని తల్లితండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయుల సమ్మెపై ప్రభుత్వం కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తోందని, కీలకమైన విద్యారంగంలో ఈ అస్థిరత, అనిశ్చితికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని విద్యార్థుల తల్లితండ్రులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. వాస్తవానికి నేపాల్లో ఉపాధ్యాయులు దేశ ప్రజాస్వామ్యం కోసం జరిగిన పోరాటంలో కీలకంగా భాగస్వాములయ్యారు. దేశానికి 1959లో జరిగిన మొట్టమొదటి పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ పార్టీలుకూడా ఉపాధ్యాయులను కార్యకర్తలుగా నియమించుకున్నాయి. భారీ సంఖ్యలో వీరిని తమతమ పార్టీల్లోచేర్చుకుని ఎన్నికల్లో లబ్ధిపొందాయి. అయితే కొందరు బోధనారంగ నిపుణులు మాత్రం రాజకీయాల్లో ఉపాధ్యాయుల ప్రమేయం, భాగస్వామ్యం ఎంతమాత్రం విద్యావ్యవస్థకు మంచిది కాదని, విద్యారంగంలో నాణ్యతాప్రమాణాలు దెబ్బతింటాయని పార్టీ రాజకీయాలు విద్యాసంస్థల్లో ఉండకూడదని వాదిస్తున్నారు. ప్రస్తుతం నేపాల్ ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎలాంటి రాజకీయ పార్టీల అనుబంధంగా ఉండకూడదని కఠిననిబంధనలు జారీచేసింది. ఉపాధ్యాయులు మాత్రం ఈఅంశాన్ని పైకి లేవనెత్తకుండా స్థానిక సంస్థలు ఉపాధ్యాయుల నియామకం, బదలీలు, క్రమశిక్షణా చర్యలకు అధికారాలు దఖలుపరచడంపైనే గళమెత్తుతున్నారు. ఉపాధ్యాయులు ఫెడరల్ప్రభుత్వంనుంచి మినహాయింపు ఉన్నవారని అంటున్నారు. 2015లోనే రాజ్యాంగపరంగా ఈమార్పులుచేసారు. కొన్ని ప్రభుత్వసంస్థలు అంటే విద్యాసంస్థలు, ఆసుపత్రులను స్థానిక అధికారయంత్రాంగానికి బదలాయించారు. దీనితో అధికారాలు ఒక్కచోటే కేంద్రీకృతం కావడం జరగదని, స్థానిక యంత్రాంగాలకుసైతం ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రభుత్వం వాదిస్తోంది. ఎనిమిదేళ్లనుంచి కొన్ని ఉపాధ్యాయ సంఘాలు స్థానిక అధికారులు విద్యాసంస్థలను పర్యవేక్షించేందుకు అవసరమైన వనరులు లేకుండా ఉన్నారని, వారికి వనరుల కొరతకారణంగా విద్యావ్యవస్థలో నాణ్యతాప్రమాణాలు దెబ్బతింటున్నట్లు ప్రభుత్వానికి ఆరోపణలుచేసారు. అయితే అత్యధికశాతం నేపాలీలు ఈ బిల్లుకు మద్దతు పలుకుతున్నారు. దీనివల్ల ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు వీలవుతుందని చెపుతున్నారు. సమ్మెకు దిగిన ఉపాధ్యాయుల డిమాండ్లుకూడా కఠినతరంగానే ఉన్నాయి. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులను ప్రాదేశిక ప్రభుత్వస్థాయిలో ఉండాలని, స్థానిక మున్సిపాలిటీల పరిధిలో ఉండకూడదని చెపుతున్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయులకు అధిక వేతనాలివ్వాలని, ఉపాధ్యాయ నియామకాలు పూర్తిస్థాయిలో జరిగేంతవరకూ కాంట్రాక్టు బేసిస్పేరిట తాత్కాలిక నియామకాలు ఉండకూడదని వాదిస్తున్నారు. గతంలోనే ఈ డిమాండ్లను ప్రభుత్వానికి నివేదించినా ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని, విధిలేని పరిస్థితుల్లోనే సమ్మెకు దిగుతున్నట్లు ఉపాధ్యాయులు చెపుతున్నారు. తాత్కాలిక ప్రధాని పూర్ణ బహదూర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా సమ్మెకు దిగడం మంచి పద్ధతి కాదని, వారి డిమాండ్లు ముందు ప్రభుత్వానికి నివేదించాలని స్పష్టంచేసారు. ఉపాధ్యాయుల్లో నైతికస్థైర్యం దెబ్బతీసే చర్యలకు ప్రభుత్వం ఎప్పుడూ వ్యతిరేకమేనని, అయితే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలోపెట్టుకుని ఉపాధ్యాయులు నిరవధిక సమ్మెపై పునరాలోచన చేయాలని కోరారు. మొత్తంగా ఎటుచూసినా ఇపుడు నేపాల్లో విద్యాసంస్థలు మూసివేత దిశగా వెళుతున్నాయి. సమ్మెకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించని పక్షంలో విద్యార్థుల విలువైన విద్యాసంవత్సరం నష్టపోయే ప్రమాదం లేకపోలేదు. పాలకులు ఆదిశగా ఆలోచించి చర్యలు తీసుకోకుంటే అందుకు మూల్యం విద్యార్థులు చెల్లించాల్సి ఉంటుందని పెద్దలు గమనించుకోవాలి.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

మన అదృష్ట, దురదృష్టాలకు తరచూ కారణమయ్యేది మన మాటలే.



సర్.డబ్ల్యు.ర్యాలీ

## ప్రజావాక్కు



### గట్టి ప్రతిపక్షం అవసరం

ప్రతిపక్ష ఇండియా కూటమిఇటీవలి ముంబై భేటీతో మరికొంత స్పష్టతవచ్చింది. ఈభేటీతో ప్రతిపక్షాల ఐక్యతా ఉమ్మడి స్వరం పెరగడంతోపాటు కొత్త నినాదానికి జీవం పోసింది. బిజెపికి వ్యతిరేకంగా వచ్చే లోక్సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు ప్రతిపక్షాలు నిర్ణయించడం ఒక ముందడుగు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. ప్రతిపక్షాలు ఐక్యం కాలేవన్న బిజెపి అంచనాలు తలకిందులయ్యాయని ఈభేటీతో ఘంటాపథంగా చెప్పవచ్చు. ఈ భేటీ తర్వాత మరి రెండు పార్టీలు ఈ కూటమిలో చేరడంతో కూటమిలో పార్టీల సంఖ్య 39కి పెరిగింది. ఈసారి కలిసి సాగకపోతే మరిన్ని బాధలు అనుభవించాల్సి వస్తుందన్న భయాందోళనలు అన్ని పార్టీల్లో కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే లోక్సభ ఎన్నికల్లో అధికార కూటమికి గట్టి పోటీ ఎదురవక తప్పదనిపిస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అందరు అవినీతిపరులే

ఇప్పటివరకు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న నాయకులు చాలామంది ఉన్నారు. వీరిలో కొంతమంది అరెస్టు కూడా అయ్యారు. కేంద్ర మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, జగన్ ఈ మధ్య చంద్రబాబునాయుడు. ఇక తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్పై అవినీతి ఆరోపణలు ఎప్పటినుంచో వస్తున్నాయి. అధి కారాన్ని అడ్డుపెట్టుకుని ఆయన అవినీతికి పాల్పడుతున్నారని ఎన్నికలలో ఓడిపోయి ప్రతిపక్షంలోకి పోతే ఇయనపై దర్యాప్తులు, దాడులు మొదలవుతాయన్న అభిప్రాయాలు వెలువడుతున్నాయి. అవినీతి, అక్రమ సంపాదన వంటికారణాలతోఎంతో మంది ప్రముఖులు అభాసుపాలవుతున్నారు. ప్రజల దృష్టిలో చులకన అవుతున్నారు. అయినా ఎవరికి బుద్ధిరావడం లేదు.

-మిథునం, హైదరాబాద్

### ఒబిసి బిల్లు ప్రవేశపెట్టాలి

ఇటీవల భారత పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్బిల్లులో ఓబిసి మహిళలకు ఎలాంటికోట లేదు. రాజ్యాంగంలోఒబిసిలకు రాజకీయ రిజర్వేషన్లులేనందున ఒబిసి మహిళలకు కోటలేదని చెప్తున్నారు. ఇంకా ఎన్ని రోజులు ఈ వివక్ష. దశాబ్దాలుగాఒబిసిలకు రాజకీయంగా, విద్య, ఉద్యోగాల్లో సరైన రిజర్వేషన్లు లేకఅన్యాయానికి గురి అవుతున్నారు. కేంద్రప్రభుత్వం తక్షణమే పార్లమెంట్లో ఒబిసి బిల్లు ప్రవేశపెట్టి జనాభా దామాషాప్రకారం అన్నిరంగాల్లో వీరికి రిజర్వేషన్లు కల్పించాలి.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేట జిల్లా

### తనిఖీ కేంద్రాల ఏర్పాటు

భారతదేశంలో అనేక వ్యాపార, వాణిజ్యరంగాలు అభివృద్ధిలో ముందుకు రాణిస్తూ లాభాలను పొందుతున్నాయి. కానీ వ్యవసాయం రంగం మాత్రం ఇప్పటికీ అనేక సమస్యలను ఎదుర్కొంటూనష్టాల్లో కూరుకుపోతోంది. అతివృష్టి, అనావృష్టి వంటి వాటితో అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం ఎన్ని పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసినా కర్షకులకు మాత్రం ఎలాంటి లబ్ధి చేకూరడంలేదు. పంటలు పండించడానికి వేసే విత్తనాలు, వాటికికాపు రావడం కోసం ఉపయోగించే ఎరువులు, క్రిమిసంహారక మందులు అన్ని కూడా ఈ రోజుల్లో నకిలీ, నాణ్యత ప్రమాణాలు లోపించినవే లభిస్తున్నాయి. వీటివల్ల వేల రూపాయలకుపైగా పెట్టిన పెట్టుబడి అంతా బూడిదలో పోసిన పన్నీరులాగా మారుతోంది. తెలంగాణ రాష్ట్రంలోజిల్లాల నుంచి మొదలుకొని గ్రామాలదాకా ప్రతి ఊరిలో ఫర్టిలైజర్ దుకాణాలు కనీసం రెండేసి ఉన్నాయి. వీటివల్ల రైతులుదూరం వెళ్లకుండా సమీపంలో ఉన్నషాపుల్లో వాటిని కొనిఉపయోగిస్తున్నారు. వ్యవసాయ అధికారులు ఎన్నిసార్లు తనిఖీలు చేసినా ఎక్కడో ఒక చోట నకిలీ ఎరువులు, విత్తనాలు దర్శనమిస్తూనే ఉన్నాయి.

-కూరపాటి శ్రావణ్, జనగామ జిల్లా

### కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

వివాహ వ్యవస్థ దిగజారడం అనేది నేటి సాధారణ విషయం. ఎందుకంటే పెద్దలుకూర్చిన సంబంధాలు హైరిస్కుతో కూడుకున్నవి. ఒకరి విషయాలు ఒకరికి తెలియవు. మధ్యవర్తులు ఏది చెబితే అది నమ్మేసి కట్నం కోసం, కానుకల కోసం ఆర్థిక భద్రత కోసం, తొందరపడి వివాహాలుచేసేసి చేతులు దులుపుకుంటున్నారు. అటు తరువాత మనస్పర్థలు, కేసులు, కోర్టులు ఇలా సాగుతోంది. సర్దుకుపోయే మనస్తత్వం లేకపోవడం అక్రమ సంబంధాలు పెట్టుకోవడం లాంటివి ఎక్కువయ్యాయి. కౌన్సెలింగ్ సెంటర్లు ప్రభు త్వాలు ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేయాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### కింకర్తవ్యం ?

ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడం మీద పాలకులు దృష్టి పెట్టాలి. అవినీతికి తావులేని నీతివంతమైన పాలన అందించాలి. ప్రజలకు మంచి చేయాలి. అభివృద్ధి పట్ల శ్రద్ధచూపాలి. అధికారంలోఉన్నవారు విర్రవీగుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా పనిచేసే పాలించే అర్హతను కోల్పోతారు. అధికార పార్టీ కాస్తా ప్రతిపక్ష పార్టీగా మారిపోతుంది. ముఖ్యమంత్రి మంత్రులు మాజీలైపోతారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నిరుద్యోగుల ఆత్మహత్యలను నివారించలేరా?

**ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దానికోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్లోకి వెళ్లిపోయి, చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకో వాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి, బతకడానికి బలంగా తయారు కావాలి. అలాంటప్పుడే నిరాశ, నిస్పృహాల్లో ఉన్న యువత కూడా ఒడిదుడుకులొచ్చినా దృఢసంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు.**

మోటె చిరంజీవి

గత కొన్నేళ్లలో ప్రజల్లో నిరుద్యోగం, నిరాశా, నిస్పృహలు గణనీయంగా పెరిగాయి. నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ప్రభుత్వం చెబుతున్న లెక్కలమాట అటుంచితే వాస్తవంలో పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. లక్షల్లో యువత ఉద్యోగాలకు సిద్ధమవుతున్నవేళ వారికి ఉద్యోగాలు దక్కట్లేదు. అదేవిధంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతుంటే తెలంగాణలో నిరుద్యోగిత రేటు తగ్గుతుంది. కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో (ఎన్సిఆర్బి) గణాంకాలు, తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమి (సిఎంఐఈ) విడుదల చేసిన నివేదిక ఇదేవిషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2016-2019 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు 24 శాతం పెరిగినట్లు ఎన్సీఆర్బీ గణాంకాల ద్వారా వెల్లడైంది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం కారణంగా 2018 నుండి 2020వరకు 9,140మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని హోం శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ సైతం రాజ్యసభలో తెలిపారు. 2014తో పోలిస్తే 2020లో నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు 60శాతం పెరిగాయి. 2014నుంచి 2017 వరకు నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలుపెద్దగా పెరగలేదు. కానీ 2020లో ఈ సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. ఇది చాలా పెద్దమార్పు. 2020లో ఆత్మహత్యలు ఇంతలా పెరగడానికి గత సంవత్సరాల్లో ఎలాంటి మార్పు చోటుచేసుకున్నాయో పరిశీలించాలి. ఒక్క రోజులో ఉద్యోగం పోవడమో, లేదా రాకపోవడమో కారణంగా ఎవరూ ఆత్మహత్య చేసుకోరు. పరిస్థితులు మెల్లమెల్లగా విషమించి పరిస్థితులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐదో ఎకనామీ దేశంగా దూసుకెళ్తున్న భారత్ను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య నిరుద్యోగ సమస్య. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి రికార్డుస్థాయిలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్లువేస్తే మరో అడుగు ముందుకేసి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు నిరుద్యోగితరేటు 5.44 శాతం ఉండగా 2017లో 5.44 శాతం వద్ద ఉన్న తర్వాత నాలుగేళ్లపాటు ఇదేవిధంగా నత్తనడకన కొనసాగింది. 2019లో కోవిడ్ కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. డిమాండ్, సప్లయ్ గొలుసు దెబ్బతినడం, కార్మికుల వలస ఇతర కారణాలరీత్యా 2020 నాటికి నిరుద్యోగ సమస్య ఎనిమిది శాతానికి పెరిగింది. 2021లో 2.02 శాతం పుంజుకొని 5.98శాతానికి క్షీణించింది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు ఏకంగా 12.76 శాతం నమోదైంది. మానవాభివృద్ధి నివేదిక ప్రకారం 192 దేశాల్లో నిర్వహించిన సర్వేల్లో ప్రపంచదేశాల్లో ఐదో అతిపెద్ద ఆర్థిక దేశంగా ఎదుగుతున్న భారత్ ర్యాంకు నిరుద్యోగ ఆత్మహత్యల్లో 132కు పడిపోయింది. ఇక మన దాయాది దేశాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగాఉంది. నేపాల్ 143ర్యాంక్, పాకిస్థాన్ 161 ర్యాంకులో ఉన్న ఇదేమీ ఓదార్పు నిచ్చే విషయం కానేకాదు. మన పొరుగు దేశాల లిస్టులో ఉన్న భూటాన్ 127వ స్థానంలోను, బంగ్లాదేశ్ 129వ స్థానాల్లో ఉండి మనకంటే ఎంతో బెటర్గా ఉన్నాయి. భారత్ కన్నా పై ర్యాంకుల్లో నిలిచాయి. తాజా మానవాభివృద్ధి నివేదిక



2021-2023 చూస్తే మనదేశంలో నిరుద్యోగ సమస్య ఊహించని స్థాయికి చేరింది. 2020-2021లో 24 శాతం నిరుద్యోగులు ఆత్మహత్యలు జరిగాయి. నిరుద్యోగ భృతేకాకుండా అప్పులపాలవ్వడం, దివాలా వంటి ఆర్థిక సమస్యల కారణంగా కూడా 2018-2020 మధ్య ఆత్మహత్యలు పెరిగాయి. ఈ మూడేళ్లలో ఆర్థిక సమస్య కారణంగా 16,091 మంది ఆత్మహత్య చేసుకున్నారు. 2019లో అత్యధికంగా 5,908మంది ఆత్మహత్య చేసుకున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో రిపోర్టు ఆధారంగా ఈ గణాంకాలను ప్రభుత్వం వెల్లడించింది. 2016-2019 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు చాలా పెరిగాయి. దేశవ్యాప్తంగా 2016లో నిరుద్యోగులు ఆత్మహత్య కేసులు 2,298 నమోదు కాగా, 2019లో ఈ సంఖ్య 2,851కి పెరిగింది. బిజెపిపాలిత రాష్ట్రాల్లో వీటిసంఖ్య ఎక్కువ ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతాల్లో సైతం నిరుద్యోగుల ఆత్మహత్యలు ఎక్కువగా నమోదవుతున్నాయి. కర్ణాటకలో 2016లో 224 ఆత్మహత్యలు నమోదు కాగా 2019నాటికి 553కు ఎగబాకింది. 2016లో 2,298, నిరుద్యోగుల బలవన్మరణాలు జరిగితే, 2017లో 2,404 మంది 2018లో 2,741 మంది, 2019లో 2,851 నిరుద్యోగులు ఆత్మహత్యలు, బలవన్మరణాలు కనిపిస్తున్నాయి. తాజాగా వెలువడిన గణాంకాల ప్రకారం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వారీగా చూస్తేదేశంలో అత్యధికంగా హర్యానాలో 37.3శాతం నిరుద్యోగిత రేటు ఉంది. ఆ తర్వాత జమ్మూకాశ్మీర్ 32.8, రాజస్థాన్ 31.4, జార్ఖండ్ 17.3, త్రిపుర 16.3, గోవా 13.7, బీహార్ 12.8 నిరుద్యోగ రేటుగల రాష్ట్రాలుగా ఉన్నాయి. ఇక తెలంగాణ రాష్ట్రానికి వస్తే నిరుద్యోగిత రేటును తగ్గించడంలో తెలంగాణ రాష్ట్రం మెరుగైన ఫలితాలు సాధించింది. సిఎంఐ నివేదిక ప్రకారం నిరుద్యోగిత రేటు ఏడుశాతం నుండి నాలుగు శాతానికి పరిమితమైంది. రాష్ట్రంలో నాలుగుశాతం ఉండగా దేశంలో గ్రామీణప్రాంతాల్లో గతనెలలో 8.04 శాతం, పట్టణ ప్రాంతాల్లో 7.74 శాతం నిరుద్యోగ రేటు పెరిగింది. ప్రపంచంలోనే టాప్ ఆరు ఆర్థికవ్యవస్థలోని నిరుద్యోగిత రేటును పరిశీలిస్తే టాప్-1 దేశమైన అమెరికాలో నిరుద్యోగిత రేటు 3.7శాతంగాఉండగా, రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనాలో 5.40శాతం, మూడోస్థానంలో ఉన్న జపాన్ 2.60 శాతం, జర్మనీలో ఇది 1.90శాతం, యూకెలో నిరుద్యోగిత రేటు 3.80 శాతం ఉన్నాయి. ప్రపంచంలోనే ఏడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగి ఉన్న ఇటలీలో 8.1 శాతం, పదవ ఆర్థిక వ్యవస్థగా ఉన్న బ్రెజిల్లో నిరుద్యోగిత రేటు 9.10శాతంగా ఉంది. ఈ దేశాలతో పోల్చితే మన దేశ నిరుద్యోగ రేటు మరీ దారుణమైన స్థితి ఉన్నట్టు అనిపించదు. అయితే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పేరుగాంచిన భారత్కు మాత్రం ఇవి గొడ్డలిపెట్టు వంటిదే. 2020 మార్చి 1 నాటికి ప్రభుత్వ శాఖల్లో 8,72,243 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో వెల్లడించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ 2018 మార్చి 1నాటికి 6,83,823 ఖాళీ పోస్టులు, 2019 మార్చి 1 నాటికి 9,10,153 ఖాళీలు ఉన్నాయన్నారు. అంటే రెండింటికి పొంతనలేని సమాధానాలుచెబుతుంది కేంద్రప్రభుత్వం. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు (ఆర్ఆర్బి)స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ( ఎస్ఎస్సి) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్సి)ల ఆధ్వర్యంలో 2018-29 నుంచి 2020-2021 వరకు 2,65,468 ఖాళీలను మాత్రమే భర్తీ చేశారు. ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దాని కోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్లోకి వెళ్లిపోయి, చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి, బతకడానికి బలంగా తయారు కావాలి. అలాంటప్పుడే నిరాశ, నిస్పృహాల్లో ఉన్న యువత కూడా ఒడిదుడుకులొచ్చినా దృఢసంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు. ●

# ప్రభుత్వ బడుల్లో ఐబి సిలబస్ అమలు సాధ్యమా?



వాసిలి సురేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో అంతర్జాతీయ ప్రమాణాల పెంపులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాలల్లో ఐబి సిలబస్ను ప్రవేశపెట్టేందుకు ఇంటర్నేషనల్ బ్యాకలారియేట్తో (ఐబి)ఒప్పందం కుదుర్చుకుంది. ఇటీవల రాష్ట్రమంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించింది. దీంతో ఐబి సిలబస్ ఏమిటి అనేదానిపై ఉపాధ్యాయుల్లో, విద్యావేత్తల్లో చర్చమొదలైంది. మన రాష్ట్రంలో పోటీ పరీక్షలు, ఇతర కోర్సులు అంటూ పిల్లలపై ఒత్తిడి పెంచుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో ఐబి సిలబస్ అమలు చేస్తే దాని ప్రభావం ఎలా ఉంటుంది అనేదే సర్వత్రా వ్యక్తమవుతోంది. ఐఙ అంటే ఇంటర్నేషనల్ బ్యాకలోరియెట్ అని అర్థం. ఇది ఒక నాన్ ప్రాఫిట్ ఫౌండేషన్. పిల్లలపై పరీక్షలు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు 1960లో స్విట్జర్లాండ్కు చెందిన కొంత మంది టీచర్స్ తయారు చేసిన ప్రత్యేకమైన విద్యావ్యవస్థ ఇది. 1968లో స్విట్జర్లాండ్లోని జెనీవాలో దీన్ని స్థాపించారు. అప్పటి నుంచి మొదలైఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 159దేశాల్లో ఈవిద్యా విధానం అమల్లో ఉంది. మూడేళ్ల నుంచి 19 ఏళ్ల వయస్సున్న విద్యార్థులకు వివిధదశల్లో ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్స్ని ఆఫర్ చేస్తారు. ఈ విద్యావ్యవస్థలో ప్రత్యేకత ఏమిటంటే ఎలాంటి అధికారిక పరీక్షలు ఉండవు. నేడు భారతదేశ విద్యావిధానంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో చిన్నచిన్న పట్టణాల్లో, గ్రామాల్లో ఇంగ్లీష్ మీడియం మీద ఆసక్తి ఎక్కువగా కనిపిస్తోంది. కానీ నగరాల్లో మాత్రం రకరకాలబోర్డులు అందుబాటులో ఉండటంవల్ల ఏ బోర్డులో చదివించాలి. ఏ బోర్డుకింద చదివిస్తే భవిష్యత్ బాగుంటుంది అనే చర్చజరుగుతోంది. స్టేట్ బోర్డు, సిబిఎస్ఈ, ఐసిఎస్ఈ, సిఐఎస్సిఈ, ఎన్ఐఓఎస్, ఐవి, సిఐఈ ఇలా చాలారకాల బోర్డులు ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఐబి బోర్డుపై తల్లిదండ్రులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. ఇంటర్నేషనల్ బ్యాకలరాయేట్ అనేది మూడు నుంచి 19సంవత్సరల వయస్సుగల విద్యార్థులకు అధిక నాణ్యతతో విద్యను అందించే ఓ ఎడ్యుకేషన్బోర్డు. ఇదో అంతర్జాతీయ లాభాపేక్ష లేని విద్యాసంస్థ. ఈ విద్యావిధానంలో చదువుకున్న పిల్లల్లో విషయపరిజ్ఞానం, క్రిటికల్ థింకింగ్, ఇండిపెండెంట్ థింకింగ్, సెల్ఫ్ లెర్నింగ్ లాంటి నైపుణ్యాలు అలవడతాయి. ఓపెన్ మైండెడ్, ఓపెన్ లెర్నింగ్ నైపుణ్యాలు మెరుగుపడతాయి. ప్రపంచంలో సానుకూల మార్పునకు ఈ పిల్లలు సిద్ధంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఉన్నత విద్య అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాల్లో ఈబోర్డులో చదువుకున్న పిల్లలకు ప్రవేశాలు లభిస్తాయి. ఇంకా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇంటర్నేషనల్ బ్యాకలారియేట్ ప్రోగ్రాములు ఏమిటంటే ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్ (పివైపి) అనేది మూడు సంవత్సరాల నుంచి 12 సంవత్సరాల వయస్సుగల విద్యార్థుల కోసం మొత్తం 10సంవత్సరాలు ఉంటే ఈప్రోగ్రామ్లో విద్యార్థులను అన్ని రకాలుగా సిద్ధంచేస్తారు. ఏదైనా నేర్చుకునేలా కుతూహలం, కమ్యూనికేషన్ స్కిల్స్, బేసిక్ నాలెడ్జ్ ఆలోచించడం లాంటివి నేర్పిస్తారు. ఈ ప్రోగ్రామ్లో ఎలాంటి పరీక్షలు కానీ, గ్రేడింగ్ కానీ ఉండవు. పివైపి ప్రోగ్రామ్ పూర్తయిన తర్వాత చివరలో సైన్స్ఎగ్జిబిషన్ లాంటిది నిర్వహిస్తారు. దాంతో పిల్లలను అసెస్ చేస్తారు. మిడిల్ ఇయర్స్ ప్రోగ్రామ్ (ఎంవైపి) అనేది 11 నుంచి 16సంవత్సరాల మధ్య పిల్లలకు ఉంటుంది. ఐదు సంవత్సరాల పాటు ఉండే ఈ ప్రోగ్రామ్లో అన్నిరకాల విద్యనుప్రోత్సహిస్తారు. ఇందులో మొత్తం 8గ్రూపులు ఉంటాయి. ఆర్ట్స్, లాంగ్వేజ్, లాంగ్వేజ్ అక్విజిషన్, మ్యాథ్స్, డిజైన్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇండివిడ్యువల్స్ అండ్ సొసైటీస్, సైన్సెస్ అనే 8గ్రూపులు ఉంటాయి. ప్రతి గ్రూపు నుంచి విద్యార్థులు కనీసం ఒక సబ్జెక్ట్ ఎంచుకోవాల్సి ఉంటుంది. ఇందులో పిల్లల నైపుణ్యాలను ఎంత నేర్చుకుంటున్నారు అనే దానిని నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. డిప్లొమా ప్రోగ్రామ్ (డిపి) 16నుంచి 19 సంవత్సరాల వరకుఉంటుంది. అంటే మూడేళ్లపాటు ఈ డిప్లొమా ప్రోగ్రామ్ చేయాల్సి ఉంటుంది. ఇందులో లాంగ్వేజ్ అండ్ లిటరేచర్, లాంగ్వేజి అక్విజిషన్ సైన్స్, ఆర్ట్స్, మ్యాథ్స్, ఇండివిడ్యువల్స్ అండ్ సొసైటీస్ అనే 6గ్రూపులు ఉంటాయి. డిప్లొమా ప్రోగ్రామ్ పూర్తయిన తర్వాత చివరల్లో సర్టిఫికేట్ ఇస్తారు. ఈ డిప్లొమా సర్టిఫికేట్ ప్రపంచవ్యాప్తంగా ప్రతిచోటా పని చేస్తుంది. కెరీర్రిలేటెడ్ ప్రోగ్రామ్ (సిపి) అనేది 16నుంచి 19సంవత్సరాలు ఉన్న విద్యార్థుల కోసం. ఇది విశ్వవిద్యాలయాలు, ఉపాధి, తదుపరి ట్రైనింగ్ కోసం విద్యార్థులను సిద్ధం చేసే రెండేళ్ల ప్రోగ్రామ్. విద్యార్థులు ఎంచుకున్న కెరీర్లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను, జ్ఞానాన్ని పెంపొందిస్తారు. భారతదేశంలో 200లకుపైగా ఐబివరల్డ్ స్కూల్స్ ఉన్నాయి. అయితే ఇందులో కొన్ని పివైపిప్రోగ్రామ్ వరకే విద్యను అందిస్తాయి. కొన్ని ఎంవైపివరకే ఉంటాయి. మరికొన్ని డిప్లొమా ప్రోగ్రామ్ను మాత్రమే అందిస్తుంటాయి. అలాగే ఫీజులు స్కూళ్లను, వాటి స్థాయినిబట్టి ఉంటాయి. ఏదైనా కొత్త విధానం అమలు చేసేముందు విద్యార్థులకు ప్రయోజనం ఎంతవరకుకలుగుతుంది. ఉపాధ్యాయులు ఎంతవరకు అమలు చేయగలరు అనే అంశాలపై అధ్యయనం, సమగ్రకార్యాచరణ ప్రణాళిక సిద్ధంచేసిన తర్వాత అమలు చేస్తే విజయవంతమయ్యేందుకు అవకాశంఉంటుంది. ●

# ఎన్నికలపై ప్రజల్లో చైతన్యం అవసరం

పోలం సైదులు

విదేశీ పాలన నుండి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగా విముక్తిపొంది, స్వతంత్ర దేశంగా ఏర్పడిన తర్వాత డా.బాబు రాజేంద్రప్రసాద్ సారథ్యంలో రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేసుకొని డా.బి.ఆర్.అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్గా నియమించుకొని రెండుసంవత్సరాల 11నెలల 18రోజుల పాటు రేయింబవళ్లు కష్టపడి ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, విశ్లేషించి మనదేశంలోని వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి వాటికనుకూలంగా ప్రపంచంలోనే అతిపెద్ద దృఢ, లిఖిత రాజ్యాంగాన్ని లిఖించుకోవడం జరిగింది. రాజ్యాంగాన్ని అనుసరిస్తూ పరిపాలనగావిస్తే అందరికీ సామాజిక న్యాయం లభించి సమానత్వం దిశగా అడుగులుపడేవి. కానీ నేడుదేశంలో ఇంకా కడుపేదరికం తాండవం చేయడం, అసమానతలు కొనసాగుతూ ధనవంతుడు మరింత అభివృద్ధిదిశగా పయనించడం, పేదవాడు ఇంకా దారిద్ర్యంలోకి వెళ్లడం దేనికి నాందియో అర్థంకాని పరిస్థితి. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రజాస్వామిక పద్ధతిలో ఎన్నికై పాలనగావించే నాయకులు అనుసరించే పద్ధతులు సగటు మానవుని మరింత కలిచివేతకు గురిచేయక మానని పరిస్థితి దాపురించింది. ప్రభుత్వాలు అభివృద్ధిపేరిట ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చుపెట్టడం ద్వారా ఆశించిన అభివృద్ధి జరగకపోగా నాయకులను మరింత ఆర్థికంగా బలపరచడానికి దోహదపడుతున్నాయని చెప్పడంలో ఎలాంటి అవాస్తవం లేదు. దేశంలోకానీ, రాష్ట్రంలోకానీ ఏరాజకీయపార్టీ అధికారంలో ఉంటే వాళ్ల ప్రవేశపెట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలితాలు మొదటగా ఆయా పార్టీకార్యకర్తలకు మాత్రమే అందుతాయన్నది ముమ్మాటికీ వాస్తవం. ఒక్కసారి అధికారం చేపట్టాక ఏ పార్టీ అయినా తమ దృష్టిని అధికారాన్ని కాపాడుకుంటూ మరల అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రణాళికలు రచిస్తూ, క్రమంగా అమలు పరుస్తూ వస్తుంటారు. ఇక్కడ గమ్మత్తైన విషయమేమిటంటే గతంలో ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించి గెలుపొందడానికి రహస్యంగా తమ డబ్బుతో తాయిలాలు అందించేవారు. ప్రస్తుతం పరిణామక్రమంలో మార్పు కనుగుణంగా ఎన్నికల సమయంలో వివిధ పథకాలను ప్రవేశపెట్టి ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ ఓటర్లను ఆకర్షించడానికి ఓటు రాజకీయాలు చేయడం జగమెరిగిన సత్యం. ఇదిలాఉంటే ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా నిర్వహించే పబ్లిక్ మీటింగులకు ప్రభుత్వ యంత్రాంగానే వాడుకోవడం కొసమెరుపు. ఉన్నత విద్యనభ్యసించి, పోటీ పరీక్షలలో నెగ్గి ప్రభుత్వ కొలువులు సాధించిన ప్రభుత్వ ఉద్యోగులను సైతం పాలకులు వారిపై ఒత్తిడి పెంచి నాయకుల ఆదేశాల మేరకు పనిచేయడం సర్వసాధారణమైపోయింది. ఇంకా గ్రామీణ సమాజాలలో జరిగే రాజకీయాలు ఆశ్చర్యపడేవిధంగా ఉంటాయి. ప్రభుత్వం నుండి ఎలాంటి పనులు జరగాలన్నా, అభివృద్ధి సంక్షేమ పథకాలు పొందాలనుకున్న అధికార పార్టీ వాడైనా ఉండాలి. లేదా కండువా కప్పుకొని నూతనంగా పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలి. ఒకవేళ విద్యావంతుడై రాజ్యాంగం గురించి తెలిసి ప్రశ్నించడం మొదలుపెడితే లేనిపోని కేసులు అంటగట్టి భయభ్రాంతులకు గురి చేయడంలాంటివి చేయడం తరచుగా వివిధ దినపత్రికల్లో చూస్తుంటాం. ఇంకా గ్రామాలలో అన్నదమ్ములు, భార్యాభర్తలు, ఇతరులతో ఎలాంటి గొడవలు జరిగినా ఇరువురి తరపున విభిన్న రాజకీయ పార్టీలు ప్రవేశించి సామరస్యంగా పరిష్కరించబడే గొడవలు సైతం తమపార్టీ బలం చూయించుకోవడానికి జటిలం చేయడం సర్వసాధారణం అయిపోయిందని చెప్పవచ్చు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు ప్రజలకు ఆర్థికవెసులుబాటును కల్పిస్తూ వారి శ్రమశక్తితో పాటు మరికొంత మందికి పనికల్పిస్తూ ఆర్థికంగా బలపడటానికి దోహదపడాలి. కానీ అలాకాకుండా ఎక్కువ మొత్తంలో వివిధ వ్యసనాల బారినపడి సోమరులుగా మారికుటుంబాలను మరింత చిక్కుల్లో పడేసే విధంగా కొనసాగుతుంటాయి. ఆసక్తిగల విషయమేమిటంటే ప్రభుత్వ పథకాలనేవి అర్హుల కంటే అనర్హులకే ఎక్కువగా లభించడం జరుగుతుంది. అలాగే రాజ్యాంగబద్ధంగా ఎన్నికలలో పాల్గొనడానికి కొన్ని అర్హతలు విధించినప్పటికీ సామాన్య ప్రజలకు అందని ద్రాక్షగా మిగిలిపోయి, నేటి పాలకులు కొత్త నిర్వచనాన్ని అందిస్తున్నారని చెప్పవచ్చు. ఈ మధ్యన తెలంగాణ రాష్ట్రంలో జరిగిన హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికలను విశ్లేషిస్తే ఎన్నికలు ఎంత ఖరీదైపోయాయో అవగతమవుతుంది. అంటే ఎన్నికలలో అభ్యర్థిగా నిలబడాలంటే కేవలం డబ్బే అత్యంత ప్రాధాన్యత వహిస్తుంది. అలాంటప్పుడు నిస్వార్థసేవను అందించాలనుకునే సాధారణ పౌరులకు అవకాశాలు ఎండమావిలా తయారయ్యాయనడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కరలేదు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రజలు విభిన్న కులాలకు చెందిఉంటారు. ఆయా సామాజికవర్గాలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ పార్టీలలో ప్రాతినిధ్యం ఇవ్వకుండా రాజ్యాధికారం అగ్రవర్ణాల సొత్తు అనేలా ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారనడంలో నిజం లేకపోలేదు. 'పొలిటికల్ పవర్ ఈజ్ ద మాస్టర్ కి' అని రాజ్యాధికారంలో చోటుదక్కని సామాజికవర్గాలు క్రమంగా కనుమరుగయ్యే అవకాశం ఉందని అంబేద్కర్ వెల్లడించారు. కానీ ప్రస్తుత సమాజంలో బడుగు, బలహీనవర్గాలకు చట్టసభలలోకి వెళ్లడానికి అవకాశం లేనప్పుడురాజ్యాధికారం ఎలా సాధ్యమవుతుంది. ఎక్కడ లోపం జరుగుతుందో పునఃసమీక్ష చేసుకోవాల్సిన అవసరం ప్రతిపౌరుడిపై ఎంతైనా ఉన్నది. రాజ్యాంగబద్ధంగా స్వయం ప్రతిపత్తితో ఏర్పడిన ఎన్నికల సంఘం ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటూ ఎన్నికలలో మద్యం ఏరులై పారకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, డబ్బుల ప్రవాహానికి అడ్డుకట్టవేస్తూ తీవ్ర ఆంక్షలు విధిస్తూ తమ పరిమితులను అధిగమించినవారికి కఠినమైన శిక్షలు విధించేలా చర్యలు తీసుకుంటూ సమాజంలోని మేధావుల సహకారంతో ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాలకు నాందిపలుకుతూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుటలో ముందుండి నాయకత్వం వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే యావత్తు ప్రజానీకం ఎవరికి వారు చైతన్యం కావలసిన అవసరం ఉన్నది. ఎన్నికలలో రాజకీయ నాయకులిచ్చే తాయిలాలకు ఆశపడి తమకుటుంబాలకు, యావత్తు దేశ అభివృద్ధికి ఆటంకం కలిగించకూడదు. సమాజంలోని పౌరులహక్కులను తెలుసుకుంటూ సాధించే దిశగా అడుగులు వేయాలి. ●



# ఇండోర్ వన్డేలో భారత్ ఘన విజయం

## ఆస్ట్రేలియాపై 99 పరుగుల తేడాతో భారత్ గెలుపు

### 3 వన్డేల సిరీస్ 2-0తో భారత్ కైవసం

### డక్‌వర్త్ లూయిస్ మెథడ్‌తో ఆసీస్ టార్గెట్ 317

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్24:** ఆదివారం ఇండోర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలో టీమ్ ఇండియా ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఆసీస్‌పై 99 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంకా ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే మూడు వన్డేల సిరీస్‌ను కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 399 పరుగులు చేసింది. అనంతరం ఆఫీస్ ఇన్నింగ్స్‌లో 9 ఓవర్ల ఆట పూర్తయిన తర్వాత మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. దీంతో ఆటను 33 ఓవర్లకు కుదించి 317 పరుగులు లక్ష్యంఆ నిర్ధేశించారు. ఈ లక్ష్య ఛేదనలో ఆసీస్ 28.2 ఓవర్లలో 217 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల ధాటికి 140 పరుగులకే ఎనిమిది వికెట్ల కోల్పోయి ఆస్ట్రేలియా జట్టు... 150లోపే చాపచుట్టేసేలా కనిపించింది. కానీ,బౌలింగ్ ఆల్‌రౌండర్ సీన్ అబాట్(54; 36 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) అనుహ్యంగా చెలరేగాడు. టాపార్డర్‌లో ఓపెనర్ డేవిడ్ వార్నర్(53;39 బంతుల్లో 7 ఫోర్లు,1 సిక్స్) అర్థ శతకంతో మెరవగా... లబుషేన్(27) పరుగులు తీశారు. భారత బౌలర్లతో జడేజా 3,అశ్విన్ 3,ప్రసిద్ కృష్ణ 2,షమి ఒకటి చొప్పున వికెట్ పడగొట్టారు. రుతురాజ్ గైక్వాడ్(8) మినహా మిగతా బ్యాటర్లందరూ రాణించడంతో వన్డేల్లో ఆసీస్‌పై భారత్ అత్యధిక స్కోరును సాధించింది. ఓపెనర్ శుభ్‌మన్ గిల్(104; 97 బంతుల్లో 6 ఫోర్లు,4 సిక్స్‌లు),వన్‌డౌన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్(105; 90 బందుల్లో 11 ఫోర్లు,3 సిక్స్‌లు)శతకాలతో విరుచుకుపడ్డారు. కెప్టెన్ కెఎల్ రాహుల్(52; 38 బంతుల్లో 3 ఫోర్లు,3 సిక్స్‌లు),సూర్యకుమార్ యాదవ్(72; 37 బంతుల్లో 6 ఫోర్లు,6 సిక్స్‌లు) వరుసగా రెండో మ్యాచ్‌లో అర్థ శతకాలు సాధించారు. అయితే సూర్యకుమార్ ఒకే ఓవర్లో 4 సిక్సర్లు బాదడం విశేషం.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా మొదటి వికెట్‌ను త్వరగా కోల్పోయింది. గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో చెలరేగిన ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ ఈ మ్యాచ్‌లో 8 పరుగులకే ఔటై నిరాశపరిచాడు. హాజిల్‌వుడ్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో 16 పరుగుల వద్ద టీమిండియా మొదటి వికెట్ కోల్పోయింది. అయితే ఈ ఆనందం కంగారులకు ఎంతో సేపు నిలవలేదు. అనంతరం జతకట్టిన మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్, వన్‌డౌన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ధాటిగా బ్యాటింగ్ చేశారు. టీ 20 స్టైల్‌లో బ్యాటింగ్ చేసిన వీరిద్దరు ఫోర్లు, సిక్సులతో టీమిండియా స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. అయితే జట్టు స్కోరు 9.5 ఓవర్లలో 79 పరుగుల వద్ద ఉండగా వర్షం కాసేపు అడ్డుపడింది. వర్షం తర్వాత తిరిగి ప్రారంభమైన మ్యాచ్‌లో గిల్, శ్రేయస్ రెచ్చిపోయి బ్యాటింగ్ చేశారు. దీంతో టీమిండియా స్కోరు 8 రన్ రేట్‌కు తగ్గకుండా పరుగులు పెట్టింది. పవర్ ప్లేలోనే భారత జట్టు 80 పరుగులు చేసింది. తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ గిల్ 37 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కు చేరుకున్నాడు. కాగా గత మ్యాచ్‌లో కూడా గిల్ సిక్స్ కొట్టి 37 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తి చేసుకోవడం గమనార్హం. అనంతరం శ్రేయస్ అయ్యర్ కూడా 41 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తి చేశారు.

హాఫ్ సెంచరీల తర్వాత గిల్, శ్రేయస్ మరింత రెచ్చిపోయారు. ధాటిగా బ్యాటింగ్ చేశారు. దీంతో వీరిద్దరి మధ్య భాగస్వామ్యం కూడా సునాయసంగా 100 పరుగులు దాటింది. శ్రేయస్, గిల్‌ను ఆపడానికి ఆస్ట్రేలియా బౌలర్లు చేసిన వ్యూహాలన్నీ బెడిసికొట్టాయి. దీంతో 20 ఓవర్లు ముగిసే సమయానికి భారత్ స్కోర్ 158కి చేరుకుంది. ఈ క్రమంలోనే ఆడమ్ జంపా వేసిన 30 ఓవర్‌లో శ్రేయస్ అయ్యర్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 10 ఫోర్లు, 3 సిక్సులతో 86 బంతుల్లోనే సెంచరీ కొట్టాడు. వన్డేలో శ్రేయస్‌కు ఇది 3వ సెంచరీతో ఫామ్‌లోకి రావడం ప్రపంచకప్‌నకు ముందు టీమిండియాకు శుభపరిణామంగా చెప్పుకోవచ్చు. ఈ క్రమంలో గిల్, శ్రేయస్ మధ్య 200 పరుగుల భాగస్వామ్యం కూడా పూర్తయింది. అయితే ఈ భాగస్వామ్యాన్ని ఎట్టకేలకు 31వ ఓవర్లో పేసర్ సీన్ అబాట్ విడదీశాడు. ఆ ఓవర్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించిన శ్రేయస్ బౌండరీ లైన్ వద్ద ఉన్న మాథ్యూ షార్ట్‌కు దొరికిపోయాడు. దీంతో 216 పరుగుల వద్ద టీమిండియా రెండో వికెట్ కోల్పోయింది. మొత్తంగా 90 బంతులు ఎదుర్కొన్న శ్రేయస్ అయ్యర్ 11 ఫోర్లు, 3 సిక్సులతో 105 పరుగులు చేశాడు. దీంతో 163 బంతుల్లోనే 200 పరుగుల భారీ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. తర్వాత 6 ఫోర్లు, 4 సిక్సులతో శుభ్‌మన్‌గిల్ కూడా సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వన్డేల్లో గిల్‌కు ఇది ఆరో సంచరీ కాగా.. ఈ సంవత్సరమే ఐదో సెంచరీ కావడం విశేషం. అయితే గిల్ కూడ సెంచరీ చేసిన వెంటనే ఔట్ అయ్యాడు. గ్రీన్ వేసిన 35వ ఓవర్‌లో వికెట్ కీపర్ అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో 243 పరుగుల వద్ద టీమిండియా మూడో వికెట్ కోల్పోయింది. 97 బంతులు ఎదుర్కొన్న గిల్ 6 ఫోర్లు, 4 సిక్సులతో 104 పరుగుల చేశాడు. అదే ఓవర్‌లో కెప్టెన్ రాహుల్ సిక్సుతో తన పరుగుల ఖాతాను ప్రారంభించగా, ఎదుర్కొన్న మొదటి బంతినే ఇషాన్ కిషన్ సిక్సు బాదాడు. గిల్, శ్రేయస్ వేసిన బలమైన పునాదిని మిగతా బ్యాటర్లు కూడా కొనసాగించడంతో టీమిండియా స్కోరు బోర్డులో ఎక్కడా దూకుడు తగ్గలదు. దీంతో 40 ఓవరు ముగిసే సమయానికి



భారత జట్టు ఏకంగా 296 పరుగులు చేసింది. గ్రీన్ బౌలింగ్‌లో రాహుల్ బాదిన సిక్సర్ అయితే ఏకంగా గ్రౌండ్ బయట పడింది. దూకుడుగా ఆడిన రాహుల్, కిషన్ 33 బంతుల్లోనే 59 పరుగులు జోడించారు. అయితే ఈ భాగస్వామ్యాన్ని 41వ ఓవర్‌లో స్పిన్నర్ ఆడమ్ జంపా విడదీశాడు. 2 ఫోర్లు, 2 సిక్సులతో 18 బంతుల్లోనే 31 పరుగులు చేసిన ఇషాన్ కిషన్‌ను పెవిలియన్ చేర్చాడు. ఇక ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన మిస్టర్ 360 డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్ రెచ్చిపోయాడు. కామెరూన్ గ్రీన్ వేసిన 44వ ఓవర్ మొదటి 4 బంతులను సిక్సర్లు బాదేశాడు. దీంతో ఆ ఓవర్‌లో ఏకంగా 26 పరుగులొచ్చాయి. అనంతరం రాహుల్ 35 బంతులోనే హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. వన్డేల్లో రాహుల్‌కు ఇది 15వ హాఫ్ సెంచరీ. అనంతరం సూర్యకుమార్ యాదవ్ కూడా హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 5 సిక్సులు, 3 ఫోర్లతో 24 బంతుల్లోనే హాఫ్ సెంచరీనీ బాదేశాడు. వన్డేల్లో సూర్యకు ఇది 4వ హాఫ్ సెంచరీ. ఈ క్రమంలో జట్టు స్కోరు కూడా 350 పరుగులు దాటింది. అయితే 3 ఫోర్లు, 3 సిక్సులతో 38 బంతుల్లోనే 52 పరుగులు చేసిన రాహుల్ గ్రీన్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీంతో 46 ఓవర్లు ముగిసే సమయానికి భారత జట్టు 5 వికెట్ల నష్టానికి 355 పరుగులు చేసింది.



## ఆసియన్ గేమ్స్-2023

# తొలిరోజే పతకాల వేట.. ఐదు మెడల్స్ భారత్ కైవసం

**హాంగ్‌జౌ, సెప్టెంబరు 24:** ఆసియా క్రీడలు ప్రారంభించిన రోజే భారత్ పతకాల వేటలో అదరగొట్టింది. ఇప్పటి వరకు మొత్తం 5 పతకాలు సొంతం చేసుకుని దూసుకుపోతోంది. రోయింగ్ లైట్ వెయిట్ మెన్స్ డబుల్ స్కల్‌సలో సిల్వర్ మెడల్ సొంతం చేసుకోగా.. షూటింగ్‌లో ఉమెన్స్ 10 మీ. ఎయిర్ రైఫిల్‌లో మోహులి ఘోష్, రమిత జట్టు కూడా సిల్వర్ మెడల్‌ని పొందింది.

**ఓడిన బంగ్లాదేశ్..** ఆసియా క్రీడల్లో జరుగుతున్న మహిళల క్రికెట్ సెమీస్ టెస్ట్‌లో భారత్ సత్తా చాటింది. మొదట బ్యాటింగ్‌కి దిగిన బంగ్లా 51 పరుగులకే ఆల్ అవుట్ అయింది. ఇది పెద్ద లక్ష్యం కాకపోయినా భారత ఓపెనర్లు జాగ్రత్త వహిస్తూ గేమ్ ఆడారు. కెప్టెన్ స్మృతి మందాన, షెఫాలి వర్మ ఆటలో తడబట్టారు. ఆ తర్వాత వచ్చిన జెమీమా రోడ్రిగ్స్, కనికా మిగితా లక్ష్యాన్ని నాటౌట్‌గా నిలిచి సాధించారు. సెమీస్‌లో విజయం సాధించడంతో ఇండియా టీమ్ ఫైనల్‌లోకి ప్రవేశించింది. మహిళల టేబుల్ టెన్నిస్ టీమ్ రౌండ్ ఆఫ్ 16లో భారత్ 2-3 తేడాతో థాయిలాండ్‌పై ఓడిపోయింది. పురుషుల హాకీ పూల్ ఏ మ్యాచ్‌లో భారత్ 16-0తో ఉజ్బెకిస్థాన్‌పై విజయం సాధించింది.

## సంజూ శాంసన్ ఆ వైఖరి మార్చుకోవాలి: శ్రీకాంత్



**హైదరాబాద్, సెప్టెంబరు 24:** ప్రపంచ్ కప్‌నకు టీమ్ ఇండియా జట్టును ప్రకటించినప్పటి నుంచి క్రికెట్ వర్గాల్లో సంజూ శాంసన్ గురించి చర్చ జరుగుతోంది. 15 మందితో కూడిన ప్రపంచ కప్-2023 టీమ్‌తోపాటు ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌కు కూడా అతణ్ని ఎంపిక చేయని విషయం తెలిసిందే. దీంతో అతని అభిమానుల నుంచి తీవ్ర నిరాశ. అసంతృప్తి వ్యక్తమవుతోంది. పలువురు శాంసన్‌పై సానుభూతి వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తాజాగా దీనిపై టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు శ్రీశాంత్ స్పందించాడు. శాంసన్ పట్ల వస్తున్న సానుభూతిపై ఒకింత అసహనం వ్యక్తం చేశాడు. శాంసన్‌ను ప్రపంచకప్ జట్టులోకి తీసుకోకపోవడం బహుశా సరైన నిర్ణయమే అయి ఉండొచ్చని శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు. ఒక ఆటగాడు తనని తాను అర్థం చేసుకోవడం చాలా అవసరమని వ్యాఖ్యానించాడు. గావస్కర్, హర్షా బోగ్లే, రవిశాస్త్రి సహా ప్రతిఒక్కరూ శాంసన్‌ను మంచి ఆటగాడిగా గుర్తించారని తెలిపాడు. కానీ' పిచ్‌కు అనుగుణంగా ఆడాలని ఎవరైనా సూచిస్తే మాత్రం వినడు. ఆ వైఖరి మార్చుకోవాలి' అని శ్రీశాంత్ సూచించాడు. తానెప్పుడూ సంజూకి ఒక విషయం చెబుతానని శ్రీశాంత్ తెలిపాడు. ప్రతి బౌలర్‌పై విరుచుకుపడకుండా.. వికెట్ అర్థం చేసుకోవాలని సూచిస్తానని వెల్లడించాడు. ఎవ్వరి బౌలింగ్‌లోనైనా.. ఎక్కడైనా బాగా ఆడతావని.. అయితే అవకాశం చూసుకుని ఆడొచ్చని చెబుతానని తెలిపాడు.' నాతో సహా ప్రతి ఒక్క మళయాళీ.. సంజూకు అవకాశాలు రావడం లేదని అంటున్నాం. కానీ, అలా అనడం సరికాదు.

ఐర్లాండ్, శ్రీలంక్‌పై అతనికి మంచి అవకాశం వచ్చింది. పదేళ్లుగా ఐపిఎల్ ఆడుతున్నాడు. 2013 నుంచి ఆటలో ఉన్నాడు. సమయం ఎవరి కోసం ఆగదు. ప్రతిభ ఉన్న కొత్త ఆటగాళ్లు చాలామంది వస్తున్నారు. ఆసియా క్రీడలకు ఇద్దరు కీపర్లు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిఒక్కరూ నీ (శాంసన్) గురించి మాట్లాడుతున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. సానుభూతి పొందడం చాలా సులభం. కానీ, మెప్పు పొందడం చాలా కష్టం' అని శ్రీశాంత్ అన్నాడు.

# పాత ఫోన్లకు పెరుగుతున్న డిమాండ్


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** దేశంలో రీఫర్బిష్డ్ ఫోన్లు (పునర్వినియోగ), ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. రానున్న పండుగల సీజన్‌లో గతేడాదితో పోలిస్తే ఈ విభాగం నుంచి



ఆదాయం 18శాతం వృద్ధి చెందుతుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. దీంతో కొత్త ఫోన్ల విభాగంలో 7 శాతం వృద్ధిని పునర్వినియోగ ఫోన్ల మార్కెట్ అధిగమించనుంది.ద క్యాషిఫై, రీఫిట్ గ్లోబల్ ఈ రెండూ రీఫర్బిష్డ్ ఫోన్లు, రీఫర్బిష్డ్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను విక్రయించే ప్రముఖ సంస్థలు కాగా, వచ్చే పండుగల సందర్భంగా అమ్మకాలు గణనీయంగా పెరుగుతాయనే అంచనాలతో ఉన్నాయి. ముఖ్యంగా ఖరీదైన రీఫర్బిష్డ్ ఫోన్లకు ఎక్కువ డిమాండ్ కనిపిస్తోంది. 'మా ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని అంచనా వేస్తున్నాం. 2021-22 రికార్డు ఆదాయాన్ని డిసెంబరు నాటికే అధిగమించనున్నాం' అని రీఫిట్ గ్లోబల్ సహ వ్యవస్థాపకుడు సాకేత్ సౌరవ్ తెలిపారు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ప్రముఖ సంస్థలతో రిఫర్బిష్డ్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తు లకు సంబంధించి ఈ సంస్థకు ఒప్పందాలు ఉన్నాయి. ఆపిల్, వన్‌ప్లస్ బ్రాండ్ల రీఫర్బిష్డ్ ఫోన్లకు పెద్ద పట్టణాల్లో మంచి ఆదారణ ఉన్నట్లు సౌరవ్ తెలిపారు. గత 8-10 నెలల్లో ఆపిల్, వన్‌ప్లస్ నుంచి సరఫరాలు పెరిగినట్లు చెప్పారు. గతంలో ఈ రెండు బ్రాండ్లు మొత్తం అమ్మకాల్లో 3-3.5 శాతం వాటా కలిగి ఉండేవని, ఇప్పుడు 9-10 శాతానికి పెరిగినట్లు పేర్కొన్నారు. దేశంలో రీఫర్బిష్డ్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల విక్ర యాల్లో అగ్రగామి కంపెనీ క్యాషిఫై దీపావళి సందర్భంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించనున్నట్లు ప్రకటించింది. గతేడాదితో పోలిస్తే పండుగల సీజన్‌లో రెండింత విక్రయాలను అంచనా వేస్తున్నట్లు పేఒర్కంది. 2వేలకు పైగా రిటైల్ స్టోర్లలోనూ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు సంస్థ సహ వ్యవస్థాపకుడు నకుల్ కుమార్ తెలిపారు. రీఫర్బిష్డ్ స్మార్ట్ వాచ్‌లు, ల్యాప్‌టాప్‌ల విభాగాలనూ ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఆపిల్, శాంసంగన, వన్‌ప్లస్ ఉత్పత్తులను రూ.18వేల నుంచి 22 వేల శ్రేణిలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రానున్న పండుగల సమయంలో రీఫర్బిష్డ్ విభాగం వార్షికంగా క్రితం యేడాది ఇదే కాలంలోని గణాంకాలతో పోలిస్తే 18శాతం వృద్ధి నమోదు కావచ్చని కూడా నివేదిక తెలిపింది.

# వర్క్‌ఫ్రం హోమ్‌తో తగ్గుతున్న పొల్యూషన్

**ముంబై, సెప్టెంబరు 24:** కరోనా వల్ల చాలా కంపెనీలు ఇంటి నుంచి పని చేసే సౌలభ్యాన్ని కల్పించాయి. దీంతో ఉద్యోగులు ఇంటి నుంచి పనిచేయడం ప్రారంభించారు. అయితే కరోనా తర్వాత కంపెనీలు ఉద్యోగులను ఆఫీసుల నుంచి పనిచేయాలని ఆదేశించగా, చాలా మంది ఆఫీసులకు రావడానికి ఇష్టపడకపోవడంతో హైబ్రిడ్ వర్క్ స్ట్రక్చర్‌ను తీసుకొచ్చారు. ఈ విధానంతో వారంలో రెండు రోజులు ఆఫీసుల నుంచి, మిగతా రోజులు ఇంటి నుంచి పనిచేసే అవకాశాన్ని ఇచ్చారు. అయితే కొన్ని కంపెనీలు మాత్రం పూర్తిస్థాయిలో ఇంటి నుంచి పనిచేసే అవకాశం కల్పించాయి. ఇంటి నుంచి పనిచేయడం ఈజీగా ఉండడం కుటుంబంతో టైం గడపటం, రవాణా ఖర్చులు కూడా మిగులుతుండడం వల్ల ఉద్యోగులు ఆఫీసులకు రావడానికి పెద్దగా ఇంట్రెస్ట్ చూపడం లేదు. అయితే వర్క్ ఫ్రంహోమ్ కారణంగా వాతావరణానికి కూడా భారీ ఉపయోగం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంటి నుంచి పనిచేస్తున్న వారు పొల్యూషన్ కారకాలను తక్కువగా విడుదల చేస్తున్నట్లు ఒక నివేదిక తెలిపింది. నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రొసీడింగ్స్ ఇటీవల ప్రచురించిన నివేదిక ప్రకారం, రిమోట్‌గా పనిచేస్తున్న అమెరికా ఉద్యోగులు ఆఫీసులకు వెళ్లే వారితో పోలిస్తే 54శాతం తక్కువ గ్రీన్‌హౌస్ వాయువులను విడుదల చేస్తున్నారు. అదే సమయంలో పూర్తిస్థాయిలో ఆఫీసుల నుంచి పనిచేస్తున్న వారివల్ల గ్రీన్‌హౌస్ వాయువులు తగ్గడం లేదని నివేదిక పేర్కొంది. వ్యక్తులు వారానికి రెండు లేదా నాలుగు రోజుల రిమోట్‌గా పనిచేయడాన్ని ఎంచుకుంటే, ఆన్-సైట్ ఉద్యోగులతో పోలిస్తే ఉద్గారాలు 29శాతం వరకు తగ్గుతాయని, ఒక్కరోజు ఇంటి నుంచి పనిచేయడం వల్ల పొల్యూషన్ కారకాలను 2శాతం తగ్గించవచ్చని నివేదిక సూచిం చింది. అయితే దీనికి ముఖ్య కారణం వాయుకాలుష్యం తగ్గడం. ఇంటి నుం చి పనిచేసే ఉద్యోగులు తమ కార్యా లయానికి వెళ్లాల్సి న అవసరం లేదు. దీంతోఎలాంటి ట్రాన్స్ పోర్ట్‌ను వాడక పోవడం వల్ల వాయు కాలుష్యం ఉడడం లేదని నివేదిక పేర్కొంది.



## వాణిజ్యం

# 80% తగ్గిన మూన్‌లైటింగ్..!

**ముంబై, సెప్టెంబరు 24:** కరోనా మహమ్మారి సమయంలో ఐటి ఉద్యోగులకు భారీగా డిమాండ్ ఏర్పడింది. ఆ సమయంలో చాలా మంది మూన్‌లైటింగ్ ద్వారా ఏకకాలంలో రెండు, మూడు ఉద్యోగాలు చేయడంతో కంపెనీలు నైతిక ఉల్లంఘన కింద వారిని తొలగించాయి. పైగా ఇది ఉద్యోగుల ఉత్పాదకత, ఆసక్తి సంఘర్షణ, డేటా ఉల్లంఘనలకు కారణమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం 70శాతం మేర తగ్గినట్లు టాప్ ఐటి ఎగ్జిక్యూటివ్ వెల్లడించారు. కంపెనీలో హైబ్రిడ్ విధానంలో వారానికి మూడు రోజులు ఆఫీసులకు రావడాన్ని తప్పనిసరి చేయడం దీనికి తోడ్పడిందని చెప్పారు. అలాగే కరోనా తర్వాత డిజిటల్ నైపుణ్యాల కోసం డిమాండ్ పెరిగింది. ఒకేసారి రెండు ఉద్యోగాలు చేపట్టడంపై ఐబిఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, విప్రో, ఇన్ఫోసిస్ తమ విముఖతను వెల్లడించాయి. యేడాది క్రితం కంటే ఇప్పుడు మూన్‌లైటింగ్ 70-80శాతం తగ్గుదల ఉంది. సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, వెబ్‌సైట్ డిజైనర్లు, యుఎక్స్ స్కిల్‌సెట్‌లు అవసరమయ్యే ప్రాజెక్టులు లేకపోవడం వల్ల కేసులు తగ్గుముఖం పట్టాయని సాఫింగ్ కంపెనీ ఎక్స్‌ఫెనోలో వర్క్‌ఫోర్స్ రీసెర్చ్ అండ్ అనలిటిక్స్ హెడ్ తెలిపారు. కంపెనీలు కూడా ప్రస్తుతం ఇలాంటివి రిపీట్ కాకుండా తగిన చర్యలు చేపడుతున్నాయని వెల్లడైంది. అలాగే కంపెనీలు కూడా ట్రాన్స్ రెన్సీ ని పెంచడంతో ఉద్యోగులు తమకు రెండో ఉద్యోగం ఉన్నట్లయితే వాటి వివరాలను ముందుగానే వెల్లడిస్తున్నారని తెలిసింది.

# అక్టోబరు 1 నుంచే..20% ట్యాక్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** అంతర్జాతీయ వ్యయాలపై కేంద్రం పెంచిన 20% టిసిఎస్ పన్ను అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. సరళీకృత రెమిటెన్స పథకం (ఎల్ఆర్ఎస్) కింద ఒక నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రూ.7 లక్షల పరిమితికి మించి చేసిన విదేశీ ఖర్చులపై మూలం వద్ద ఈ పన్నును వసూలు చేస్తారు. విద్య లేదా వైద్య సంబంధ చెల్లింపులు మినహా ఇతర విదేశీ ఖర్చులపై ఈ పన్నును కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తుంది. ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయ చెల్లింపులు రూ.7 లక్షలు దాటితే ప్రస్తుతం 5 శాతం పన్ను ఉండగా, అక్టోబరు 1 నుంచి 20 శాతం ఉంటుంది. ఎల్ఆర్ఎస్ కింద రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.2,50,000 వరకు చెల్లింపులను అనుమతిస్తుంది. ఎల్ఆర్ఎస్ చెల్లింపులు, వారి వెల్లడించిన ఆదాయాల మధ్య వ్యత్యాసాలను గుర్తించిన ఆర్థిక శాఖ ఎల్ఆర్ఎస్ కింద కొత్త టిసిఎస్ రేట్లను 2023 బడ్జెట్ సందర్భంగా ప్రస్తావించింది. కొత్త రేట్లు వైద్య లేదా విద్యాఖర్చులపై ఎటువంటి మార్పును తీసుకురానప్పటికీ, రియల్ ఎస్టేట్, బాండ్లు, విదేశీ స్టాక్‌లు, టూర్ ప్యాకేజీలు లేదా ప్రవాసులకు పంపే బహుమతులు వంటి వాటికి చేసే ఖర్చులపై ప్రభావం చూపనున్నాయి. ఆదాయపు పన్ను చట్టం -1961లోని సెక్షన్ 206సి, సబ్‌సెక్షన్ 1జి ప్రకారం, ఎల్ఆర్ఎస్ లావాదేవీలపై, విదేశీ టూర్ ప్యాకేజీల విక్రయాలపై కేంద్ర ప్రభుత్వం టిసిఎస్‌ను వసూలు చేస్తుంది.



# అమృత్‌కాల్ ఎఫ్‌డి గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** ప్రజల్లో అత్యంత ఆదరణ పొందిన పెట్టుబడి పథకం ఫిక్స్‌డ్ డిపాజిట్. ముఖ్యంగా సీనియర్ సిటీజన్స్‌కు అధిక వడ్డీతో పాటు పన్ను ప్రయోజనాలు ఉండడంతో వీటిల్లో ఎక్కువ పెట్టుబడి పెడుతుంటారు. పైగా పెట్టుబడికి కచ్చితమైన రాబడికి భరోసా కూడా ఉంటుంది. అయితే వీటి వడ్డీరేటు అన్ని చోట్ల ఒకేలా ఉండదు. పోస్ట్ ఆఫీసులో ఒకలా, బ్యాంకుల్లో మరోలా ఉంటుంది. అలాగే ఆయా బ్యాంకుల్లో మళ్లీ వేరే వడ్డీరేట్లు ఉంటాయి. ప్రజలు ఎఫ్‌డి చేయాలకుంటే ముందుగా ఆయా బ్యాంకుల్లో ఎంత వడ్డీ ఇస్తున్నారని తెలుసుకోవాలి. ఐడిబిఐ బ్యాంకు అమృత్ మహోత్సవ్ ఎఫ్‌డిని ప్రవేశపెట్టింది. ఒకటి 377 రోజుల కాల వ్యవధి, రెండోది 444 రోజుల కాల వ్యవధి. కాగా దీనిలో పెట్టుబడి పెట్టేందుకు సమయం సెప్టెంబరు 30న ముగుస్తుండగా, ఫెస్టివ్ ఆఫర్ కింద దీనికి మరో నెలరోజుల పాటు పొడిగిస్తున్నట్లు బ్యాంకు అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. ఈ స్కీమ్ సాధారణ వినియోగదారులతో పాటు ఎన్ఆర్ఇ (నాన్ రెసిడెంట్ ఎక్స్‌టర్నల్), ఎన్ఆర్ఒ(నాన్ రెసిడెంటన ఆర్డినరీ) వారు కూడా వినియోగించుకోవచ్చు. వీరికి 444 రోజుల స్కీమ్‌లో 7.15 శాతం వడ్డీరేటు వస్తుంది. అదే సమయంలో సీనియర్ సిటిజన్స్‌కు 375 రోజుల స్కీమ్‌లో 7.65 శాతం వడ్డీరేటు వస్తుంది. పెట్టుబడిదారులు ముందుగానే విత్ డ్రా లేదా క్లోజ్ చేసుకొనే వెసులుబాటు కూడా బ్యాంకు అందిస్తుంది. ఇటీవల బ్యాంకు తన టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను కూడా సవరించింది. సవరించిన రేట్లు సెప్టెంబరు 15 నుంచి అమల్లోకి వచ్చాయి. సాధారణ కస్టమర్లకు ఐడిబిఐ బ్యాంకు ఎఫ్‌డిలపై మూడు శాతం నుంచి 6.8శాతం వరకు వడ్డీరేటును అందిస్తుంది. ఇది 7 రోజుల నుంచి 5 సంవత్సరాలలో మెచ్యూర్ అవుతుంది. సీనియర్ సిటీజన్లకు వడ్డీరేటు 3.5శాతం నుంచి 7.3శాతం వరకు ఉంటుంది. ఐడిబిఐ బ్యాంకు భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసింది. బ్యాంకు స్థాపన 1964లో పార్లమెంటు చట్టం ప్రకారం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన అనుబంధ సంస్థగా జరిగింది.





జగ్గయ్యపేట మండలం గరికపాడు హైవే-65పై మోహరించిన పోలీసు బలగాలు

# ఏపి-తెలంగాణ సరిహద్దులో వాహనాలు తనిఖీ

### ఐటి ఉద్యోగులు తలబెట్టిన చలో రాజమండ్రిని అడ్డుకునేందుకు పోలీసుల మొహరింపు

### పట్టుబడని ఐటి ఉద్యోగులు- కనిపించని కార్ల ర్యాలీ

**జగ్గయ్యపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేయటంపట్ల ఐటి ఉద్యోగులు ఆదివారం చేయతలబెట్టిన ఛలో రాజమహేంద్రం (రాజమండ్రి) కార్యక్రమానికి పోలీసులు బ్రేకులు వేసేందుకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టినా ఐటి ఉద్యోగుల ఆచూకీ లభించలేదు. ఆంధ్రాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీచేస్తున్నామని, ఎక్కడికి ఎందుకు వెళ్తున్నారో పరిశీలిస్తామని, కార్ల ర్యాలీకి కూడా ఎలాంటి అనుమతులు లేవని పోలీసులు ముందస్తు హెచ్చరికలు చేసి భారీ ఎత్తున ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ఆంధ్రా సరిహద్దులోని గరికపాడు, అనుమంచిపల్లి గ్రామాల వద్ద జాతీయ రహదారి-65పై మోహరించారు. దాదాపు 200ల మంది పోలీసులు మోహరించారు. నందిగామ వరకు మొత్తం ఆరు చోట్ల పోలీస్ ఔట్‌పోస్టులు ఏర్పాటుచేశారు. అనుమంచిపల్లి వద్దగల కోల్డ్ స్టోరేజీ ఎదురుగా గల ఖాళీ స్థలాన్ని పోలీసులు శుభ్రంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ డిసిపి డాక్టర్ పి అజిత, నందిగామ ఇన్‌ఛార్జి ఏసిపి రమేష్, జగ్గయ్యపేట సిఐ ఎం జానకీరామ్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు మొహరించాయి. నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై పోలీస్ యాక్ట్ ప్రకారం నిందితులతోపాటు వారి ఉపయోగిస్తున్న వాహనాలపై కూడా కేసులు నమోదు చేస్తామని ఏసిపి రమేష్ హెచ్చరించారు. అయితే తనిఖీల్లో ఐటి ఉద్యోగుల వాహనాలు కన్పించక పోవటంతో పోలీసులు ఎవరిని అదుపులోకి తీసుకోలేదు, ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు. జగ్గయ్యపేట సిఐ జానకిరామ్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలతో తనిఖీలు చేశామని, ఐటి ఉద్యోగులుగాని, ర్యాలీగా కార్లు గాని రాలేదని అన్నారు.

# బ్రాహ్మణిని కలిసి సంఘీభావం తెలిపిన జనసేన నేతలు

### ప్రజాస్వామ్యం కోసం రెండు పార్టీలు కలిసి పోరాడాలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు ముమ్మాటికీ కక్ష సాధింపు చర్య అని జనసేన నేతలు అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు



చెందిన జనసేన నాయకులు, పలు నియోజకవర్గాల ఇంచార్జ్‌లు నారా బ్రాహ్మణిని కలిసి సంఘీభావం తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ నేతృత్వంలో వచ్చిన ఇంచార్జ్‌లు, నేతలు నారా బ్రాహ్మణిని కలిసి తమ మద్దతు ప్రకటించారు. రాష్ట్రంలో పరిస్థితులు రోజురోజుకూ దిగజారుతున్నాయని, రాక్షస పాలనపై ఉమ్మడి పోరాటం చేయాలన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎన్నడూ ఎవరూ చూడలేదన్నారు. చంద్రబాబుపై కేసు విషయంలో అన్ని డాక్యుమెంట్లు, రిపోర్టులు తాను పరిశీలించానని చంద్రబాబు తప్పు చేసినట్లు చిన్న ఆధారం కూడా ఎక్కడా లేదన్నారు. రాజకీయ కక్ష తప్ప ఈ కేసు మరొకటి కాదని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ స్థాయి విద్వేష రాజకీయాలు ఎప్పుడూ లేవని బ్రాహ్మణి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు లేవని గంజాయి, డ్రగ్స్ మాత్రమే ఉన్నాయని బ్రాహ్మణి అన్నారు. తెలుగుదేశం, జనసేన.. రెండు పార్టీల నుంచి సమన్వయ కమిటీ ఏర్పాటుపై లోకేష్ చర్చిస్తున్నారని తనను కలిసిన జనసేన నేతలకు ఆమె తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు రెండు పార్టీలు అన్నదమ్ముల్లా కలిసి పోరాడాలని బ్రాహ్మణి సూచించారు. స్వయంగా వచ్చి సంఘీభావం తెలిపిన జనసేన నేతలకు, అండగా నిలబడుతున్న పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఇంకోసారి ప్యాకేజీ స్టార్ అంటే.. చెప్పుతోనే సమాధానం

### అక్రమ కేసులకు జనసేన భయపడదు
### కోట్లు కొల్లగొట్టే నాయకులు మా పార్టీలో లేరు
### జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు ధ్వజం

**తిరుపతి(విద్య) సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** అప్పుల బాధతో బలవన్మరణానికి పాల్పడి మృతి చెందిన కౌలు రైతులకు ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల చొప్పున తన స్వంత డబ్బులను జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఇచ్చారు. అలాంటి వ్యక్తిని ఇంకోసారి ప్యాకేజీ స్టార్ అంటే అన్నవారిని చెప్పుతో కొడతామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు అన్నారు. స్థానిక చిగురువాడలోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ హాల్ నందు పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ అధ్యక్షతన శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రియాశీలక కార్యకర్తల సమావేశం జరిగింది. ఆదివారం జరిగిన సమావేశం అనంతరం నాగబాబు మీడియాతో మాట్లాడుతూ..తాను నటించే సినిమాకు వందల కోట్లు రెమ్యునరేషన్ తీసుకునే పవన్‌కు వేరే వాళ్లదగ్గర ప్యాకేజీ తీసుకోవాల్సిన అవసరం లేదనే విషయం వైసిపి వాళ్లు గుర్తుంచుకోవాలన్నారు.

ప్రజల సమస్యలపై పోరాడటానికి, ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించడానికే జనసేన ఆవిర్భవించిందన్నారు. అధికార పార్టీ పెట్టే అక్రమ కేసులకు జనసేన భయపడదన్నారు. భూములు దోచుకుంటేనో, స్కామ్‌లు చేశారనో జనసైనికులు కేసులు పెట్టించుకోలేదని, న్యాయం, ధర్మం కోసం పోరాటం చేస్తుంటే తమపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లాలో ప్రజాప్రతినిధులు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలను ఎదుర్కొనే ప్రయత్నంలో తమ నాయకులపై అనేక కేసులు పెట్టడం జరిగింది. అయినా తమ పోరాటం మాత్రం ఆగే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

అక్రమ కేసులో భాగంగా అరెస్టయ్యి రాజమండ్రి కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబును పవన్ కలిశాక రాబోవు ఎన్నికల్లో జనసేన-టిడిపి కలిసి వెళ్లాలని పవన్ భావించి బహిరంగ ప్రకటన చేయడం జరిగింది. అయితే ఎవరు సిఎం అవ్వాలనే ఆలోచన కంటే ముందు ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ముందుకెళుతున్నా మన్నారు. తమకు పార్టీ ప్రయోజనాల కంటే కూడా మొదట రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. జనసేనలో కోట్లు కొల్లగొట్టే నాయకులు లేకపోవడం తమ అదృష్టమన్నారు. ఒకరు దెబ్బ తింటే వారిని తొక్కేసి పైకి రావాలని జనసేన ఎప్పటికీ ప్రయత్నం చేయదని పునరుద్ఘాటించారు. అవకాశవాద రాజకీయాలు, శవ రాజకీయాలు, నీచ రాజకీయాలు జనసేన ఎప్పటికీ చేయదన్నారు.

జనసేనలో 99 శాతం మంది పవన్ మాటకు కట్టుబడి ఉన్నారని, టిడిపి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని రానున్న ఎన్నికలకు సమాయత్తం కావడానికి ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్, జనసేన పిఏసి సభ్యుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు

డా॥పసుపులేటి హరిప్రసాద్, ఆస్ట్రేలియా కో-ఆర్డినేటర్ కొలికొండ శశిధర్, తిరుపతి ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, లీగల్‌సెల్ అధ్యక్షుడు అమర్ నారాయణ, పూతలపట్టు నాయకులు తులసిప్రసాద్, శివయ్య, పలమనేరు నుండి పసుపులేటి దిలీప్, చిత్తూరు నుండి కవిత, యశ్వంత్, దయరాం, శరవణ, పీలేరు నుండి బెజవాడ దినేష్, కలప రవి, బాటసారి, పుంగనూరు నుండి చిన్న రాయల్, రమణ, కుప్పం నుండి రామ్మూర్తి, మునెప్ప, వామన మూర్తి, తంబళ్లపల్లి నుండి బాబు, సాయి, రెడ్డెప్ప, పెద్ద ఎత్తున కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి

### ● పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

**చిత్తూరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై నాయకులు, క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు దృష్టి కేంద్రీకరించాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు. చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, బిల్డింగ్ అసెట్స్ కమిటీ ఛైర్మన్ దేవకుమార్‌రెడ్డిలు అసెంబ్లీ సమన్వయ కమిటీ కన్వీనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలపై మండల, పట్టణ, నగర కాంగ్రెస్ కమిటీలతో సమీక్షా సమావేశం నిర్వహించి పార్టీ కమిటీలు నియామకంకు శ్రీకారం చుడ్తామన్నారు. అక్టోబర్ 4వ తేదీ పిసిసి అధ్యక్షుడు చిత్తూరు, కాణిపాకం పర్యటనకు వస్తుండటంతో ఆ సమయంలో నియోజకవర్గ, మండల, పట్టణ కమిటీలు ఖరారు చేయడానికి చర్యలు తీసుకొంటామన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శిధిలావస్థలో వుండటంతో కొత్త భవనం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని దేవకుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

### మహిళా బిల్లులో ఒబిసిలకు అన్యాయం

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంటులో ఇటీవల ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో ఓబీసీలకు తీరని అన్యాయం జరిగిందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటు మహిళా బిల్లును ప్రస్తుతం ఆమోదించినప్పటికీ ఇప్పట్లో ఈ చట్టం అమలులోకి వచ్చే అవకాశం లేదన్నారు. దేశ వ్యాప్తంగా జనగణన పూర్తయిన అనంతరం మాత్రమే ఈ మహిళా బిల్లు అమలులోకి రానుందన్నారు. మహిళా బిల్లులో అందరికీ న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ సైతం మహిళా రాజకీయ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఆమోదం కోసం పలుమార్లు ప్రయత్నించిందని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో నియోజవకర్గ పార్టీ కన్వీనర్లు టిక్కి రాయల్, పార్థసారధిరెడ్డి, పోటుగారి భాస్కర్, పూతలపట్టు ప్రభాకర్, సోదం నరసింహులు, ఆర్.బాబు, కలికిరి నారాయణ, పిసిసి సభ్యుడు ధనంజయనాయుడు, నాయకులు రామచంద్ర, మధుకుమార్, నరేష్, విజయ్‌కుమార్, సురేష్ అక్బర్, షాధిక్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో భద్రత గాలిలో దీపమే!?

### డిప్యుటేషన్ అధికారులను సాగనంపండి: నవీన్‌కుమార్‌రెడ్డి

**తిరుపతి, సెప్టెంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో భద్రత ఏ పాటిదో ....బ్రహ్మోత్సవాల వేళ అత్యంత భద్రత ఉన్న రోజునే ఏకంగా విద్యుత్ ధర్మరథం బస్సును చోరీచేసుకెళ్ళడం



చూస్తుంటే తిరుమల భద్రత గాలిలోదీపమేనని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ పి.నవీన్ కుమార్‌రెడ్డి ఎద్దేవాచేశారు. టిటిడిలో లక్షమంది భక్తులు వస్తున్న చోట అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగులు కొందరైతే డిప్యూటేషన్‌పై వచ్చి ఏళ్ళతరబడి తిష్టవేసి స్వామివారి నిధులను ,సేవలను వినియో గించుకుని పెత్తనం చలాయిస్తున్న వారు కొందరని మండిపడ్డారు. దీర్ఘకాలంగా తిష్టవేసిన వివిధ శాఖల్లోని కొందరు అధికారులు శ్రీవారి ఆలయం భద్రత, భక్తుల రక్షణ గాలికొదిలేశారని విమర్శించారు. ఏకంగా బస్సునే ఎత్తుకెళ్లినా భద్రత విభాగం సిబ్బంది గుర్తించలేదంటే నిర్లక్ష్యం, వైఫల్యం ఎక్కడుందనేది శ్రీవారి భక్తులు ఆందోళన చెందుతున్నారన్నారు. టిటిడిలో ఐఏఎస్ అధికారులను ఇఒగా నియమించి, టిటిడి వ్యవస్థను గాడిన పెట్టాల్సిన ప్రభుత్వం తమవారికి అందలం కట్టబెడితే రేపు ఆలయంలో ఏదేని ఘటనలు జరిగినా బాధ్యులెవరని ప్రశ్నించారు. భద్రతపై టిటిడి అధికారులు నిర్లక్ష్యంగా ఉండటమేనని నవీన్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. అత్యంత భద్రత నడుమ జరుగుతున్న దేవుని బ్రహ్మోత్సవాల వేళ ఆదివారం తెల్లవారూజామున భక్తులను ఉచితంగా తరలించే విద్యుత్ ధర్మరథం(విద్యుత్ బస్సు)చోరీకి గురవడం ఆందోళన కలిగించే విషయమన్నారు.

# పుణ్యక్షేత్రంలో అంగరంగవైభవంగా వినాయక నిమజ్జనం

### ● యువకుల ఉత్సాహం: పట్టణంలో సంబరాలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆదివారం వినాయక నిమజ్జనం కార్యక్రమాలు అంగరంగవైభవంగా జరిగాయి. గత సోమవారం వినాయక చవితి సందర్భంగా పట్టణంలో సుమారు 200చోట్ల వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసారు. గత మూడేళ్ళ పాటు స్థబ్దతగా సాగిన వినాయకుని పండగ ఈ ఏడాది యువకుల్లో ఉత్సాహం చోటు చేసుకుంది. గతంలో మట్టి బొమ్మలతోనే నిర్వహించిన పండగా ఈ ఏడాది ఎక్కడ చూసినా యువకులు 20 నుంచి 25 అడుగుల ఎత్తు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఏడు రోజుల పాటు పూజలు జరిపిన వినాయకులను ఆదివారం సాయంత్రం నుంచి నిమజ్జనానికి తరలించారు. ఈ ఏడాది కూడా సమీపంలోని తెలుగుగంగ కాలువలో నిమజ్జనం కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. పట్టణంలో ఏర్పాటు చేసిన పలు చోట్ల వినాయ విగ్రహాలను మూడవ రోజు నిమజ్జనం జరిపారు. ఈ నేపధ్యంలో పోలీసులు నిర్వాహకులకు తాకీదులు జారి చేసారు.

### గ్రామోత్సవ సంబరాలు

ఆదివారం పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో సంబరాలు చోటు చేసుకున్నాయి. కొందరు నిర్వాహకులు డిజె సౌండ్ సిస్టంను ఏర్పాటు చేయగా కొందరు బ్యాండుమేళాలను ఏర్పాటు చేసారు. యువకులు రంగులు చల్లుకుంటూ ఆడుతూ పాడుతూ గణపయ్యను నిమజ్జనానికి తరలించే కార్యక్రమాలను చేపట్టారు. పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో కూడా సంబరాలు మిన్నుముట్టాయి. ఈ సందర్భంగా ఆదివారం యువకులు, నిర్వాహకులు వినాయకుని ప్రతిష్టించిన స్థావరాల వద్ద భారీ ఎత్తున అన్నదానాలునిర్వహించారు. ఆదివారం ముత్యాలమ్మగుడివీధిలోని చేపల మండీ వీధి, కుమ్మర వీధి, సంతమైదానం, ఓటేరు కాల్వలోని దక్షిణం, ఉత్తర భాగాల్లో ప్రతిష్టించిన వినాయకులను నిమజ్జనానికి తరలించారు. కాగా గాంధీవీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమం ఓ ప్రత్యేకత సంతరించుకుంది. అన్ని వినాయకులను పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో కన్నుల పండువగా సాగింది. ప్రతి వినాయక కమిటి పులిహోర, సుండల్ ప్రసాదాలను భక్తులకు అందిస్తూ ముందుకు సాగారు.



నిమజ్జనానికి తరలిస్తున్న వినాయకుడు

### 26న మరికొన్ని నిమజ్జనాలు

శ్రీకాళహస్తిలో వినాయక చవితి సంబరాలకు వన్నెతెచ్చిన బేరివారి మండపం వద్ద వినాయకుని అలాగే పెండ్లిమండపం వద్ద ఏర్పాటు చేసిన రాహుకేతుదోష నివారణ వినాయకుని ఈ నెల 26 నిమజ్జనానికి తరలించేటట్లు సమాచారం అందింది.

### చెంచాలే నేతలయితే..

### బ్లూవింగ్స్ ఫౌండేషన్ రాష్ట్ర స్థాయి సదస్సు

**విజయవాడ :** బ్లూ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెంచాలే నేతలయితే.. ..? అనే అంశంపై ఆదివారం బ్లూవింగ్స్ ఫౌండేషన్ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు.. ఆది వారం మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో సతీష్ చందర్ మాట్లాడుతూ గాంధీకి అంబేద్కర్‌కి మధ్య జరిగిన ప్రజా ఒడంబడికల వల్ల ఎస్సీ ఎస్టీలు తమ నిజమైన ప్రతినిధిని ఎన్నుకునే విదానం మార్పు చెంది, నేటి మనువాద అగ్రకుల పార్టీలు దళిత బహుజనుల పట్ల చేస్తున్న కుల రాజకీయాలకు చరమగీతం పాడాలంటే అంబేద్కర్ రాజకీయ శక్తిగా ఏ విధంగా ఎదగడానికి కృషి చేసింది. కాన్షిరామ్ నేటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ శక్తిగా ఎదిగి దళిత బడుగు జనులకు రక్షణ కవచంగా పనిచేశారో వివరించారు. ఈ రాష్ట్రస్థాయి సదస్సులో ఎపి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ట్రెజరర్ రాజేష్ బాబు, ఎపి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రత్నపుదీన్ తదితరులు పాల్గొన్నారు.

# గజవాహనంపై అలరించిన లంబోదరుడు



అర్చకస్వాముల పూజలందుకుంటున్న అలంకారభూషితులైన స్వామి, అమ్మవార్లు

**కాణిపాకం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు గజ వాహనం(ఏనుగు)పై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం లో ఈనెల 18 నుండి జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గజవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం వన్నియర్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం శోభాయమానంగా అలంకరించి ప్రత్యేకపూజలతో ధూపదీపనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి రాత్రి అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చస్వాముల పూజలందుకున్న సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు రంగు రంగుల విద్యుద్దీపాలు, వివిధ రకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన గజవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతిసాగర్‌రెడ్డి,. ఎంపీటీసీ సుధీర్, ఆలయ అధికారులు, ఉత్సవఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలి

### ● ఎన్నారైలందరూ ఆయనకు అండగా ఉంటాం ● ఎన్నారై టిడిపి నేత కోమటి జయరామ్

**అమరావతి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాను బేషరతుగా విడుదల చేయాలని ఎన్నారై టిడిపి నేత కోమటి జయరామ్ డిమాండ్ చేశారు. ఎన్నారైలందరం చంద్రబాబుకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఆదివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజకీయ కక్షతో చంద్రబాబును అరెస్టుచేసి అంతర్జాతీయంగా జగన్‌రెడ్డి తెలుగువారి ప్రతిష్టను దిగజార్చారన్నారు.. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ తెచ్చారని దుయ్యబట్టారు.. ప్రపంచంలో తెలుగువారు గర్వపడేలా చేసిన చంద్రబాబు ఖ్యాతిని దిగజార్చాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు.. తెలుగుజాతిని ప్రపంచ పటంలో పెట్టిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు.. ఒకపుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో 100 తెలుగు కుటుంబాలు ఉండేవని, చంద్రబాబు చలవతో ఆ కుటుంబాలు కాస్త లక్షకు చేరుకున్నాయని తెలిపారు. అమెరికాలోఉండే తెలుగువారికి మంచి జీవితాన్ని ప్రసాదించినందుకు వారంతా చంద్రబాబును దేవుడిలా కొలుస్తారని చెప్పారు.. మచ్చలేని వ్యక్తికి మచ్చ ఆపాదించాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.. ఎన్నారైలందరూ చంద్రబాబుకుఅండగా ఉంటారని, వారంతా కలిసికట్టుగా మాతృదేశంపై అభిమానాన్ని చాటుకోవాలని అన్నారు. వైకాపా ప్రభుత్వం చంద్రబాబుపై లేని కేసును ఆపాదించి, అనవసరంగా ఆయన్ని అక్రమంగా అరెస్టు చేసిందని అన్నారు. చంద్రబాబు అరెస్టు వైకాపా పతనానికి నాంది అని అన్నారు. పిరికిపంద జగన్ చంద్రబాబుకు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న జనాదరణను చూసి ఓర్వలేక అరెస్టు చేయించారన్నారు. బాబు అరెస్టును నిరసిస్తూ అమెరికాలోని తెలుగువారంతా నిరసన ప్రదర్శనలు చేశారనితెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో చంద్రబాబుచే ప్రతిఫలం పొందిన ప్రతిఒక్కరూ ఆయన అరెస్టును ఖండిస్తున్నారని అన్నారు. బాబు అరెస్టు తెలుగుజాతికి అవమానకరం అని వ్యాఖ్యానించారు. ప్రవాసాంధ్రులంతా చంద్రబాబు విడుదలకు కట్టుబడి ఉన్నారని, ప్రపంచంలోని ప్రతిదేశంలో 10శాతం మంది తెలుగువారున్నారంటే అది చంద్రబాబు కృషే అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉన్న తెలుగువారంతా ఏకమై జగన్‌రెడ్డిని తరిమికొట్టటం ఖాయమని అన్నారు..10వేల మైళ్ల దూరంలో ఉన్న ఎన్నారైలకు చంద్రబాబు అంటే ఎంతో ప్రేమ, అభిమానం, గౌరవం అని అన్నారు. మాతృదేశం, స్వరాష్ట్రంపైఅభిమానం చూపాలని ఎన్నారై సోదరులందరినీ కోరుతున్నట్టు కోమటి జయరామ్ వివరించారు.



కోమటి జయరామ్ (ఫైల్)

### 'మేము సైతం బాబుకోసం'

### స్విట్జర్లాండ్, హాకాంగ్, డల్లాస్ టిఎక్స్‌లో తెలుగు ప్రజల ప్రదర్శన

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సంఘీభావంగా 'మేము సైతం బాబు కోసం' అంటూ సిట్జర్లాండ్‌లోని తెలుగు ప్రజలునినదించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు..తెలుగు ప్రజల అభ్యున్నతికి చంద్రబాబు సేవ వెలకట్టలేనిదని అన్నారు. ఆయన వల్ల ఎంతోమంది విద్యార్థులు ఈ రోజున దేశ,విదేశాల్లో సెటిల్ అవ్వటమే కాకుండా మరలా ఆయన ఇచ్చిన జన్మభూమి కోసం మేము సైతం అనే నినాదాన్ని సొంత ఊళ్లకి బూరివిరాళాలు ఇచ్చారని కొనియాడారు.. ఒక్కటి మాత్రం చెప్పగలమని అంతిమ విజయం ధర్మానిదే అని అన్నారు. చంద్రబాబు ఎప్పటికీ నిజాయితీకి నిలువటద్దం అంటూ అందరూ నినదించారు. ఆంధ్రరాష్ట్రంలో శాంతి భద్రతలు కానీ, పెట్టుబడులు కానీ ఈ సైకోజగన్ పాలనలోఎప్పటికీ రావని అన్నారు. ఆయనకు అధికారం ఇస్తే గంజాయి, మందు, పేకాట ఇవే ఆయన యువతకు తెచ్చే గొప్ప పనులు అన్నారు. అదే చంద్రబాబు వస్తే పెట్టుబడులు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని ముక్తకంఠంతో సైకో పోవాలి బాబు రావాలి.. ఆంధ్ర భవిష్యత్తు బాగుపడాలని అన్నారు.

### హాంకాంగ్‌లో 'బాబుతో నేను' అంటూ తెలుగు ప్రజల ప్రదర్శన

హాకాంగ్‌లో తెలుగువారు 'బాబుతో నేను' అంటూ ప్రదర్శన చేశారు. తెలుగుదేశంతోమేం ఉన్నామని, మాకు ఉన్నత జీవితానికి పరిస్థితులుకల్పించిన పరిపాలన భావితరాలవారికి అందాలని, తెలుగు వారు ఎక్కడున్నా గర్వంగా బతకాలని అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని నినదించారు.

### డల్లాస్ టిఎక్స్‌లో ఎన్నారైల క్యాండిల్ ర్యాలీ

ఎపి మాజీ సిఎం చంద్రబాబు అరెస్టును డల్లాస్ టిఎక్స్‌లోతెలుగు ప్రజలు ఖండించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఈమేరకు నినాదాలు చేశారు.. పెద్దఎత్తున తెలుగు ప్రజలు, వారికుటుంబ సభ్యులు చంద్రబాబుకు మద్దతుగా నినాదాలుచేశారు. బాబును వెంటనే విడుదల చేయాలని నినదించారు.




డల్లాస్ టిఎక్స్‌లో చంద్రబాబుకు మద్దతుగా భారీ ర్యాలీ

# విఘ్నాలు, విభేదాల నుంచి కాపాడే దేవుడు వినాయకుడు

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఎస్.ఢిల్లీరావు



**విజయవాడ, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** మనిషి జీవితంలోనే కాదు, సమాజంలోను ఎటువంటి విఘ్నాలు, విభేదాలు తలెత్తకుండా కాపాడే దేవుడు వినాయకుడనే నమ్మకం ప్రజలదని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. తరతరాలుగా భారతీయ జీవనంలోను, సంస్కృతిలోను ఈ విశ్వాసం ఉందన్నారు. అందు వలనే.వినాయకుడిని కులమతాలకు అతీతంగా అందరు ఆరాధిస్తారన్నారు. ఇది భారతీయ సంస్కృతిలోని భిన్నత్వంలో ఏకత్వంలోని నిదర్శనమన్నారు. మానత్వం, మమతాను బంధాలకు మూర్తి రూపమే విఘ్నేశ్వరుడన్నారు. తాడేపల్లి. విజయవాడ క్లబ్‌రోడ్‌లోని గౌతమి రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్‌లో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో ఆదివారం జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పాల్గొన్నారు. స్వామి వారికి బెంగుళూరు వంకాయలతో తయారు చేసిన మాలను వేసి నీరాజనాలు సమర్పించారు. ఆయనకు పట్టువస్త్రాలు బహూకరించారు. తెలుగు ప్రజలు కుల, మతాలను విస్మరించి సమిష్టిగా పండుగలను జరుపుకుంటారన్నారు.

# మూసి, ఈసా నదులపై ఫోర్‌లేన్ బ్రిడ్జిలు

## రూ.168కోట్లతో హెచ్ఎండిఎ ఆధ్వర్యంలో ఐదు బ్రిడ్జిల నిర్మాణం

## నేడు బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** రాజధాని నగరం పౌరులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మూసి, ఈసా నదులపై బ్రిడ్జిల నిర్మాణ పనులు త్వరలో సాకారం కానున్నాయి. హైదరాబాద్ ఔటర రింగ్ రోడ్డు లోపల పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ప్రజా మౌలిక అవసరాలకు సరిపడా ప్రజ రవాణ వ్యవస్థలో మున్సిపల్ పరిపాలన పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కెటిఆర్ సామర్థ్యంతో ఎంఎయుడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ, హెచ్ఎండిఎ కమిషనర్ అరవింద్ కుమార్ పర్యవేక్షణలో గణనీయమైన మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మూసినదిపైనా, ఈసా నదిపై బ్రిడ్జిల నిర్మాణానికి అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. మూసి, ఈసా నదులపై 14 బ్రిడ్జిలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కరోనా వల్ల రెండు సంవత్సరాల పాటు ఎదురైన పరిస్థితుల కారణంగా మూసి, ఈసా నదులపై వంతెనల నిర్మాణ కార్యాచరణ జాప్యం చోటు చేసుకుంది. హెచ్ఎండిఎ ఆధ్వర్యంలో మూసిపై మూడు, ఈసాపై రెండు చోట్ల బ్రిడ్జిల నిర్మాణ జరగనుంది. ఐదు బ్రిడ్జిలలో భాగంగా రూ.42కోట్లతో ఉప్పల్ భగాయత్ వద్ద, రూ.35 కోట్లతో ప్రతాపసింగారం-గౌరెల్లివద్ద, రూ.39కోట్లతో మంచిరేవుల వద్ద, రూ.32కోట్లతో బుద్వేల్ ఐటి పార్కు సమీపంలో ఈసా నదిపై, రూ.20 కోట్లతో బుద్వేల్ ఐటి పార్కు పార్కు సమీపంలో నిర్మాణం చేపట్టనున్నారు. ఉప్పల్ భగాయత్, ప్రతాపసింగారం ప్రాంతాల్లో సుమారు 210 పొడవున మూసిపై నాలుగు లైన్ల నిర్మాణం జరగనుంది.యేదాదిన్నర కాలంలో వీటిని నిర్మాణ్నారు.ఈ పనులకు మంత్రి కెటిఆర్ సోమవారం శంకుస్థాపనచేయనున్నారు.వంతెల నిర్మాణం పూర్తయితే ప్రయాణంసమయం సులభతరం ప్రయాణదూరం, సమయం గణనీయంగా తగ్గుతుంది.

# ప్రారంభానికి సిద్ధమైన దుర్గం చెరువు ఎస్‌టిపి

## ఏర్పాట్లు పూర్తి చేసిన జలమండలి

## నేడు ఎస్‌టిపిని ప్రారంభించనున్న మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** జలమండలి నిర్మిస్తున్న దుర్గం చెరువు మురుగునీటి శుద్ధి కేంద్రం ప్రారంభానికి సిద్ధమైంది. పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు సోమవారం ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లను జలమండలి అధికారులు పూర్తిచేశారు. విశ్వనగరంలో భాగంగా సిఎం కెసిఆర్ ముందు చూపు సంస్కరణలు, మంత్రి కెటిఆర్ మార్గదర్శనంలో పలు కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇప్పటికే దుర్గం చెరువుపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జి మంచి పర్యాటక కేంద్రంగా నిలిచింది. అక్కడ ఏర్పాటు చేసిన పార్కును సైతం పర్యాటకులను ఆకట్టుకుంటుంది. దీంతో ఆ చెరువు పరిరక్షణను సైతం ప్రభుత్వం నడుంబిగించింది. చెరువులో మురుగునీరు చేరి కలుషితం కాకుండా జలమండలి ఆధ్వర్యంలో అక్కడ మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని సైతం నిర్మించారు. దీని వల్ల చెరువు కాలుష్య రహితంగా ఉంటుందన్నారు. ఏడు ఎం ఎల్‌డిల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ఎస్‌టిపి ఇప్పటికే నిర్మాణం పూర్తయి, ట్రయల్ రన్ ప్రక్రియ సైతం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉంది. హైదరాబాద్ నగరంలో రోజు ఉత్పన్నమయ్యే మురుగునీటిని వందశాతం శుద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎస్‌టిపిల ప్రాజెక్టు చేపట్టింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మూడు ప్యాకేజీలలో మొత్తం 31 కొత్త మురుగునీటి శుద్ధి కేంద్రాలను నిర్మిస్తున్నారు. నగరంలో మురుగునీటి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. నగరంలో రోజు ఉత్పన్నమయ్యే మురుగునీటి వందశాతం శుద్ధి చేయడానికి సంకల్పించింది. దీని కోసం రూ. 3866.41కోట్ల వ్యయంతో 1259.50 ఎంఎల్‌డి సామర్థ్యం గల కొత్తగా 31 మురుగునీటి శుద్ధి కేంద్రాలను నిర్మించ తలపెట్టింది. వీటి నిర్మాణ బాధ్యతను జలమండలి చూసుకుంటుంది. మూడు ప్యాకేజీలలో ఐదు సర్కిల్లో నిర్మిస్తున్నారు. అధునాత సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టరన టెక్నాలజీ పరంగా నిర్మాణం జరుగుతుంది. ఈ నిర్మాణం పూర్తయితే రోజు ఉత్పన్నమయ్యే 100శాతం శుద్ధి చేసే తొలి నగరంగా దక్షిణాసియాలోనే హైదరాబాద్ చరిత్ర సృష్టించనుంది. నగరంలో ప్రతి రోజు 1950 ఎంఎల్‌డిల మురుగునీరు ఉత్పన్నమవుతుంది. ఇది జిహెచ్ఎంసి ప్రాంతంలో 1650 ఎంఎల్‌డిగా ఉంది. ఇప్పటికే 25 ఎస్‌టిపిల ద్వారా 772 ఎంఎల్‌డి మురుగునీటిని 46శాతం శుద్ధి చేస్తున్నారు. ఇది దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే అధికం. మిగిలిన 878 ఎంఎల్‌డి మురుగునీటిని శుద్ధి చేయడానికి రూ.3866.41 కోట్ల వ్యయంతో కొత్తగా 31 ఎస్‌టిపిల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టింది. 2036 సంవత్సరం వరకు రాబోయే కాలంలో ఉత్పన్నమయ్యే మురుగునీటిని సైతం శుద్ధి చేయనున్నారు. అధునాతన విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో వీటిని నిర్మిస్తున్నారు.

# కాంగ్రెస్‌లో ఉదయ్‌పూర్ పీటముడి

## మా సీట్లు మాకే కావాలని పెరిగిన బిసి స్వరం, సెప్టెంబర్ చివరలో మారోమారు స్క్రీనింగ్ కమిటీ సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబర్24,ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దింపే అభ్యర్థుల ఎంపికకు ఉదయ్‌పూర్ డిక్లరేషన్ పీటముడిగా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసేందుకు బిసిలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని బిసి నేతల డిమాండ్ చేసే స్వరం పెరిగింది. మహిళా రిజర్వేషన్ సందర్భంగా లోక్‌సభలో జరిగిన చర్చల్లో రాహుల్ గాంధీ ఓబిసి కోటా ప్రస్థావన చేయడంతో కాంగ్రెస్ బిసి నాయకులు ఉదయ్‌పూర్ డ్లికేరేషన్‌కు అనుగుణంగా మా సీట్లు మాకు కేటాయించాలని ఆదివారం గాంధీ భవన్ వేదికగా బలంగా వినిపించేందుకు ప్రయత్నం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో రెండు, అసెంబ్లీ ఎన్నికల్లో 34 సీట్లు కేటాయించాలని బిసిలు కోరుకుంటున్నారు. తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలనే పట్టుదలతో వున్న ఏఐసిసి సామాజిక కోణం కంటే సర్వేలో వెల్లడైన బలాబలాల ప్రకారమే అభ్యర్థులను ఖరారు చేయాలనే దిశగా వుందని కాంగ్రెస్ వర్గాల చర్చల సారంశం బట్టి తెలుస్తున్నది.

అయితే ఇటీవల స్క్రీనింగ్ కమిటీలో పది మంది బిసిపేర్లను మాత్రమే కేంద్ర ఎన్నికల కమిటికి పంపడంతో బిసిలలో అనిశ్చితి నెలకొంది. బిసిలకు ప్రాధాన్యత ఇస్తామని ముందు నుంచి చెప్తూనే ఉన్నా అధికార పార్టీ అభ్యర్థిని ఎదుర్కొనే అంగ ఆర్థిక బలం లేకపోవడంతో టికెట్లు ఇచ్చి ప్రయోగం చేయడం ఇబ్బందిగా మారింది. సర్వేల ప్రాతిపదికన పార్టీ విధేయత ఇతర కోణాలతో బిసి అభ్యర్థుల పేర్లు ఖరారు చేసినట్లు సమాచారం. కొంత మంది బిసిలను బుజ్జగించి నామినేటెడ్ పదవులు ఆశచూపి స్వచ్ఛందంగా పోటీ నుంచి తప్పించ దానికి పార్టీ వ్యవహారాల మంత్రి మాణిక్‌రావ్ ఠాక్రే సోమవారం సమావేశం కానున్నట్లు తెలిసింది. ఒక్క బిసి నాయకులు మాత్రమేకాదు పోటీ అధికంగా వున్న నియోజక వర్గాల్లో అభ్యర్థులను బుజ్జగించే ప్రయత్నం చేయనున్నారు.

ఈ భేటి సత్ఫలితాలు ఇస్తే 28న లేదంటే 29న స్క్రీనింగ్ కమిటీ సమావేశం ఢిల్లీలో జరిపే అవకాశం వుంది. ఈ భేటి అనంతరం మెజార్టీ స్థానాలను ఏకాభిప్రాయం తీసుకొని సిఈసి ఆమోదంతో ఒకే సారి జాబితాను విడుదల చేసే అవకాశం వుంది. కొంతఆలస్యమైనా సామాజిక సమతుల్యం సాధిస్తూ జాబితాను విడుదల చేసే అవకాశం వుంది.

# సైబరాబాద్‌లో పోలీసులకు పట్టుబడ్డ వాహనాల వేలం

## పోలీసు శాఖకు రూ.6.75 కోట్ల ఆదాయం

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** సైబరాబాద్ పోలీసు విభాగం ఆయా పోలీసు స్టేషన్లలో ఏళ్ల తరబడి వున్న ద్విచక్ర, ఇతర వాహనాలను వేలంలో విక్రయిం చింది. ఈ సందర్భంగా ఆరు కోట్ల 75 లక్షల రూపాయల ఆదాయం సమకూరిందని కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. మొత్తం 13 విడతల్లో 12 వేల వాహనాలను వేలం వేశామని ఆయన మీడియాకు తెలిపారు. మరోవైపు ఆయా పోలీసు స్టేషన్లలో ఏళ్ల తరబడి వివిధ కేసుల్లో వున్న 5750 వాహనాల విషయంలో వాటి యజమా నులకు మూడుసార్లు నోటీసులు జారీ చేశామని, త్వరలో వాటిని కూడా వేలం వేస్తామని ఆయన తెలిపారు. ఇదే సమయంలో ఇంకో 4500 వాహనాలు ఆయా ప్రాం తాల పోలీసు స్టేషన్లలో వున్నాయని వీటి యజమానులకు కూడా త్వరలో నోటీసులు ఇస్తామని కమిషనర్ వెల్లడించారు. వాహనాలకు సంబంధించిన వివరాలను సైబ రాబాద్ పోలీసు వెబ్‌సైట్‌లో వుంచామని ఆయన తెలిపారు. వీటిపై అభ్యంతరాలు వున్న వారు ఆరు నెలలలోపు తమ వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాల తో సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

# జీవో 317 బాధితుల సమస్యను పరిష్కరించాలి: టిఎస్ యుటిఎఫ్

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జీవో 317 అమలు కారణంగా స్థానికతను కోల్పోయి ఇతర జిల్లాలకు బలవంతంగా బదలీ చేయబడిన ఉపాధ్యాయులు గత రెండు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారని టీఎస్ యూటీఫ్ తెలిపింది. బాధితులు ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా, ఆందోళనలు చేపట్టినా పట్టించుకోవడం లేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి విమర్శించారు. రాష్ట్రంలో 22వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ డీఎస్‌సీలో 5089 పోస్టులు మాత్రమే నోటిపై చేశారు కనుక మిగిలిన ఖాళీల్లో వీరిని బదలీ చేసే వీలుంటుందన్నారు. కనుక ప్రభుత్వం 317 అమలు వలన స్థానికత కోల్పోయిన వారిని, స్పౌజ్ ఉపాధ్యాయులందరినీ బదలీ చేసి సమస్యకు ముగింపు పలకాలని కోరారు. బాధితులు తమ సమస్యను చెప్పుకోవడానికి ప్రగతి భవన్ వద్దకు వచ్చిన ఉపాధ్యాయులను అరెస్టు చేసి రాత్రి వరకు పోలీస్ స్టేషన్లలోనే నిర్బంధించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.



ఆరేటే హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

# ప్రత్యేకమైన ప్రివెంటీవ్ మెడిసిన్ సెంటర్

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఆరేటే ప్రైవేటు ఆసుపత్రిని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ఆదివారం ప్రారంభించారు. మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిగా నిర్వహించనున్నారు. హాస్పిటల్‌లో ఇంటర్నల్ మెడిసిన్, న్యూరో సైన్సెస్, గైనకాలజీ మరియు ప్రసూతి, ఆర్థోపెడిక్స్, రీనల్ సైన్సెస్ వంటి స్పెషాలిటీలతో ఆసుపత్రిని ప్రారంభించారు. ప్రివెంటీవ్ హెల్త్, కార్డియాక్ సైన్సెస్, ఆంకాలజీ, క్రిటికల్ కేర్, గ్యాస్ట్రోసైన్సెస్, పల్మోనాలజీ అండ్ రెస్పిరేటరీ డీసీజెస్‌తోపాటు ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ సర్వీసెస్‌ను ఆసుపత్రిలో కొనసాగించనున్నారు. ఆరేటే హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల మాట్లాడుతూ వైద్యం మరియు అనుభవం కలయిక ఆరేటే హాస్పిటల్స్‌ను సానుకూలత సామర్థ్యం మరియు నైపుణ్యం కలిగిన ప్రదేశంగా ఆసుపత్రిని ఏర్పాటు చేసిందన్నారు. ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరక్టర్ వాసు గుత్తా మాట్లాడుతూ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్యసదుపాయమని, ఆరోగ్య సంరక్షణకు మించిన సంరక్షణ కల్పించనున్నట్లు తెలిపారు.

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి

## నేటి నుంచి విధులు బహిష్కరించి సమ్మెకు వెళ్తున్న అధ్యాపకులు

## తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జెఎసి నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ డిమాండ్ చేసింది. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ నేటి(సోమవారం) నుంచి విధులను బహిష్కరిస్తున్నట్టు జేఏసీ ఛైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధన తెలిపారు. ఆదివారం జేఏసీ సమావేశం జరిగిందని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. గత 143 రోజులుగా వివిధ రూపాల్లో యూనివర్సిటీల్లో నిరసన కార్యక్రమాలను చేశామని అయినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఇప్పటికే అనేకసార్లు యూనివర్సిటీ అధికారులను, ప్రభుత్వ అధికారులను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితోపాటు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రిని కూడా కలిసినట్టు వారు తెలిపారు. ఎంత మందిని కలిసి ఎన్ని రకాలుగా అభ్యర్థించినప్పటికీ ఫలితం లేకపోవడంతో నేటి(సోమవారం) నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ అధ్యాపకులు సమ్మెకు వెళుతున్నట్టు శ్రీధర్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని, పాలిటెక్నిక్ కాలేజీల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసినట్టు 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న 1445మందిని కూడా రెగ్యులరైజ్ చేయాలని శ్రీధర్ కుమార్ డిమాండ్ చేశారు.

# కిషన్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకో

## భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి హితవు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:** మహిళా రిజర్వేషన్ బిల్లు ఓటింగ్ జరుగుతున్నపుడు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడం వల్ల మేము హాజరు కాలేకపోయామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలని భువనగిరి ఎంపి స్టార్ కంపైనర్ కొమటిరెడ్డి వెంకటరెడ్డి పత్రికా ప్రకటనలో హితవు చెప్పారు. మహిళా రిజర్వేషన్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇచ్చింది అని ఆయన గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు మా బిల్లు అని సోనియాగాంధీ ప్రకటన చేశారు. రాహూల్‌గాంధీ సోనియా గాంధీ మద్దతు ఇచ్చారని ఆయన తెలిపారు. మహిళా బిల్లు పాస్ అయేటప్పుడు 66 మందిబిజెపి ఎంపిలు గైర్హాజరైనారని ఎందుకు అయ్యారో వివరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. అనవసరంగా కిషన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయవద్దని ఆయన కోరారు. మహిళా రిజర్వేషన్‌బిల్లు వెంటనేఅమలు చేయాలని కోరామని ఆయన తెలిపారు. కేవలం ఎన్నికల కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చారని ఆయన అన్నారు. తెలంగాణ కోసం రాజీనామా చేయకుండా తప్పించుకుని పోయినకిషన్‌రెడ్డికి మాపై విమర్శలు చేసే నైతికతన లేదని ఆయన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బిసిల గురించి ఆలోచించే నాయకుడు ప్రధాని మోడీ: ఎంపి లక్ష్మణ్

## బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సోండి కుల సంక్షేమ సభలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** సోండికులాలకు సంబంధించి చిరకాల వాంఛతో పాటు దశాబ్దాలుగా రాష్ట్రంలో ఉన్న ఓబిసిల జాబితాలో లేరని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సోండి కుల సంక్షేమ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ పాలకులు,ప్రభుత్వాలు మారినా సమస్య తీరలేదన్నారు. 29 కులాలు దశాబ్దాలుగా లిస్టు పెండింగ్‌లో ఉందన్నారు. అహీర్ ఎన్‌సిబిసి చైర్మన్ అయిన తరువాత సమీక్షించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాంకేతికపరమైన అంశాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత 26 కులాలను బిసి కులాలను తొలగించారన్నారు. జాతీయ నాయకత్వం సోండి, శిష్ట కరణం కులాలను ఓబిసి లిస్టులో చేర్చడానికి సిద్దంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం అధికారులను సాంకేతిక సమస్యలు లేకుండా పంపాలంటూ కేంద్రం కోరిందన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనకు రూ.20వేల కోట్లు రూపాయలు కేటాయించారన్నారు. మోడి ఎస్సీ, ఎస్టీ, బిసిలను పట్టించుకున్న నాయకుడని, అందరూ మోడీకి అండగా ఉండలన్నారు.

# వైద్య, ఆరోగ్య శాఖలోని జిఓ142ను రద్దు చేయాలి

## నేడు కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు

## జీవో 142 రద్దు పోరాట కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలోని జీవో 142ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు(సోమవారం) రాష్ట్రంలోని అన్ని కలెక్టర్ కార్యాలయాల ముందు డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగులు ధర్నాలు చేపట్టనున్నారు. జీవో 142ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలోని డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్స్ అసోసియేషన్స్‌ల అధ్వర్యంలో జీవో 142రద్దు పోరాట రాష్ట్ర కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ పిలుపులో భాగంగా నేడు(సోమవారం) అన్ని కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేపట్టాలని నిర్ణయించినట్టు రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సాయిరెడ్డి, యాద నాయక్, శ్యాంసుందర్, వెంకటేశ్వర రెడ్డి, నెహ్రూ చంద్, రాబర్ట్ బ్రూస్ తెలిపారు. వైద్య, ఆరోగ్య రంగానికి గొడ్డలిపెట్టులాంటి జీవో 142ను వెంటనే రద్దు చేయాలని పోరాట కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మానవ వనరుల హేతుబద్దీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకుమెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడం కోసం చేయాలన్నారు. కానీ ప్రభుత్వం ఈ జీవోలో అలా చేయలేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగంలో అపారమైన అనుభవం ఉన్న క్షేత్రస్థాయిలో పనిచేసిన వారి నుంచి వివరాలను తీసుకోకుండానే జీవోనురూపొందించారని తెలిపారు. ప్రజలకు, వైద్యులకు ఇబ్బందికరంగా ఉన్న జీవో 142ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# పండిట్, పిఇటిలకు పదోన్నతులు కల్పించాలి

## ప్రభుత్వానికి పిఆర్‌టియు టిఎస్ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్తః తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న పండిట్, పీఈటీలకు పదోన్నతులను కల్పించాలని పీఆర్‌టీయూ టీఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యఒఉలు పి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పండిట్, పీఈటీల అప్‌గ్రేడేషన్ సమస్యకు సంబంధించి కోర్టుకేసు తుది తీర్పును న్యాయస్థానం వెలువరించినందున అట్టి తీర్పును అనుసరించి ప్రస్తుతం ఉపాధ్యాయులకు జరుగుతోన్న పదోన్నతుల షెడ్యూల్‌లోనే వీరికి కూడా ప్రమోషన్లను కల్పించాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లోనే పండిట్, పీఈటీలకు పదోన్నతులు కల్పించుటకు మంత్రి అంగీకరించారని ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. 317 జీవో అమలు అనంతరం కోర్టు కేసులు, అక్రమ ఉత్తర్వులు తదితర కారణాలతో రంగారెడ్డి, మేడ్చల్ సహా పలు జిల్లాల్లో ఉపాధ్యాయ ఖాళీలు పూర్తిగా లేకుండా పోవడంతో ఉపాధ్యాయ పదోన్నతులకు మరియు ఆయా జిల్లాల్లోని నిరుద్యోగులకు ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా ఈ జిల్లాలకు అదనపు పోస్టులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్టు పీఆర్‌టీయూ టీఎస్ నేతలు తెలిపారు.

# వరి కంటే ఇతర పంటలే మేలు

## తక్కువ సాగు నీరు, ఎక్కువ నికర లాభం

## ఉద్యాన శాఖ నివేదిక వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో వరి పంట సాగు కన్నా ఇతర పంటలే రైతులకు కలసివచ్చే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి కింద ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులు తాయని ఉద్యాన శాఖ ఒక నివేదికలో వెల్లడించింది. ఎకరం పొలంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చని ఉద్యాన శాఖ ఒక నివేదికలో వివరించింది. సీతాఫలం సాగుకు ఎకరానికి 57,900 రూపాయలు ఖర్చవుతుండగా, దిగుబడి అయితే 65 నుండి 75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. అయితే సీతాఫలంపై ఎకరం పొలానికి 2.80 లక్షల రూపాయల మేర ఆదాయం వస్తుంది. దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి 2.20 లక్షల రూపాయలు మిగులుతుంది. అదే వరి పంటను సాగు చేస్తే ఎకరానికి నికర ఆదాయం 12,500 రూపాయలు మాత్రమే వస్తుందని ఉద్యాన శాఖ పేర్కొంది. వరి సాగుకు ఎకరానికి రోజుకు 60 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, 25 వేల రూపాయల వరకూ ఈ పంట సాగుకు ఖర్చవుతుంది. అలాగే పత్తి సాగుకు అయితే ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల మేర సాగు నీరు అవసరం ఉండగా, ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున ఖర్చువుతుంది. నికర ఆదాయం 14 వేల రూపాయలు రైతుకు మిగులుతుంది. అల్లం సాగుకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, సాగు వ్యయం 69 వేల రూపాయలు అవుతుందని, ఖర్చులు పోను నికర ఆదాయం 2,16,000 రూపాయలు ఉంటుందని, బెండకాయల సాగుకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, 50 వేల రూపాయలు ఖర్చవుతుండగా 1,03,000 రూపాయలు నికర ఆదాయం లభిస్తుంది. ఈ విధంగా పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు వంటి ఏ ఇతర పంటలు తీసుకున్నా వరి పంట కన్నా తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సంపాదించ వచ్చని తేల్చిచెప్పింది.

# బిసిలకు ప్రాధాన్యత ఇవ్వని బిఆర్ఎస్

## సామాజిక సమీకరణలు పాటిస్తే కాంగ్రెస్‌కు లాభం

## ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలు చేయాలి

## కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటి ఛైర్మన్ మధుయాష్కీ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** సామాజిక సమీకరణలు పాటిస్తేనే కాంగ్రెస్ పార్టీకి లాభం జరుగుతుందని సోమవారం ఏఐసిసి అధ్యక్షుడు మలికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీని కలిసి ఈ అంశంపై వివరిస్తామని తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటి ఛైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో ఓబిసి నేతల సమావేశం జరిగింది. ఇందులో పొన్నాల లక్ష్మయ్య, వి.హనుమంత రావు, కత్తివెంకటస్వామి, పొన్నంప్రభాకర్, మహేష్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎన్నికల ప్రచారకమిటి ఛైర్మన్ మధుయాష్కీ మాట్లాడుతూ బిఆర్ఎస్ బిసిలకు సీట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వలేదని మండిపడ్డారు. బిసిలకు కేవలం 23 టికెట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలు చేయాలని ప్రత్యేక పరిస్థితిలో మాత్రమే మినహాయింపులు ఇవ్వాలని ఆయన కోరారు. సర్వేల ఆధారంగానే టికెట్లు కేటాయిస్తారని యాష్కీ ఆశాభావం వక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ ఇతర నామినేటెడ్ పదవులు అవకాశాలు లభించని వ్యక్తులకు ఇచ్చే అవకాశం వుంటుందని తెలిపారు. కాంగ్రెస్ బిసి నాయకులు మేం గెలుస్తాం మా నియోజకవర్గాలు మాకే అంటే సరిపోదు బడుగుల సపోర్టు వుండాలి అని ఆయన అన్నారు. బిసిలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని రేవంత్‌రెడ్డి తెలిపారని ఆయన అన్నారు. ఆరు గ్యారెంటీలతో మంచి స్పందన వస్తుందని ఆయన చెప్పారు. ఓబిసి బిల్లు పెట్టాలని రాహూల్ డిమాండ్ చేశారని యాష్కీ గుర్తుచేశారు. పిసిసి సిఎల్‌పీ నేతలు చెప్పినట్లు తెలంగాణలో మారురావాలంటే బడుగులకు న్యాయమైన వాటా ఉండాలని అన్నారు. తెలంగాణలో దేశంలో పాలనకు వచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన అన్నారు. సాయుధ పోరాటం గడిలకు వ్యతిరేకంగా జరిగిందని యాష్కీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 34 సీట్లు బడుగులకు కేటాయించాలని అన్నారు. సర్వేలపై ఆధారపడి ఎన్నికలు జరుగవని అన్నారు. అధికార పార్టీ నుంచి వలస వచ్చే నాయకులకు రెండు సీట్లు మాత్రమే ఇవ్వాలని ఆయన కోరారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో రెండు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఇక మంగళవారం ఉదయం వరకూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే వీలుందని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మరోవైపు సూర్యాపేట్, నల్లగొండ, వరంగల్, ములుగు, నిర్మల్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని తెలియచేసింది.

# రాష్ట్రంలో మత్స్య అభివృద్ధికి రూ.1,000 కోట్ల రుణం

## సంసిద్ధత వ్యక్తం చేసిన జాతీయ సహకార సంస్థ

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** తెలంగాణలో రెండో దశ కింద సమీకృత మత్స్య అభివృద్ధి పథకం అమలు చేసేందుకు రాష్ట్ర సర్కార్ సిద్ధమవుతోంది. ఇందుకు గాను తెలంగాణ రాష్ట్ర మత్స్యకార సమాఖ్య (టీఎస్ఎఫ్ఎఫ్)కు 1,000 కోట్ల రూపాయల మేర రుణాన్ని మంజూరు చేసేందుకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) సంసిద్ధత వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి మత్స్యకార సమాఖ్య అధికారులు ఇటీవల ఢిల్లీలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ అధికారులతో చర్చలు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమీకృత మత్స్య అభివృద్ధి పథకం మొదటి దశ కింద దాదాపు 1.18 లక్షల మంది మత్స్యకారులు నేరుగా లబ్ది కూరినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండో దశ పథకం అమలు కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి ఆమోదం తెలపాలని ఎన్‌సీడీసీ అధికారులను రాష్ట్ర అధికారులు కోరారు. దీనికి స్పందించిన ఎన్‌సిడిసి అధికారులు రెండో విడత పథకం అమలు నిమిత్తం 1,000 కోట్ల రూపాయల రుణాన్ని విడుద చేసేందుకు హామీ ఇచ్చింది. అయితే వీటికి సంబంధించిన పూర్తి ప్రతిపాదనలు సమర్పించాలని ఎన్‌సీడీసీ అధికారులు చూసించారు.

కాగా తెలంగాణలో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం మొదటి దశ అమలు చేసేందుకు ఎన్‌సీడీసీ ఇప్పటికే 600 కోట్ల రూపాయల మేర రుణాన్ని విడుదల చేసింది.

# ఆడియెన్స్‌ను మెప్పిస్తుంది: రాఘవలారెన్స్

ప్రముఖ కొరియోగ్రాఫర్, యాక్టర్, దర్శకుడు రాఘవ లారెన్స్ హీరోగా బాలీవుడన స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన మూవీ చంద్రముఖి 2. లైకా ప్రొడక్షన్స్ పై సుభాస్కరన్ నిర్మించారు.. ఈచిత్రాన్ని సీనియర్ డైరెక్టర్ పి.వాసు తెరకెక్కించారు.. తెలుగు, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో సెప్టెంబర్ 28న విడుదలకానుంది.. తెలుగు రాష్ట్రాల్లో ఈచిత్రాన్ని శ్రీలక్ష్మి మూవీస్ బ్యానర్‌పై రిలీజ్ చేస్తున్నారు. తాజాగా సెకండ్ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.. రాఘవ లారెన్స్ మాట్లాడుతూ, ఈసినిమాలో వేట్టయార్ రోల్ చేస్తున్నపుడు కూడ రజనీకాంత్ ఆశీర్వాదాలు తీసుకునే నటించానని అన్నారు. ఆస్కార్ విన్నర్ కీరవాణిగారు, వడివేలు



వంటి స్టార్ కమెడియన్‌తో పనిచేయటం మర్చిపోలేని అనుభూతి అన్నారు., ఈనెల 28న మూవీ రిలీజ్ అవుతుందని తెలిపారు.. కంగనా రనౌత్ మాట్లాడుతూ, దక్షిణాది సినిమాల్లో నటించానని, తెలుగులో ఏక్‌నిరంజన్ సినిమాలో నటించానని తెలిపారు. ఇపుడు మరోసారి తెలుగు వారికి చంద్రముఖి2తో పలకరిస్తున్నానని చెప్పారు. కామెడీ, హారర్ ఎలిమెంట్స్ అన్నీ ఉంటాయన్నారు.

# తప్పకుండా పెద్దవిజయం సాధిస్తుంది

## ‘పెదకాపు-1’ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనిట్

యంగ్ టాలెంటెడ్ విరాట్ కర్ణ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొంతున్న చిత్రం పెదకాపు 1. ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రాజేందర్‌రెడ్డి నిర్మిస్తున్నారు.. ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఈనెల 29న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో



ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో విరాట్ కర్ణ మాట్లాడుతూ, మా దర్శకుడు నాపై నమ్మకంతో ఇంత పెద్ద సినిమాలో మంచి పాత్ర ఇచ్చారన్నారు. పెదకాపు అంటే సామాన్యుడు సంతకం అన్నారు. నేను హీరోగా ఇంత మంచి సినిమానునిర్మించిన మా బావగారికి జీవితాంతం రుణపడిఉంటానన్నారు.. చాలా కష్టపడిఇష్టపడి చేశామన్నారు. మా కష్టానికి తగిన ఫలితం ప్రేక్షకులు ఇస్తారని ఆ ఫలితం మాకు ఆనందాన్ని ఇస్తుందని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల, నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి, ప్రగతి శ్రీవాస్తవ, మల్లిడి వశిష్ట, సత్యానంద్, రావు రమేష్, చోటా కె.నాయుడు, అనసూయ భరద్వాజ్, బ్రిగడ తదితరులు మాట్లాడారు.

# ‘పాపం పసివాడు’ ట్రైలర్ రిలీజ్

ప్రముఖ ఓటిటి ‘ఆహా’ మంచి ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తున్న క్రమంలో తాజాగా పాపం పసివాడు అనే కామెడీ వెబ్‌సిరీస్‌ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. ఈ ఒరిజినల్‌ను వీకెండ్ షో రూపొందించింది. ఆద్యంతం నవ్వుల్లో ముంచెత్తే ఈ రొమాంటిక్ కామెడీ ట్రైలర్‌ను దర్శకుడు సందీప్‌రాజ్ రిలీజ్ చేశారు.. 5 ఎపిసోడ్స్ కలిగిన ఫన్‌రైడర్ ఈనెల 29 నుంచి ‘ఆహా’లో స్ట్రీమింగ్‌కానుంది. సింగర్ శ్రీరామ చంద్రతోపాటు గాయత్రి చాగంటి, రాశీసింగ్, శ్రీవిద్య



మహర్షి తదితరులు నటించారు.. ఇందులో మన హీరో శ్రీరామచంద్ర పాతికేళ్ల క్రాంతి అనే కుర్రాడి పాత్రలో కన్పించనున్నారు. నిజమైన ప్రేమకోసం ఎదురుచూస్తుంటాడు.. అతని హృదయం ప్రేమ కారణంగా బద్దలై ఉంటుంది.. అలాంటి తరుణంలో అతన్ని ఒకరిద్దరు కాదు.,. ఏకంగా ముగ్గరు అమ్మాయిలు ప్రేమిస్తారు. కార్యక్రమంలో దర్శకడు సందీప్ రాజ్ ట్రైలర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు.. కచ్చితంగా ప్రేక్షకులకు ఈ సిరీస్ అద్భుతమైన అనుభూతి కల్గిస్తుందన్నారు. టీంకు అభినందనలు అని తెలిపారు.



# విరాట్ కోహ్లీ బయోపిక్ చాన్స్‌వస్తే చేస్తా: రామ్ పోతినేని

‘ఉస్తాద్’ రామ్ పోతినేనికి తెలుగులోనేకాదు హిందీలోనూ చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. ఆయన సినిమాలు డబ్బింగ్ చేయగా మిలియన్ అండ్ మిలియన్స్ వ్యూస్ వచ్చాయి.. తెలుగులోతన పాత్రలకు రామ్ స్వయంగా డబ్బింగ్ చెబుతారు.. మరి హిందీలోఆయనకు సంకేత్ మాత్రే డబ్బింగ్ చెబుతున్నారు.. ఈనెల 28న స్కంధ పాన్‌ఇండియా రిలీజ్ కానున్న నేపథ్యంలో రామ్ పోతినేని మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. నాకు డబ్బింగ్ విలువ తెలుసు.. తెలుగులో చెబుతున్నాను కదా.. డబ్బింగ్ కారణంగా పెర్ఫామెన్స్ ఎలివేట్ అవుతుంది.. నా వాయి



స్ విషయంలో నేను చాలా పర్టిక్యులర్‌గా ఉంటాను.. నాకు మొదట హిందీ డబ్బింగ్ మార్కెట్ మీద అంత అవగాహన లేదు..నేను 2016లోముంబై వెళ్లా... ఎయిర్‌పోర్టులోఒక వ్యకినత వచ్చి నా నటన గురించి, సినిమా గురించి చెబుతున్నారు.. మీకు నేను ఎలా తెలుసు? అని అడగ్గా.. ఏదో టైటిల్ చెప్పారు.సారీ ..ఆ సినిమా కాదని చెప్పేశా., నేను తెలుగు హీరోనని చెప్పా... నన్ను వేరే హీరో అనుకుంటున్నారని అన్నాను. ఆయనేమో మీ సినిమాలు చూశానని చెబుతున్నాడు.. తర్వాత హిందీలో నా సినిమా డబ్బింగ్ అయితే చూశారని తెలిసింది. తెలుగు సినిమాలు హిందీలో డబ్బింగ్ చేస్తే కొంతమంది చూస్తున్నారని అర్థమైంది. నాకు ఇష్టమైన డైలాగులుఅన్నీ ఈచిత్రంలో ఉన్నాయి. ఈసినిమలో తెలుగు నేటివిటీతోకూడిన డైలాగ్ ఒకటి ఉంద.. హిందీలో ఆ డైలాగ్ఎలా రాశారో చూడాలని వెయిట్ చేస్తున్నా.. చాలా మంది రిలీజ్ గురించి అడుగుతున్నారు.. ఇది బాలీవుడ్ సినిమా అంటున్నారు.. స్కంధ బాలీవుడ్ సినిమా కాదు.. తెలుగు సినిమా.. మేం తెలుగులో తీశాం.. హిందీ ప్రేక్షకులకు ఆ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని స్కంధను ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నాం. ముంబై డబుల్‌ఇస్మార్ట్ చేస్తున్నపుడు నాలుగు నెలల క్రితం వరుఫ్ ధావన్,నేను టీంలో కలిశాం.. వరుణ్ చాలా స్వీట్.,. విరాట్ కోహ్లీ బయోపిక్ చేసే అవకాశం వస్తే తప్పకుండా చేస్తా. విరాట్ బయోపిక్ అంటే ఎగ్జయిటింగ్ కదా..

# సంక్రాంతి బరిలో ‘అయలాన్’

శివ కార్తికేయన్, రకుల్ ప్రీత్‌సింగ్ జంటగా రూపొందిన పాన్‌ఇండియా మూవీ అయలాన్... ఆర్.రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు.. కేజీఆర్ స్టూడియోస్, 24 ఎఎం స్టూడియోస్ పతాకాలపై కోటపాడి జె.రాజేష్, ఆర్‌డి రాజా సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఆస్కార్ విజేత ఏఆర్ రెహాన్ సంగీతం అందిస్తున్నారు. అయలాన్ అంటే ఏలియన్ అని అర్థమని మేకర్స్ తెలిపారు.. ఏలియన్ ఓ ప్రధాన పాత్రలో దక్షిణాది భాషల్లో సినిమా రావటం ఇదే ప్రథమం అని అన్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతికానుకగా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు నిర్మాత కోటపాడి జె.రాజేష్ తెలిపారు. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. మేం ఎంతో ప్రేమతో మనసు పెట్టి చేసిన చిత్రమన్నారు. ఈ జర్నీలో మాకు కొన్ని కష్టాలు ఎదురైనప్పటికీ ధైర్యాన్ని కోల్పోలేదన్నారు. పట్టుదలతోసినిమా చేశామన్నారు. క్వాలిటీ విషయంలో రాజీ పడేలేదని చెప్పారు. సైన్స్ ఫిక్షన్ ఫిలిమ్స్ అందులోనూ ఏలియన్స్ నేపథ్యంలో తీసే సినిమాలు అంటే విజువల్ ఎఫెక్ట్స్ వర్క్ ఎక్కువ ఉంటుందన్నారు.



# ‘రౌద్ర రూపాయ నమ:’ ఫస్ట్‌సింగిల్

బాహుబలి ప్రభాకర్ ప్రధాన పాత్రలో రావుల రమేష్ రమేష్ క్రియేషన్స్ పతాకంపై పాలిక్ దర్శకత్వంలో రావుల రమేష్ నిర్మిస్తున్న చిత్రం రౌద్ర రూపాయ నమ:.. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమలు జరుపుకుంటోంది. మోషన్ పోస్టర్, చిత్రంలోని మొదటి లిరికల్ వీడియోను తాజాగా



ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి విడుదల చేశారు..అనంతరం ఆయన మాట్లాడారు. రౌద్ర రూపాయ నమ : టైటిల్‌తోపాటు తాను లాంచ్ చేసిన సుర సుర.. అనే సాంగ్ చాలా బాగుం దన్నారు. పాట చూసిన తర్వాత థ్రిల్లర్ కథ అని తెలుస్తుందన్నారు. బాహుబలి ప్రభాకర్ గెటప్, క్యారెక్టర్ చాలా కొత్తగా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత రావురమేష్, దర్శకుడు పాలిక్, హీరోయిన్ మోహన, సంగీత దర్శకుడు జాన్ భూషన్, నటుడు రఘు మాట్లాడారు.

# ‘లక్కీ భాస్కర్ ’షూటింగ్ ప్రారంభం

దుల్కర్ సల్మాన్ భారతీయ చలనచిత్ర రంగంలో డిమాండ్ ఉంటూ, పాన్‌ఇండియా నటుల్లో ఒకరు.. ఆయన కథల ఎంపికలోవైవిధ్యాన్ని చూపుతూ, ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నారు. సీతారామం తర్వాత ఆయన ప్రతిభావంతులైన దర్శకుడు వెంకీ అట్లూరితో తెలుగులో తన తదుపరి చిత్రం లక్కీ భాస్కర్‌ను ప్రకటించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్యల




నిర్మిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ ఈనెల 24న పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఒక సాధారణ వ్యక్తి అసాధారణమైన ప్రయాణం కొలవలేని ఎత్తులకు ఉన్నత శిఖరాలకు చేరిన ఒక సాధారణ మనిషి యొక్క అసాధారణమైన ప్రయాణంగా ఈచిత్రం రూపొందుతోందని తెలిపారు.. జాతీయ అవార్డు గ్రహీత జీవి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలోతెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# ‘జోష్’ టాలెంటెడ్ అవార్డులు

సినీ ప్రతిభకు పట్టం కట్టింది ..మరో వేదిక.. జోష్.. టాలెంటెడ్ అవార్డుల కార్యక్రమం తాజాగా జరిగింది. ఈనెల 22న తెలుగు ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. ఏఐసీసీ సెక్రటరీ మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలుచేయటం చాలా



గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రతివిషయంలోనా ప్రోత్సాహం తప్పక ఉంటుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డి.శ్రీనివాస్, లయన్స్ గ్రూప్ చైర్మన్ బెల్లి చంద్ర శేఖర్ యాదవ్, ప్రముఖ నిర్మాత న్యూట్రన్, ముస ఆలీఖాన్ , జోష్ టాలెంట్‌అవార్డ్స్ అధినేత సంజోష్ తగరం తదితరులు మాట్లాడారు.

# రామ్‌కిరణ్, మేఘా ఆకాష్ జంటగా..

రామ్‌కిరణ్, మేఘా ఆకాష్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం ‘సకుటుంబనాం’ చిత్రం ప్రారంభోత్సవం ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. హెచ్‌ఎస్‌జీ మూవీస్ సినిమాస్ పతాకంపై ఉదయ్‌శర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. హెచ్ మహాదేవ్ గౌడ, హెచ్ నాగరత్నం నిర్మిస్తు న్నారు.. హీరోహీరోయిన్లపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి ప్రముఖ కొరియోగ్రాఫర్ చిన్ని ప్రకాష్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రముఖ నిర్మాత ఎఎం రత్నం క్లాప్ ఇచ్చారు..చిత్ర నిరానమత మహాదేవ గౌడ్ దర్శకుడికి స్క్రిప్టును అందించారు. తొలి సన్నివేశానికి దర్శకుడు ఉదయ్‌శర్మ దర్శకత్వం వహించారు.. దర్శకుడు మాట్లాడుతూ, కథ వినగానే నిర్మాత ఓకే చేసిన సినిమా అన్నారు. చిత్రంతో తన పాత్ర గురించి వినగానే కొత్త హీరో అని చూడకుండా మేఘా ఆకాష్ వెంటనే ఒప్పుకున్నారని తెలిపారు. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు. మేఘా ఆకాష్‌మాట్లాడుతూ, ఈచిత్రానికి కథే హీరో అని అన్నారు,. మంచి అవకాశం ఇచ్చిన నిర్మాతకు థాంక్స్ అని తెలిపారు. ఎమోషన్స్ ఉన్నచాలా శక్తివంతమైన కథ అన్నారు.. ఈచిత్రం అందరికీ నచ్చుతుందని అన్నారు.



# ఎర్ర పప్పుతో స్క్రబ్బింగ్..



**విటమిన్లు పుష్కలంగా ఉండే ఎర్ర కందిపప్పు స్క్రబ్బింగ్ చర్మానికి క్లెన్సర్‌గా పనిచేస్తుంది. ఇది చర్మంలోని మురికిని బయటకు పంపడమే కాకుండా మెరిసేలా చేసి, ముడతలు, గీతలు, వృద్ధాప్యఛాయలను దూరం చేస్తుందంటున్నారు సౌందర్య నిపుణులు.**

మొదట నాలుగు చెంచాల ఎర్ర కందిపప్పును శుభ్రపరిచి ఒక గిన్నెలోకి తీసుకొని మునిగేలా రోజ్‌వాటర్ వేసి నాలుగు గంటలు నాననివ్వాలి. తర్వాత దాన్ని మిక్సీలో వేసి పేస్టులా చేయాలి. ఈ మిశ్రమాన్ని వడకట్టి నీటిని విడిగా తీసేయాలి. పేస్టులో చెంచా పెరుగు, రెండు చెంచాల బీట్‌రూట్ పొడి లేదా కాఫీపొడితోపాటు చెంచా సెనగపిండి వేసి బాగాకలపాలి. ఈ క్రీంతో స్క్రబ్బింగ్ చేయడానికి ముందుగా ముఖాన్ని మురికి లేకుండా శుభ్రపరచుకోవాలి. ఇందుకోసం పచ్చి లేదా కాసిన పాలను రెండు చెంచాలు తీసుకొని అందులో దూది ఉండను ముంచి ముఖాన్ని, మెడను శుభ్రపరచాలి. ఆపై మెత్తని వస్త్రంతో ముఖాన్ని తుడిచి, తయారుచేసుకున్న క్రీంను ముఖానికి, మెడకు అప్లై చేసి మృదువుగా అయిదు నిమిషాలు స్క్రబ్ చేయాలి. అయిదు నిమిషాలు ఆరనిచ్చి నీటిలో ముంచిన మెత్తని వస్త్రంతో శుభ్రపరచి, గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడిగితే చాలు. పెరుగులోని లాక్టిక్ యాసిడ్ చర్మంలోని మృతకణాలను దూరం చేస్తే, సెనగపిండి చర్మంలోని జిడ్డు గుణాన్ని పోగొడుతుంది. మచ్చలు మొటిమలను దూరం చేసి తాజాదనాన్ని అందిస్తుంది. ఎర్రకందిపప్పు స్క్రబ్బింగ్‌తో ముఖం మెరుపులీనుతుంది. ❑

# పొట్ట తగ్గించే పానీయాలు

**ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గిపోవడం, కూర్చుని గంటల తరబడి పనిచేయడం, జంక్‌ఫుడ్ వంటి వాటివల్ల పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది.** దీంతో నిచ్చన దుస్తుల్ని వేసుకోలేక, నలుగురిలోనూ కలవలేక ఇబ్బందిపడుతుంటాం. అధిగమించాలంటే ఈ పానీయాలు తాగి చూడండి..



**బ్లాక్‌కాఫీ :** రోజూ ఉదయాన్నే బ్లాక్ కాఫీని తాగడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. ఇందులోని పోషకాలు కొవ్వుని త్వరగా కరిగిస్తాయి.

**యాపిల్ సిడార్ వెనిగర్ :** గ్లాసు నీటిలో స్పూన్ యాపిల్ సిడార్ వెనిగర్ కలిపి తాగాలి. ఇది పొట్ట చుట్టూ ఉన్న కొవ్వుని తగ్గించడమే కాదు.. రక్తంలో చక్కెర స్థాయులనూ నియంత్రిస్తుంది.

**గ్రీన్ టీ :** ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కొవ్వు నిల్వలు త్వరగా కరిగేలా చేస్తాయి. రోజూ అన్నం తిన్న నలభై నిమిషాల తర్వాత దీన్ని తాగితే మేలు.

**గోరువెచ్చని నీళ్లు:** ఉదయం ఖాళీ కడుపుతో గ్లాసు గోరువెచ్చని నీళ్లను తాగడం అలవాటు చేసుకోండి. ఇవి జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. మెటబాలిజం రేటుని పెంచుతాయి. పొట్ట కూడా తగ్గుతుంది.

**సోంపు :** బరువు తగ్గడానికీ, పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు తగ్గి, నడుము నాజూగ్గా మారడానికీ సోంపు బాగా పనిచేస్తుంది. రాత్రంతా ఈ గింజల్ని నీళ్లల్లో నానబెట్టి ఉదయాన్నే తాగితే సరి.

## చెలి చిట్కా

చీమల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతంలో దాల్చిన చెక్క పెడితే అవి అక్కడి నుంచి వెళ్లిపోతాయి. ❑



# వినూత్న పద్ధతుల్లో విద్యాదానం..



**తరగతి గదిలో కూర్చోబెట్టి పాఠాలు చెప్తే పిల్లలు వినరు.. అందుకే ఏళ్లకేళ్లుగా వస్తోన్న ఈ తరహా విద్యాబోధనకు స్వస్తి పలికి వినూత్న పద్ధతుల్లో విద్యాదానం చేస్తున్నారు కొందరు టీచర్లు. తమ జ్ఞానాన్ని విద్యార్థులకుపంచుతూ.. వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు పరితపిస్తున్నారు. సామాజిక అంశాల్నీ బోధిస్తూ జీవిత పాఠాలు నేర్పుతున్నారు. ఇలా వినూత్న పద్ధతుల్లో విజ్ఞానాన్ని పంచుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఇటీవలే జాతీయ పురస్కారం కూడా అందుకున్నారు.**

**'పవర్ గర్ల్' ఆశ....** టీచర్ అంటే పుస్తకంలోని పాఠాలు చెబితే సరిపోదు. విద్యార్థుల జీవితానికి ఉపయోగపడే పాఠాలూ బోధించాలి. అంటారు ఆశారాణిసుమన్. గత 18 ఏళ్లుగా టీచర్ వృత్తిలో ఉన్న ఆమె. ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లోని ఖర్జరా ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు. అత్యాచారాలు, నెలసరి సమస్యల కారణంగా.. ఆ గ్రామంలో స్కూల్ మానేసే అమ్మాయిల్ని తిరిగి బడికి రప్పించడంలో సఫలీకృతురాలయ్యారామె. అంతేకాదు. ఆ పిల్లల తల్లులతోనూ మాట్లాడుతూ.. విద్యా ప్రాముఖ్యాన్ని తెలియజేస్తున్నారు ఆశ. ఇలా తరగతి గదికే పరిమితం కాకుండా. చుట్టుపక్కల గ్రామాల్లోని బాలికలకు ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ కూడా ఇస్తున్నారామె. ఓసారి మా స్కూల్‌కు అర కిలోమీటర్ దూరంలో మానసిక లోపాలున్న ఓ అమ్మాయి అత్యాచారానికి గురైంది. ఆ సమయంలో ఊళ్లో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. ఈ భయంతో చాలామంది తమ కూతుళ్లను బడి మానిపించేశారు. అప్పుడే ఊళ్లోని విద్యాశాఖ. పోలీస్ శాఖలకు ఆత్మరక్షణ విద్యలపై ప్రభుత్వ ఓ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసింది. అది నాకెంతో ఉపయోగపడింది. ట్రైనింగ్ పూర్తయ్యాక ఊళ్లోని అమ్మాయిలకు, చుట్టుపక్కల గ్రామాల్లోని బాలికలకు ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ ఇవ్వడం ప్రారంభించా. అలాగే మూగ, చెవిటి లోపాలున్న చిన్నారులకు శిక్షణ ఇవ్వడానికి మార్షల్ ఆర్ట్స్‌లో ప్రత్యేక ట్రైనింగ్ తీసుకున్నా. అలా ఇప్పటివరకు నా దగ్గర శిక్షణ పొందిన దాదాపు 300 మంది చిన్నారులుఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా ఎదుర్కోగలిగేంత సమర్థంగా తయారయ్యారు. మరోవైపు ఆన్‌లైన్‌లోనూ ఆత్మరక్షణ విద్యకు సంబంధించిన పాఠాలు బోధిస్తున్నా.. అంటోన్న ఆశ. ఆడపిల్లలకు చదువెందుకన్న కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి ఉత్తమ ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకున్నారు. ఇలా అమ్మాయిలకు ఆత్మరక్షణ విద్యలు నేర్పుతూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న ఆశను.. అక్కడి వారు పవర్ గర్ల్ ఆశ అని కూడా పిలుస్తుంటారట!

**నెలసరిపై అవగాహన...** లింగ అసమానతలు, బాల్య వివాహాలు, నెలసరిపై ఉన్న అపోహాలు.. ప్రస్తుత సమాజంలో ఇలాంటివెన్నో అమ్మాయిల అభ్యున్నతికి అడ్డుపడుతున్నాయి. బాలికల్లో వీటిపై అవగాహన కల్పిస్తూ.. వారిలో సామాజిక చైతన్యం కలిగిస్తున్నారు ఆర్తి క్వానుంగో. ఢిల్లీలోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్‌గా పనిచేస్తోన్న ఆమె.. తరగతి గదిలో పాఠాలు బోధించడంతో పాటు.. తన విద్యార్థులకు సమాజాన్ని, పలు సామాజిక సమస్యల్ని పరిచయం చేస్తున్నారు. బాలికల్లో నెలసరి అవగాహనను పెంచుతున్నారు. ఆయా అంశాల గురించి ధైర్యంగా మాట్లాడే భరోసాను వారికి అందిస్తున్నారు. బాల్య వివాహాలు-వాటి వల్ల కలిగే సమస్యల్ని వివరిస్తూ.. ఇలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొనే ధైర్యాన్ని వారికిస్తున్నారామె. ఇక బాలికల తల్లిదండ్రులకు విద్యా ప్రాముఖ్యాన్ని తెలియజేస్తూ.. వారి తమ పిల్లల్ని స్కూలుకు పంపించే ఏర్పాటుచేస్తున్నారు. ఇలా విద్యారంగంలో ఆమె చేస్తోన్న కృషికి గుర్తింపుగా.. తాజాగా 'జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం'తో పాటు 2020లో 'సిబిఎస్‌ఇ టీచర్స్ అవార్డ్, 2018లో టీచర్ ఇన్నోవేటర్ అవార్డు, 2017లో బెస్ట్ టీచర్ అవార్డు,



2016లో నేషన్ బిల్డర్ అవార్డు.. వంటి పురస్కారాలు అందుకున్నారు. ఆర్తి. అంతేకాదు.. ఈ టీచరమ్మ పర్యావరణ ప్రేమికురాలు కూడా! ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తోన్న ఆర్తి.. సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ అంబాసిడర్‌గానూ వ్యవహరిస్తున్నారు. ఈ కృషికి గుర్తింపుగానే 2019లో గ్లోబల్ టీచర్ ప్రైజ్ టాప్-50 ఫైనలిస్టుల్లో ఒకరిగా నిలిచారు. ఈ ఘనత సాధించిన మొదటి ఢిల్లీ ప్రభుత్వోన్నత పాఠశాల టీచర్ కూడా ఆమె.

**60: 40 పద్ధతిలో బోధిస్తూ...** ప్రత్యక్ష బోధన కంటే ప్రయోగాత్మకంగా పాఠాలు చెబితేనే విద్యార్థుల్లో సబ్జెక్ట్‌పై పట్టు పెరుగుతుందంటున్నారు సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫర్వీన్ బానో. ప్రస్తుతం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం టెక్నికల్ యూనివర్సిటీలో విధులు నిర్వర్తిస్తోన్న ఆమె. తన విద్యార్థులకు 60.40 పద్ధతిలో పాఠాలు చెబుతున్నారు. అంటే.. ఫీల్డ్ ట్రిప్స్, లైవ్ ప్రాజెక్టుల ద్వారా 60 శాతం సబ్జెక్టును కవర్ చేస్తూనే.. 40 శాతం తరగతి గదిలో పాఠాల రూపంలో బోధిస్తున్నారు. ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారం అదుకోవడం గర్వంగా ఉంది. నన్ను అడుగుడునా ప్రోత్సహించిన నా భర్త, కళాశాల యాజమాన్యానికి ఈ అవార్డును అంకితమిస్తున్నా.. అంటున్నారు బానో. మరోవైపు ఆర్కిటెక్ట్‌గానూ అనుభవం ఉన్న ఆమె.. ఇంటర్నేషనల్ బెస్ట్ రీసెర్చర్ ఇన్ ఆర్కిటెక్చర్ అవార్డునూ అందుకున్నారు. ❑

# అందమైన గాజు తోటలు!









గాజుసీసా లేదా ఖాళీ అక్వేరియంలో పెరుగుతున్న తోటలే.. ఈ సొగసైన టెర్రారియం తోటలు. అడగున గుప్పెడు కంకర రాళ్లు వేసి, పైన కాస్తంత బొగ్గు సమానంగా పరిచి, ఆపై కోకోపీట్ పరిస్తే చాలు, ఈ బుల్లి తోటకు బేస్ వేసినట్లే. ఆ తర్వాత మట్టితోపాటు వర్మికంపోస్ట్ కలిపి వేసి ఫెర్న్, పైలియా, కలబంద, కాక్టస్ వంటి మొక్కలను నాటితే చాలు. ఈ తోటలు సిద్ధం. వీటిని గది మధ్యలో వేలాడదీసినా, బల్లపై ఉంచినా ప్రత్యేకంగా కనిపిస్తాయి.





# స్టీలు పాత్రలు తళతళలాడుతూ..

స్టీలు గిన్నెలు శుభ్రంగా ఉన్నప్పుడు తళతళలాడుతూ ఎంత మంచి లుక్‌ని ఇస్తాయో, వాటి మీద గీతలు పడినా లేదా వాటిని సరిగ్గా శుభ్రం చేయక పోయినా పాత వాటిలా కనిపిస్తాయి. ముఖ్యంగా మనం రోజువారీ ఉపయో గించే స్టీలు గిన్నెలను శుభ్రం చేసే విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవ హరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వాటిని శుభ్రం చేయడమే కాకుండా కొత్తవాటిలా మెరిపించేందుకు ఉపకరించే కొన్ని చిట్కాలు మీ కోసం.



**గోరువెచ్చని సోప్‌వాటర్‌తో..** రోజువారీ ఉపయోగించే స్టీల్ పాత్రలను శుభ్రం చేసేందుకు కూడా ఓ పద్ధతి ఉంది. దీని ప్రకారం ముందుగా చల్లని నీళ్లతో ఆ పాత్రపై ఎలాంటి పదార్థాలు లేకుండా పైపైన కడిగేయాలి. తర్వాత మెత్తని స్పాంజ్‌తో గోరువెచ్చని నీళ్లలో కలిపిన సోప్ మిశ్రమాన్ని ఉపయోగించి శుభ్రం చేసుకోవాలి. ఒకవేళ స్టీల్‌పాత్రలపై ఏవైనా పదార్థాలు గట్టిగా అంటిపెట్టుకొని ఉంటే వాటిని తొలగించేందుకు స్టీల్ లేదా ఐరన్ స్క్రబ్‌ను ఉపయోగించకూడదు. ఇందుకు నైలాన్ స్క్రన్‌ని మాత్రమే ఉప యోగించాలి. ఫలితంగా పాత్రలపై ఎలాంటి గీతలు పడకుండా జాగ్రత్త పడచ్చు. అలాగే స్టీల్ గిన్నెలను శుభ్రం చేసిన తర్వాత వాటిని మెత్తని వస్త్రంతో తుడుచుకొని కాసేపు ఆరబెట్టాలి.

**మాడిపోయినప్పుడు...** సాధారణంగా స్టీల్ పాత్రలు మాడిపోయినప్పుడు బ్రౌన్ కలర్‌లో మరకలు పడడమే కాకుండా అవి పాత్ర ఉపరితలానికి చాలా గట్టిగా అతుక్కని కూడ ఆఉండిపోతాయి. ఇలాంటి వాటిని తొలగించాలంటే ముందుగా ఆ పాత్రలో నీళ్లు పోసి కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత అందులో రెండు చెంచాల బేకింగ్ సోడా వేయాలి. ఇలా చేయడం వల్ల పాత్రకు అంటుకున్న పదార్థాల అవశేషాలు సులభంగా తొలగిపోతాయి. తర్వాత నైలాన్ స్క్రబ్‌తో పాత్రలను శుభ్రం చేయడం ద్వారా మాడిపోయిన మరకలన్నీ పూర్తిగా వదిలిపోతాయి.

**వెనిగర్‌తో...** పాత్రల్లో పాలు లేదా నీళ్లు ఎక్కువగా మరిగించినప్పుడు ఖనిజాలు ఎక్కువగా చేరడం వల్ల అడుగుభాగం అట్టినట్లుగా తయారవుతుంది. ఇలాంటప్పుడు మూడువంతుల నీళ్లలో 1/3 వంతు వెనిగర్ కలిపి ఆ మిశ్రమాన్ని పాత్రలో పోయాలి. తర్వాత కాసేపు కదపకుండా పక్కన పెట్టాలి. కొద్ది సేపటి తర్వాత వేడినీళ్లతో ఆ పాత్రని శుభ్రం చేయడం ద్వారా అడుగుభాగంలో చేరిన ఖనిజాలను పూర్తిగా తొలగించవచ్చు.

**స్టీల్ మెరవాలంటే...** స్టీల్ పాత్రలు ఎప్పుడూ మెరుస్తూ ఉండాలంటే అందుకోసం బేకింగ్ సోడా, నీళ్లు కలిపి మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ని ఒక క్లాత్ సహాయంతో పాత్రలకు అప్లై చేసి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయాలి. ఆ తర్వాత నీటి మరకలు పడకుండా మెత్తని వస్త్రంతో తుడిచి ఆరబెట్టు కోవాలి. ఇలా చేయడం వల్ల స్టీల్ పాత్రలు ఎప్పుడూ కొత్తవాటిలా మెరుస్తూ ఉంటాయి. ❑

# ఆధ్యాత్మికం

## పూర్వజన్మ సంస్కారాలు

జేతవనంలో బుద్ధభగవానుడు ప్రసంగిస్తున్నాడు. ఆ రోజే అయిదుగురు శిష్యులు బౌద్ధ సంఘంలో చేరారు. వాళ్లు కూడా ఆ ప్రవచనానికి హాజరయ్యారు. ఒక శిష్యుడు కొద్ది సేపటికే నిద్రలోకి జారుకున్నాడు. రెండో వ్యక్తి పరధ్యానంగా నేలమీద గీతలు గీస్తున్నాడు. మూడో వ్యక్తి పక్కనున్న చెట్టును ఊపేందుకు ప్రయత్నిస్తున్నాడు. నాలుగోవ్యక్తి ఆకాశాన్ని చూస్తూ, చేతివేళ్లను జపం చేస్తున్నట్లు ఆడిస్తున్నాడు. అయిదో శిష్యుడు మాత్రం భక్తిశ్రద్ధలతో వింటున్నాడు. వీళ్లందరిని దూరం నుంచి గౌతముడి ప్రధాన శిష్యుడు ఆనందుడు గమనిస్తున్నాడు. ప్రవచనం పూర్తయ్యాక 'గురవర్యా! ఆ అయిదుగురిలో మీ ప్రబోదాన్ని శ్రద్ధగా ఆలకించింది ఒక్కరే. నలుగురు ఎందుకో పరధ్యానంగా ఉన్నారు. అన్నాడు ఆనందుడు.

అప్పుడు గౌతమబుద్ధుడు 'ఆనందా! వాళ్ల పూర్వజన్మ సంస్కారాలు అలా ప్రవర్తింపజేశాయి. మొదటి వ్యక్తి గత జన్మలో పాము చుట్టుచుట్టుకుని నిద్రపోయే సర్ప స్వభావం వల్ల అతను కూర్చోగానే నిద్రలోకి జారుకున్నాడు. రెండోవ్యక్తి బొరియల్లో జీవించిన ప్రాణి నుంచి వచ్చాడు. అందుకే నేలపై దృష్టితో గీతలు గీశాడు. మూడోవ్యక్తి గతజన్మలో కోతి. అందుకే చెట్టును ఊపటంలో నిమగ్నమయ్యాడు. నాలుగోవ్యక్తి పూర్వ జ్యోతిష్యుడు. అందుకే ఆకాశం చూస్తూ వేళ్లతో గణించాడు. ఐదోవ్యక్తి గడచిన జన్మలో విద్వాంసుడు. అందుకే శ్రద్ధగా విన్నాడు. మన ప్రవర్తనను నిరంతరం పరిశీలించుకుంటూ పట్టుదలతో సాధన చేస్తేనే గత జన్మల సంస్కారాల నుంచి బయటపడగలం'అని ఉద్ఘాటించాడు.



# గోడలపై మరకలు పోవట్లేదా !

దుస్తులు, టైల్స్‌పై మరకలు తొలగించడం సులభమే. కానీ పెయింట్ వేసిన గోడపై మరకలను తొలగించడం కొంచెం కష్టమైన పనే. అందులోనూ నూనె మరకలు పడితే ఇంకా కష్టం కదా! వీటిని శుభ్రం చేయడం శ్రమించాల్సిన పనే అయినప్పటికీ కొన్ని ఇంటి చిట్కాలతో వీటిని చక్కగా వదిలించ వచ్చు.



- ఒక స్పూను బేకింగ్ సోడాను తీసుకుని కొద్దిగా నీరు కలిపి పేస్టులా చేసి నూనె మరకలున్న చోట రాయాలి. అరగంటాగి శుభ్రమైన వస్త్రంతో తుడిస్తే నూనె మరకలు తొలగిపోతాయి.
- లిక్విడ్ డిస్‌వాషర్‌ను గోడలపై బాటిల్‌తో స్ప్రే చేసి గంటపాటు వదిలేయాలి. తర్వాత వేడినీటితో కడిగి మెత్తని క్లాత్‌తో శుభ్రం చేస్తే సరి.
- వంటల్లో ఉపయోగించే వెనిగర్ కూడా గోడలపై నూనె మరకలను తొలగించడానికి ఉపయోగపడుతుంది. వెనిగర్, నీళ్లు సమాన పరిమాణంలో తీసుకోవాలి. ఒక స్పాంజ్ తీసుకుని మరకలున్న చోట రాయాలి. ఇరవై సమాన పరిమాణంలో తీసుకోవాలి. ఒక స్పాంజ్ తీసుకుని మరకలున్న చోటరాయాలి. ఇరవై నిమిషాల తర్వాత మెత్తని వస్త్రంతో తుడిస్తే సరి.
- నూనె మరకలు ఎక్కువగా ఉంటే గోడపై ఒక పేపరు ఉంచి దానిపై ఐరన్ బాక్స్, హెయిర్ డ్రయ్యర్‌ను ఉపయోగించి వేడి చేయాలి. ఇలా చేయడం వల్ల పేరుకుపోయిన నూనె మొత్తం బయటకు వచ్చేస్తుంది. శుభ్రం చేయడం తేలికవుతుంది. ❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.